

# చైతన్యరథం



సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు

Voice of the leader

నిప్పులా బతికాను.. నాపైనే తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూస్తున్నారు.. కురుక్షేత్రం. రామాయణంలో ధర్మం గెలిచినట్లు మనం గెలుస్తున్నాం. బాంబులకే భయపడలేదు.. అలాంటింది వైసీపీ పేటీఎం బ్యాచ్‌కు భయపడతానా. అరాచక పాలన అంతం కోసం ఇంటికి ఒకరు ముందుకు రావాలి. సైకోను ఎదుర్కోవాలంటే ఇంటికి ఒక సైనికుడు తయారవ్వాలి. - నారా చంద్రబాబునాయుడు

యువగళం జైత్రయాత్ర

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2818.4 కి.మీ.**

6-9-2023 నడిచిన దూరం: **17.7 కి.మీ.**

FIRST TELUGU MULTIMEDIA E-PAPER



## నన్నూ అరెస్ట్ చేయొచ్చు.. ఎంతకైనా తెగిస్తారు!

ఈ ముఖ్యమంత్రి కరుడుగట్టిన సైకో

ప్రజా సమస్యలపై మాట్లాడితే దాడులు

జగన్ రెడ్డిపై విరుచుకుపడిన చంద్రబాబు

4

# బాంబులకే భయపడలేదు...

## అలాంటింది పేటీఎం బ్యాచ్‌కు భయపడతానా?

- ఎన్నికల సమయంలో ఒక ఛాన్స్ అంటూ ముద్దులు పెట్టిన జగన్...
- ఇప్పుడు పిడి గుద్దులు గుద్దుతున్నాడు
- నేను చేస్తుంది ధర్మపోరాటం - రాష్ట్రాన్ని కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది
- కళ్యాణదుర్గంలో టీడీపీ అధినేత బహిరంగ సభ



2

కళ్యాణదుర్గం (చైతన్యరథం): బాంబులకే భయపడలేదు.. అలాంటింది వైసీపీ పేటీఎం బ్యాచ్‌కు భయపడతానా అని టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఎన్నికల సమయంలో ఒక ఛాన్స్ అంటూ ముద్దులు పెట్టిన జగన్, ఇప్పుడు పిడి గుద్దులు గుద్దుతున్నారని ఆయన మండిపడ్డారు. అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం నియోజకవర్గంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ బహిరంగ సభలో చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 114 చెరువులకు నీరు ఇవ్వాలని తపించానని తెలిపారు. కానీ వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో తెచ్చిన భారీ పరికరాలు అన్ని తుప్పు పట్టి పోయి వృథాగా పడి ఉన్నాయని అన్నారు. నేను రాయలసీమ కోసం 12 వేల కోట్లు ఖర్చు పెట్టాను. కానీ జగన్ ఖర్చు పెట్టింది కేవలం 2 వేల కోట్లు మాత్రమే. జగన్ రివర్స్ మనిషి, దొంగ చూపులు, దొంగ పనులు, చేసే పనులన్నీ దొంగపనులే. రాయలసీమ ద్రోహి ఈ సైకో జగన్. కియా మోటర్స్ తీసుకొచ్చి

# పక్కా పథకం ప్రకారమే యువగళంపై దాడి: లోకేష్

- గతంలో కూడా అదే ప్రాంతంలో గొడవలు జరిగాయి
- మేము చట్టాన్ని గౌరవించే వ్యక్తులం...
- గొడవలకు రెచ్చగొట్టినవారికి నోటీసులివ్వండి
- పుంగనూరు తరహా విధ్వంసానికే ఎంపీ మిథున్ రాక
- నేను ఎవరినీ కించపర్చేలా వ్యాఖ్యలు చేయలేదు
- పోలీసుల నోటీసులను తిరస్కరించిన యువనేత



భీమవరం (చైతన్యరథం): పక్కా పథకం ప్రకారమే యువగళం పాదయాత్రపై మంగళవారం రాత్రి వైసీపీ మూకలు రాళ్లు, సోడాబుడ్లతో దాడికి తెగబడ్డాయని యువనేత నారా లోకేష్ స్పష్టం చేశారు. మేము చట్టాన్ని గౌరవించే వ్యక్తులం, ఎవరినీ రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయలేదు, మీరు చట్టాన్ని అతిక్రమించినవారికి నోటీసులు ఇవ్వాలని అన్నారు. భీమవరం సభలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ భీమవరం సీఐ ప్రసాద్ బుధవారం బేతపూడి క్యాంప్ సైట్ వద్దకు నోటీసులు తీసుకురాగా, యువనేత లోకేష్ వాటిని సున్నితంగా తిరస్కరించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... ఇది ఎన్నికల సమయం కాదు, అన్ని వాహనాలు పెట్టకూడదని పోలీసులు ఎలా చెబుతారు? ప్రజలు అభిమానంతో వారి వారి వాహనాల్లో వస్తారు. శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నాం, మేమెక్కడా గొడవలు సృష్టించడంలేదు. నాకిస్తున్న నోటీసును వైసీపీ వారికి ఎందుకు ఇవ్వడంలేదు? పేదలకు, పెత్తందార్లకు యుద్ధమని మా అధినేత ఫోటోలు వేశారు. జగన్‌కు లక్ష కోట్ల ఆస్తి ఉంది. రూ.12కోట్లు ఖర్చు పెట్టి

8

లోపలి పేజీల్లో..

యువగళం పాదయాత్ర చూసి ప్రభుత్వంలో ఈర్ష్య : డీజీపీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు 9

ఆ ఐటీ నోటీసులకు ఎలాంటి విలువా లేదు : బొండా ఉమ 11

గురువులను పూచికపుల్లలతో సమానంగా తీసి పడేస్తారా? : గంటా శ్రీనివాసరావు 11

చంద్రబాబును అరెస్టు చేస్తే తిరుగుబాటు తప్పదు! 12

## 50 మంది వాలంటీర్ల అరెస్ట్ - వివిధ స్టేషన్లకు తిప్పుతూ వేధింపులు.. ఇంకా లభ్యంకానీ పలువురి ఆచూకీ



13

## కోడికత్తి కేసులో కర్త, కర్మ, క్రియ అన్నీ మజ్జి శ్రీనే!



13

# బాంబులకే భయపడలేదు... అలాంటింది పేటీఎం బ్యాచ్‌కు భయపడతానా?





(మొదటి పేజీ తరువాయి...)

అనేక మందికి ఉపాధి కల్పించాను. కానీ ఈ ప్రభుత్వంలో ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగలేదు. ఒక్క ఛాన్స్ అని ముద్దులు పెట్టిన ఈ జగన్.. ఇప్పుడు పిడి గుద్దులు గుద్దుతున్నాడు అని ధ్వజమెత్తారు.

## టీడీపీ అధికారంలో వచ్చి ఉంటే ఇప్పటికే ప్రతి ఎకరాకు నీరు వచ్చేది

జగన్ నేరుగా చూసి కూడా మాట్లాడడని, 365 జీవో తెచ్చిన జగన్... రాష్ట్రంలో 192 ప్రాజెక్టులు రద్దు చేశారు. సీమలో 102 ప్రాజెక్టులు, అనంతపురంలో 32 ప్రాజెక్టులు రద్దు చేసిన రాయలసీమ ద్రోహి ఈ జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు. అనంతపురం జిల్లాకు న్యాయం చేసిన మహానాయకుడు అన్న ఎన్టీఆర్... హంద్రీ నీవా ప్రారంభించిన నాయకుడు ఎన్టీఆర్. దాన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంది నేను. గొల్లపల్లి ప్రాజెక్టును సవాల్ గా తీసుకున్నా...కియా మోటార్స్ తీసుకువచ్చాను. 20 వేల మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు వచ్చాయి. కియా పరిశ్రమను చూస్తే అనంతపురంలో ఉన్నామా...అమెరికాలో ఉన్నామా అనే అభిప్రాయం వస్తుంది. ఈ ప్రాంతంలో ఇప్పుడే ఒక రైతు చెప్పాడు. 100 ఎకరాలకు మైక్రో ఇరిగేషన్ ఇచ్చామని చెప్పాడు. మనం వచ్చి ఉంటే ప్రతి రైతుకు డ్రిప్ సబ్సిడీ ఇచ్చే వాళ్లం. టీడీపీ అధికారంలో వచ్చి ఉంటే ఇప్పటికే ప్రతి ఎకరాకు నీరు వచ్చేది. నాడు హంద్రీనీవా కాలువలను వెడల్పు చేయాలని 35 శాతం పనులు చేశాను. వీళ్లు దాన్ని నాశనం చేశారు. ఈ ఏడాది వర్షాభావం కారణంగా పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ఒక్క రూపాయి సహాయం చేశారా. పంటల బీమా, ఇన్ పుట్ సబ్సిడీ ఇచ్చారా అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నా. తెలుగు దేశం పార్టీ కి కంచుకోట అనంతపురం జిల్లా. బిసిల పార్టీ తెలుగుదేశం పార్టీ. నేడు ఈ ప్రభుత్వంలో ఏ బీసికి అయినా న్యాయం జరిగిందా...జగన్ నా బీసిలు నాబీసిలు అని నాటకాలు ఆడుతున్నాడు. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా....5 ఏళ్లలో మాకు ఆదాయం పెరిగింది అని ఒక్కరైనా చెప్పగలరా? ఈ ప్రభుత్వం బాగా చేసింది అంటే నేను ఇక మాట్లాడను. రైతులు, కూలీలు, మహిళలు బాగున్నారా.....ఒక దద్దమ్మ మంత్రి మాట్లాడుతూ గురువు కంటే గూగుల్ గొప్ప అంటున్నాడు. ఈ దద్దమ్మకు ఏం తెలుసు? చదువు చెప్పేది చెప్పబోయేది గురువు. గూగుల్ కాదు. గురువులపై ఇంతటి అహంకారం క్షమించకూడదు. ఇలాంటి వ్యక్తులకు గుణపాఠం చెప్పి రాజకీయ సమాధి చేయాలి." అని చంద్రబాబు మండిపడ్డారు.

## ఇసుకలో రూ.40 వేల కోట్లు దోచుకున్న ఇసుకాసురుడు ఈ సైకో జగన్

"తెలుగుదేశంలో ఉన్న బిసి నేతలపై అక్రమ కేసులు పెట్టారు. 26 వేల మంది బీసిలపై అక్రమ కేసులు పెట్టారు. బీసిలకు స్థానిక సంస్థల్లో ఉన్న 34 శాతం రిజర్వేషన్ల ను 24 శాతం చేశాడు. నాడు ఆదరణ ద్వారా ఆదునిక పనిముట్లు ఇచ్చాను. వాటిని కూడా ఈ సైకో పంపిణీ చేయలేదు. నాడు టీటీడి బోర్డు చైర్మన్ పదవి, యూనివర్సిటీ విసిలుగా బీసిలను నియమించిన పార్టీ తెలుగుదేశం. దళితులను మోసం చేసిన పార్టీ వైసీపీ....27 దళిత పథకాలను తీసివేసిన పార్టీ ఈ దుర్మార్గపు పార్టీ. ర్పు గోదావరిలో ఒక ఎమ్మెల్సీ దళిత డ్రైవర్ ను చంపి ఇంటికి డోర్ డెలివరీ చేశారు. యువతను అడుగుతున్నా ఒక్క ఉద్యోగం వచ్చిందా.....నాడు 16 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం. ఒప్పందాలు చేశాం. 5.20 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం. జగన్ ఎక్క డిఎస్సి పెట్టలేదు...ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. కేంద్రం ఇచ్చే నరేగా పనుల్లో కూడా కోత పెట్టాడు ఈ సిఎం. ఈ ప్రభుత్వం ఎక్కడైనా ఒక్క సిమెంట్ రోడ్డు వేశారా? నరేగాలో పెద్ద ఎత్తున అవినీతి చేశారు. నేడు మీ ఊళ్లో ఇసుక మీకు దొరకడం లేదు...కానీ పక్క రాష్ట్రలకు తరలించి అమ్ముకుంటున్నారు. రాష్ట్రంలో ఇసుక దొంగలు ఎవరు అంటే వైసీపీ నేతలే. ఇసుకలో రూ.40 వేల కోట్లు దోచుకున్న ఇసుకాసురుడు ఈ సైకో జగన్. " అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

## విద్యుత్ ఛార్జీలు తగ్గించే బాధ్యత నేను తీసుకుంటా

"మద్యపాన నిషేదం చేస్తాను అన్న జగన్ ఇప్పుడు ఏం చేశాడు? మద్య నిషేదం చేయకపోతే ఓట్లు అడగను అన్నాడు. 60 రూపాయల క్వార్టర్ బాటిల్ 200 అయ్యింది. ఎపిలో ఉండే బ్రాండ్లు మరెక్కడా ఉండవు. ఇవన్నీ వైసీపీ సొంత బ్రాండ్లు. బ్రాంది షాపులో బిల్లు ఇస్తున్నాడా...ఎందుకు ఇవ్వడంలేదో మీరు అడిగారా? తోపుడు బండిలో కూడా ఫోన్ పే చేయవచ్చు...కానీ మద్యం షాపుల్లో తీసుకోరు. మీ రక్తం తాగే జలగ ఈ సైకో. పెట్రోల్ డీజిల్ దేశంలో ఎక్కువ రేట్లు ఉన్న రాష్ట్రం మన రాష్ట్రంలో ఉన్నాయి. నిత్యావసర వస్తువులు రెండు వందలు, నూనె ధరలుపెరిగాయి. కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచారు. కరెంట్ చార్జీలు 8 సార్లుపెంచారు. నాడు మన హయాంలో కరెంట్ చార్జీలు పెంచలేదు. ఈ జగన్ అవినీతి వల్ల అసమర్థత వల్ల రూ. 200 బిల్లు రూ.1000 అయ్యింది. రూ.2 వేల బిల్లు రూ. 5 వేలు అయ్యింది. ప్రతి ఇంటిపై ఏడాదికి 8 వేల నుంచి 50 వేల భారం పడుతుంది. కరెంట్ చార్జీలు లేని చోటు లేదు...కరెంట్ బిల్లులపై తిట్టని నోరు లేదు. ఈ రెండూ జరగని గ్రామమే లేదు. తెలిసిందా జగన్. ఈ సైకో జగన్ పోతేనే కరెంట్ చార్జీలు తగ్గుతాయి. కరెంట్ విషయంలో సంస్కరణలు తెచ్చింది నేను. మళ్లీ సోలార్, విండ్ ఎనర్జీ తెచ్చి కరెంట్ చార్జీలు తగ్గించే బాధ్యత నాది." అని చంద్రబాబు హామీ ఇచ్చారు.

## నిప్పులా బతికా... నాపైనే కేసులు పెడుతున్నారు

జగన్‌కు భయం పట్టుకుంది అందుకే యువగళంపై పడ్డాడు. పుంగనూరులో నాపై హత్యాయత్నం చేసి నా పైనే కేసులు పెట్టాడు. నేను భయపడాలా... నాపై కేసులు అని బెదిరిస్తున్నారు... ఏంటయ్యా మీరు పెట్టేది కేసులు.... నిప్పులా ఉన్నాను. రాజశేఖర్ రెడ్డి 26 కేసులు పెట్టారు. అవినీతి పార్టీ వైసీపీ, నీతి వంతమైన పార్టీ తెలుగుదేశం పార్టీ. బాబు ష్యూరిటీ భవిష్యత్ కు గ్యారెంటీ కింద సూపర్ సిక్స్ హామీలు ఇచ్చాను. మీ పిల్లలకు బంగారు భవిష్యత్ కల్పించే బాధ్యత నాది. కళ్యాణ దుర్గంలో ఉన్న మంత్రి సుజలానుకు చెందిన 160 ఎకరాలసుబేదార్ చెరువును కబ్జా చేస్తే మీ ఇంచార్జ్ కోర్టుకు పోయి స్టే తీసుకు వచ్చాడు. హగిరి, పెన్నా నదుల్లో ఇసుక దోపిడీ చేస్తున్నారు. ఇక్కడ ఎవరైనా లే అవుట్ వేస్తే ఎకరాకు 10 లక్షలు ఇవ్వాలి. పేదలకు ఇళ్లు ఇస్తాము అని ఎకరా 6 లక్షలకు కొని ప్రభుత్వానికి 25 లక్షలకు అమ్మారు. ఇలాంటి వారికి ఓట్లు వేస్తారా...అంగన్ వాడీ పోస్టులు కూడా అమ్ముకునే పరిస్థితికి ఎమ్మెల్యేలు వచ్చారు. నియోజకవర్గంలో హంద్రీ నీవా ద్వారా 114 చెరువులకు నీళ్లు ఇచ్చే బాధ్యత నాది.ఇక్కడ టమాటా ప్రాసెసింగ్ యూనిట్ కూడా పెట్టిస్తాం. అని టీడీపీ అధినేత స్పష్టం చేశారు.

# ఇదీ ప్రజలకు మేలు చేసే విధానం!

### ఉరవకొండ నియోజకవర్గం కౌకుంట్లలో సీఎం జగన్‌కు చంద్రబాబు సెల్ఫీ చాలెంజ్





అనంతపురం: అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు బుధవారం ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి సెల్ఫీ చాలెంజ్ విసిరారు. ఉరవకొండ నియోజకవర్గం లోని కౌకుంట్ల గ్రామ పరిధిలో హంద్రీ కాలువ, పవన విద్యుత్ ప్రాజెక్ట్, డ్రిప్ ఇరిగేషన్‌పై సెల్ఫీలు దిగి ప్రభుత్వానికి సవాల్ విసిరారు. హంద్రీనీవా కాలువల పనుల్లో ఎవరి హయాంలో ఎంత



ఖర్చు పెట్టారో చెప్పగలరా అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. టీడీపీ హయాంలో గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా వచ్చిన విండ్ ఎనర్జీ టవర్స్ ను చూపిస్తూ చంద్రబాబు సెల్ఫీ దిగారు. విండ్ ఎనర్జీ, సోలార్ ఎనర్జీల ద్వారా ఎవరి హయాంలో ఎంత ఉత్పత్తి జరిగిందో చెప్పగలరా అంటూ జగన్ ను చాలెంజ్ చేశారు. నాడు డ్రిప్ ఇరిగేషన్‌కు ఇచ్చిన సబ్సిడీ లను ప్రస్తావిస్తూ....అనంతపురంలో మొదలు పెట్టిన సామాజిక డ్రిప్ ప్రాజెక్టు ఏమైంది అంటూ చంద్రబాబు ప్రశ్నించారు. ఇదీ ప్రజలకు మేలు చేసే విధానం అంటూ చంద్రబాబు కామెంట్ చేశారు.

# నన్నూ అరెస్ట్ చేయొచ్చు.. ఎంతకైనా తెగిస్తారు!



## రాయదుర్గంలో పల్లెప్రగతి కోసం ప్రజావేదిక కార్యక్రమంలో చంద్రబాబునాయుడు

## యువత, మహిళలు, రైతులు, ఉపాధ్యాయులు, జర్నలిస్టులు, మేధావులతో సమావేశమైన టీడీపీ అధినేత

## రాష్ట్ర భవిషత్‌కు నాదీ గ్యారెంటీ అని హామీ ఇచ్చిన చంద్రబాబు

రాయదుర్గం (చైతన్యరథం): ప్రజాసమస్యలపై మాట్లాడితే రౌడీలతో దాడులు చేస్తున్నారని జగన్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం అనంతపురం జిల్లా రాయదుర్గంలో జరిగిన పల్లె ప్రగతి కోసం ప్రజావేదిక కార్యక్రమంలో టీడీపీ అధినేత మాట్లాడుతూ.. మాజీ మంత్రి వివేకానందరెడ్డిని హత్య చేసి మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాస్తారన్నారు. తనపై అనేక రకాలుగా అపవాదులు వేశారని... రివర్స్‌లో కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. అంగళ్లలో తన మీద హత్యాప్రయత్నం చేసి పైగా తన మీదే హత్యాయత్నం కేసు పెట్టారన్నారు. తాను చెబితేనే దాడులు చేసినట్లు ఒత్తిడి చేస్తూ స్టేట్‌మెంట్ రాయిస్తున్నారన్నారు. యువగళం పాదయాత్రపై దాడులు చేసి వాళ్లపైనే కేసులు పెడుతున్నారన్నారు. ఇసుక అక్రమాలపై ఎన్జీటీలో కేసులు వేసిన నాగేంద్రపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. రేపో, ఎల్లుండో నన్నూ అరెస్ట్ చేయొచ్చు.. లేదా దాడి చేయొచ్చన్నారు. ముఖ్యమంత్రి కరుడుగట్టిన సైకో అని... సైకో నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. రివర్స్ టెండరింగ్ పెట్టి రివర్స్ పాలనకు తెరతీశారని విరుచుకుపడ్డారు. బటన్ నొక్కడం ఒక్కటే తెలుసని ... ఇచ్చిన డబ్బులకంటే పేపర్ ప్రకటనలకు ఎక్కువ ఇచ్చారన్నారు. పేదలను ధనవంతులుగా మార్చేందుకు తాను గ్యారెంటీ ఇస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.

### అవినీతి మీడియాను అడ్డుపెట్టుకుని దుష్ప్రచారం

నేరాలు చేయడం.. వాటిని ఇతరులపైకి నెట్టేయడం.. ప్రతిపక్షపార్టీలు బయటకు రాకుండా, ప్రజాసమస్యలపై పోరాడకుండా అడ్డుపడటం... రౌడీలతో దాడులు చేయడం వంటివి రాష్ట్రంలో నిత్యకృత్యాలు అయ్యాయి. కరుడుగట్టిన నేరస్తుడు, నేరాల్లో మాస్టర్ అయిన వ్యక్తే ఇలాంటివి చేయగలడు. వివేకానందరెడ్డి హత్య జరిగినప్పుడే ఇతను ఎలాంటి వాడో చూశాం. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంపేసి, గుండెపోటు అని ప్రజలకు చెప్పి, తరువాత రోజున నారాసుర రక్తచరిత్ర అని వాళ్ల మీడియాలో దుష్ప్రచారం చేయించారు. నేడు తెలంగాణ హైకోర్టు చాలా స్పష్టంగా భాస్కర్ రెడ్డి, అవినాశ్ రెడ్డి బయట ఉంటే సాక్ష్యాలు తారుమారు చేస్తారనే పరిస్థితి ఉందని చెప్పింది. మరోపక్కన రూ.43 వేలకోట్ల అవినీతి చేసి, ఈడీ.. సీబీఐ ఛార్జ్ షీట్లతో సాక్ష్యాలతో సహా అన్నీ బయటపెడితే, చంద్రబాబు ఇంట్లో పింక్ డైమండ్ ఉంది.... ఇప్పుడు వెళితే పట్టుకోవచ్చు, సింగపూర్లో హోటల్ ఉంది... ఆ హోటల్ చంద్రబాబుదేనని ఫోటోలు వేయడం.. స్విస్ బ్యాంకులో అకౌంట్ ఉందని, దుష్ప్రచారంతో అపవాదులు వేశారు. షెల్ కంపెనీలు సృష్టించి, వాటిలో డబ్బులు పెట్టి, తిరిగి తీసుకోవడం చేశారు. అంగళ్లు, పుంగనూరు ఘటనల్లో వీళ్లు చేసిందేమిటి? గండికోట నుంచి హంద్రీనీవాకు కాలువలు తవ్వుతామనే పేరుతో, ఎలాంటి అనుమతులు లేకుండా పనులు చేపట్టారు. బలవంతంగా పేదల భూములు లాక్కున్నారు. హంద్రీనీవా నుంచి తవ్వుతున్న కాలువలు పరిశీలించి, రైతుల పక్షాన మాట్లాడితే, నువ్వెవరు రావడానికి అని దాడులు చేశారు. అంగళ్లులో నాపై హత్యాప్రయత్నం చేశారు. తిరిగి నాలుగు రోజుల తర్వాత నాపైనే హత్యా యత్నం కేసు పెట్టారు. నేను చెబితేనే దాడిచేసినట్టు రాసి, దానిపై సంతకాలు పెట్టాలని చల్లా బాబుని ఒత్తిడి చేశారు. నాలుగేళ్లుగా ఇదే పని. ఏదో కంపెనీపై కేసు పెట్టడం..వాళ్లను బెదిరించడం..చంద్రబాబు పేరు చెప్పాలని భయపెట్టడం అదే పని అని చంద్రబాబు విమర్శించారు. స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ అన్నారు.. ఫైబర్ గ్రిడ్ అన్నారు.. రాజధానిలో అవినీతి అన్నారు.. అమరావతిలో భూములు కొన్నారన్నారు.. ఇప్పుడు ఇన్ కంటాక్స్ అంటున్నారు. వీళ్లకు ఒక అవినీతి మీడియా దొరికింది. దాన్ని అడ్డంపెట్టుకొని దుష్ప్రచారం చేస్తున్నారని చంద్రబాబు మండిపడ్డారు.

### మనల్ని మనం కాపాడుకుంటూ పార్టీని, ప్రజల్ని కాపాడుకోవాలి

రాయదుర్గంలో ఎప్పుడూ టీడీపీ తరుపున పోటీచేసేది కాల్వ శ్రీనివాసులే అని చెప్పాను. ఈరోజు సాక్షి పత్రికలో ఏం రాశారంటే.. నేను అయన పేరు చెప్పలేదంటా! కొన్నికొన్ని సీట్లు ఎవరివో చెప్పాల్సిన పనిలేదు. కుప్పంలో నేనే పోటీచేస్తున్నానని చెప్పాలా? బుద్ధిలేని, విలువల్లేని మీడియాను అడ్డుపెట్టుకొని దొంగే దొంగ అన్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ .. ఎన్నాళ్లిలా? వీళ్ల గురించి ప్రశ్నిస్తే, ఎవరినీ బయటకు రానివ్వరు. మీడియా వారిపై తప్పుడు కేసులు.. టీచర్లు, ఎన్జీవోలపై కేసులు...ప్రజలపై వేధింపులు.. ఎప్పుడూ లేని హీనపరిస్థితి చూస్తున్నాం. ఏ వ్యక్తైనా, సంఘమైనా బయటకొచ్చి జరిగింది చెప్పగలుగుతున్నారా? యువగళం పాదయాత్రలో వీళ్లే దాడులు చేయించి, తప్పుడు కేసులు పెడుతున్నారు. అరాచక పాలన, విధ్వంస పాలనను ఎదిరించి తట్టుకొని నిలబడాలి. ప్రభుత్వం న్యాయవాదుల్ని మేనేజ్ చేస్తోంది. వందలాది న్యాయవాదుల్ని ప్రభుత్వ డబ్బుతో కొనేసి మేనిప్లేట్ చేస్తూ, ఈ దుర్మార్గపు, సైకో ముఖ్యమంత్రి మనకన్నుతో మనల్నే పొడుస్తున్నాడు. ఇవన్నీ భరిస్తూ, మనల్ని మనం కాపాడుకుంటూ పార్టీని, ప్రజల్ని కాపాడుకోవాలని చంద్రబాబు స్పష్టం చేశారు.

### ప్రజలు అడిగిన ప్రశ్నలపై చంద్రబాబు నాయుడు స్పందన

సంక్షేమ పథకాలు పుట్టిందే తెలుగుదేశం పార్టీలో. ఎన్టీఆర్ రూ.2 లకే కిలోబియ్యం...సగం ధరకే జనతా వస్త్రాలు.. మహిళలకు ఆస్తిహక్కు. ఇలా అనేక పథకాలు ప్రకటించారు. నా హయాంలో బిడ్డ కడుపులో ఉన్నప్పటినుంచి చనిపోయేవరకు అవసరమైన అన్నిపథకాలు అమలుచేశాను. జగన్ వస్తూనే 60 ఏళ్ల నుంచి ఉన్న సంక్షేమ పథకాల్ని నాశనం చేశాడు. ఎవరైనా కొత్త నాయకులు వస్తే ఉన్న పథకాలకు తోడు కొత్తవి ఇస్తాడు. కానీ ఇతను రివర్స్ ముఖ్యమంత్రి కదా! పిల్లలకు ఇంతకుముందు ఫీజు రీయింబర్స్ మెంట్, హాస్టల్ బిల్లులు, స్కాలర్ షిప్పులు ఇవ్వలేదా? ఇచ్చిన డబ్బుల కంటే పత్రికల్లో ప్రకటనలకే ఇతను ఎక్కువ సొమ్ము దోచి పెట్టాడు. 122 సంవత్సరాల తర్వాత తొలిసారి ఆగస్టులో చినుకు పడలేదు. అదీ సైకో ప్రభావం. ప్రజలు ఏమైపోయినా పరవాలేదని అతను వెళ్లి హాయిగా లండన్లో పడుకున్నాడు. పేదలు సాగుచేసుకునే భూముల్ని కావాలనే 22ఏ జాబితాలోచేర్చి, వైసీపీ నేతలతో బేరాలు జరిపించి, ప్రజల్ని భయపెట్టి దోచుకుంటున్నారు. సాంకేతికత అవినీతిపరులు, దోపిడీదారులకు అందితే ప్రజలకు ఇబ్బందులే. మెడమీద కత్తిపెట్టి ఏళ్లనుంచి సాగుచేసుకుంటున్న పేదల భూములు, ఆస్తులతో పాటు, పారిశ్రామికవేత్తల ఆస్తులు కూడా లాక్కుంటున్నారు. ప్రశ్నించినవారిపై బెదిరింపులు.. దాడులు..తప్పుడు కేసులు. విద్యుత్ లేని రోజుల నుంచి నేటి సాంకేతిక రోజుల వరకు ఎన్నో చూశాను. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని ఎప్పుడూ చూడలేదు.

### తప్పు చేయకుండా నిప్పులా బతికాను

రాష్ట్రంలోని 108 రీచ్ లలో ఇసుక తవ్వకాలు ఆపేయాలని ఎన్జీటీ చెప్పింది. దానిపై వీళ్లు సుప్రీంకోర్టుకు వెళితే, సుప్రీంకోర్టు కూడా ఎన్జీటీ ఆదేశాలనే సమర్థించింది. దందా నాగేంద్ర వీళ్ల



సాగిస్తున్న అక్రమ ఇసుక తవ్వకాలపై ప్రశ్నించాడని తప్పుడు కేసులు పెట్టారు. తెలంగాణ మద్యం వీళ్లే అయన కారులో పెట్టి, జైలుకు పంపించారు. ప్రశ్నించే వాళ్లను భయపెట్టడం. మనం ప్రజల గురించి ఆలోచిస్తే, ఇంట్లోని వారు భయపడి వద్దనే పరిస్థితి తీసుకొచ్చారు. ఇలాంటి అరాచక పాలనను ఎదిరించాలంటే ఇంటికొకరు రావాల్సిందే.. పోరాడాల్సిందే. 45 ఏళ్లుగా తప్పుచేయకుండా, నిప్పులా బతికాను. రాజశేఖర్ రెడ్డి 26 విచారణ కమిటీలు వేశాడు...ఏం చేశాడు? పెద్దనోట్లు రద్దుచేస్తే అవినీతి పోతుంది.. ఓటర్లకు డబ్బులిచ్చే పరిస్థితి పోయి, పేదవాడికి న్యాయం జరుగుతుందని 15 ఏళ్ల నుంచి చెబుతున్నా. అలాంటి నాపైనే తప్పుడు కేసులు పెట్టారు. మిమ్మల్ని కాపాడుతూ, రాష్ట్రాన్ని కాపాడుకుంటూ, న్యాయం గెలిచేవరకు, ధర్మం నిలిచేవరకు నేను పోరాడతాను. ఎన్ని తప్పులు జరిగినా, ఎందరు అహంకారంతో ఎగిరినా ఎప్పటికైనా గెలిచేది ధర్మమే. మహాభారతం.. రామాయణం కూడా ఇవే చెప్పాయి. రాజకీయంగా మేం ప్రజలకు అందుబాటులో ఉంటే, మా ఇంట్లోని ఆడవాళ్లు మాకున్న చిన్న వ్యాపారాలు చూసుకుంటూ, మా కుటుంబ ఆర్థిక స్వావలంబన కోసం మా ఆవిడ, కోడలు పనిచేస్తున్నారు. మరోపక్క ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తో పేదలకు సేవలందిస్తున్నారు. మహిళలపై నాకు నమ్మకం ఎక్కువ. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళల శక్తిని తట్టిలేపిన పార్టీ తెలుగుదేశం పార్టీ. డ్వాక్రాసంఘాలు ఏర్పాటు చేసి, మహిళలు ఆర్థికంగా బలపడేలా చేశాను. మహిళల్ని ఆర్టీసీలో నియమించాను. నా ఆలోచన మహిళలు కుటుంబాలు నడుపుతూనే అన్నిరంగాల్లో బాగా ఎదగాలని. మహాశక్తి పథకంతో వారిని అన్నింట్లో అగ్ర స్థానంలో నిలుపుతాను. 19 నుంచి 60 ఏళ్ల వయసున్న మహిళలు అందరికీ నెలకు రూ.1500ల చొప్పున అందిస్తాను. దానికోసమే ఇంట్లోని మహిళల పేర్లు నమోదు చేసుకుంటున్నాం. సంవత్సరంలో వచ్చే రూ.18 వేలను పెట్టుబడి నిధికింద జమ చేసుకుంటే, ప్రభుత్వం కొంత ఆర్థిక సాయం అందిస్తుంది. ఆ సొమ్ముతో మహిళలు ఏదైనా చేయాలనుకుంటే, వారికి చేయూత అందించే ఆలోచన కూడా ఉంది. డబ్బులిచ్చి వదిలేస్తే ఎప్పుడూ పేదలుగానే ఉంటారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని యువత భారతదేశంలో ఉంది. యువత సాంకేతిక పరిజ్ఞానంతో ఆలోచిస్తే, ఆకాశమే హద్దుగా పురోగమిస్తారు. 2047 నాటికి భారత్ ప్రపంచంలో అగ్రస్థానంలో ఉంటే, దేశంలో మనరాష్ట్రం అభివృద్ధిలో ముందుంటుంది. హైదరాబాద్ కంటే మిన్నగా అమరావతి నిర్మాణంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనుకున్నాను. ఒక్కఛాన్స్ అనగానే నమ్మి ఓట్లేశారు. మీతో పాటు నేను కూడా అనుభవిస్తున్నాను. యువశక్తి వారి భవిష్యత్ తో పాటు, రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. తెలంగాణకు, మనరాష్ట్రానికి ఉత్తర, దక్షిణ కొరియాలకు ఉన్నంత వ్యత్యాసం వచ్చింది. హైదరాబాద్ ను నేను అభివృద్ధి చేస్తే తరువాత వచ్చిన ముఖ్యమంత్రులు దాన్ని కొనసాగించారు. ఇతనిలా విధ్వంసం చేస్తే ఏమీ ఉండేది కాదు. హైటెక్ సిటీ కట్టినప్పుడు అక్కడ ఎకరం రూ.20లక్షలు. ఇప్పుడు అక్కడ అదే ఎకరం రూ.100కోట్లు. ఒకప్పుడు ఆంధ్రాలో ఒక ఎకరం అమ్మి తెలంగాణలో 2, 3 ఎకరాలు కొనేవాళ్లం. ఇప్పుడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో వందల ఎకరాలు కొనొచ్చు. సంపద సృష్టికి మూలం రోడ్లు, నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించడమేనని చంద్రబాబు వివరించారు.

### యువతకంటే నా ఆలోచనలు ఎప్పుడూ ముందే

రాష్ట్రంలోని సహజ వనరుల్ని సద్వినియోగం చేసుకుంటే సంపద సృష్టించవచ్చు. ఎండతో సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయవచ్చు. అలానే హైడల్ పంపడ్ ఎనర్జీ, పవన విద్యుత్ తయారు చేయవచ్చు. పాపులేషన్ మేనేజ్ మెంట్, వాటర్ పాలసీ వంటి విధానాలు అన్నీ పూర్ టూ రిచ్ కాన్సెప్ట్ లో భాగమే. నేటి యువత ఆర్టిఫిషీయల్ ఇంటిలిజెన్స్ ప్రాముఖ్యత తెలుసుకోవాలి, ఉపాధ్యాయులు చెప్పే వాటిపై లోతుగా విశ్లేషించి టెక్నాలజీతో కొత్త విషయాలు నేర్చుకోవాలి. యువతకంటే నా ఆలోచనలు ఎప్పుడూ ముందే ఉంటాయి.

### నేనూ రాయలసీమ బిడ్డనే

జగన్ హైకోర్టు రాయలసీమకు తీసుకొస్తానంటే ఎలా నమ్మారు? సుప్రీం కోర్టులో హైకోర్ట్ మార్చే ఆలోచన లేదని అఫిడవిట్ ఇచ్చాడా ..లేదా? నేను చెప్పింది చేస్తాను, మాటపై నిలబడే వ్యక్తిని. కర్నూల్లో హైకోర్ట్ బెంచ్ ఏర్పాటు చేస్తానని ఎప్పుడో చెప్పాను. రాయలసీమ బిడ్డనని, అన్నీ చేసేస్తాను అని ఇతను చెప్పి ఏం చేశాడు? నేను రాయలసీమ వాడిని కానా? ఎన్టీఆర్ కృష్ణా జిల్లాలో పుట్టినా, చెన్నైలో ఉన్నా, రాయలసీమ నిజమైన ప్రజాప్రతినిధిగా పరిపాలన చేశారు. రాయలసీమకు టీడీపీ హయాంలో రూ.12,500 కోట్లు ఇరిగేషన్ రంగానికి ఖర్చు పెట్టాం. కరువు జిల్లా అనంతపురానికి రూ.4,200 కోట్లు ఖర్చు పెట్టాను. ఇతను నాలుగేళ్లలో మొత్తం రాయలసీమకు రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు పెట్టాడు. ఇతను రాయలసీమ బిడ్డా? రాయలసీమకు పరిశ్రమలు, నీళ్లు తీసుకొచ్చింది తెలుగుదేశం కాదా? కియా మోటార్స్, కర్నూల్లో సోలార్ పార్క్, తిరుపతిలో ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఎవరు తీసుకొచ్చారు? రాష్ట్రాభివృద్ధి... పిల్లల భవిష్యత్ గురించి నేను ఆలోచించాను. దోపిడీ, అవినీతి గురించి ఇతను ఆలోచిస్తున్నాడు. మోసాలు చేసేవాడని నమ్మితే ఇలాగే ఉంటుంది. నేను చెప్పింది చేసి నిజాయితీగా బతికే వ్యక్తిని. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై నేనే పోరాడాలి. మీరు మాత్రం ఇంట్లో పడుకొని నన్ను ప్రశ్నిస్తారు. దుర్మార్గుల్ని ఎదిరించకుండా, మంచి వాళ్లను నిలదీయడం ఎంతవరకు సబబో మీరే ఆలోచించుకోండి. దుర్మార్గుడిని అందలం ఎక్కించి, మీరు ఇబ్బంది పడుతున్నారు. నేను వస్తే ఉద్యోగులకు ఇంతకు ముందు మాదిరే ఫిట్ మెంట్, జీతాలు, పింఛన్లు అందుతాయి. ఇతను వస్తే మీకు జీతాలు కూడా రావు. ఆ విషయం మీకూ తెలుసు.

### యువగళం ఆపడానికి కుట్రలు

పుంగనూరు, అంగళ్లు ఘటనలో 400 మందిని జైల్లో పెట్టారు. 400 కుటుంబాలు ఏమైపోవాలి. వారిని ఆదుకోవడానికి, నా కుటుంబసభ్యుల్ని కాపాడుకోవడానికి పెద్ద యుద్ధమే చేస్తున్నాను. మరోపక్క యువగళంలో ఉన్న 400 మందిపై తప్పుడు కేసులు పెట్టారు. వారినేం చేస్తారో చూడాలి. సంపద సృష్టించడం దాన్ని పేదలకు పంచడం తెలిసిన పార్టీ తెలుగుదేశం. పేదల్ని ధనికులను చేయడానికే పీ 4 విధానం తీసుకొచ్చాను. దానిలో భాగంగానే 'బాబు ష్యూరిటీ : భవిష్యత్ కు గ్యారెంటీ' విధానం తీసుకొచ్చాను. ఈనాడు సంస్థపై, మార్గదర్శిపై పడ్డారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతి వాళ్ల ఆస్తులు ఇక్కడ లేవు కాబట్టి బతికిపోయారు. మీరంతా అయిపోయారు.. ఇప్పుడు యువగళంపై...నాపై పడ్డారు. ప్రశాంతంగా జరిగే యువగళం ఆపడానికి కుట్రలు మొదలెట్టాడు. నా కార్యక్రమాలు ఏం చేస్తాడో చూడాలి. బాంబులకే భయపడని వ్యక్తిని నేను. ఇలాంటి వాడికి భయపడతానా అని చంద్రబాబు అన్నారు.

# జోరువానలోనూ హోరెత్తిన యువగళం

**2800 కి.మీ.లకు చేరిన సందర్భంగా వెంపలో శిలాఫలకం - నర్సాపురం నియోజకవర్గంలో లోకేష్ కు అపూర్వస్వాగతం**







**నర్సాపురం:** జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజల ఆశీస్సులతో అప్రతిహతంగా ముందుకు సాగుతోంది. 206వరోజు యువగళం పాదయాత్ర బేతపూడి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. అనంతరం భీమవరం అసెంబ్లీ నియోజకవర్గంలో విజయవంతంగా పూర్తయిన యువగళం పాదయాత్ర బుధవారం శేరిపాలెం వద్ద నర్సాపురం అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించింది. నర్సాపురం ఇన్ ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ నేతృత్వంలో యువనేత లోకేష్ కు అపూర్వస్వాగతం లభించింది. జోరువానలోనూ అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు వేలాదిగా తరలివచ్చి యువనేతకు ఘనస్వాగతం పలికారు. మహిళలు గుమ్మడికాయలతో దిష్టితీస్తూ హారతులు పడుతూ నీరాజనాలు పలికారు. హోరువర్షంలోనూ ఆగకుండా లోకేష్ పాదయాత్ర కొనసాగించారు. అంతకుముంధు భీమవరం అసెంబ్లీ నియోకవర్గం వెంప గ్రామంలో 2800 కి.మీ.ల మైలురాయి చేరుకున్న సందర్భంగా లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్వారైతులకు మేలు కలిగించేలా జోన్లతో సంబంధం లేకుండా యూనిట్ రూ.1.50 పైసలకే అందిస్తానని హామీ ఇచ్చారు. దీనివల్ల అక్వారంగంపై ఆధారపడిన 18లక్షలమందికి మేలు కలుగుతుందని అన్నారు. దారిపొడవునా వివిధ వర్గాల ప్రజలు యువనేతను కలుసుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. వెంపలో క్షత్రియులతో ముఖాముఖి సమావేశమైన లోకేష్ వారి సమస్యలను తెలుసుకున్నారు. 206వరోజు యువనేత లోకేష్ 17.7 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయత్ర 2818.4 కి.మీ.ల మేర పూర్తయింది.











# లోకేష్, జగన్ శాశ్వతం కాదు...రాష్ట్రమే శాశ్వతం!

**అరాచక విధానాలపై యువత గళం విప్పాలి**
**వారికి మరోమారు అవకాశమిస్తే ప్రజలు బతకలేరు**
**క్షత్రియ కార్పొరేషన్‌కు నిధులిచ్చి ఆదుకుంటాం**
**మొగలిలో మూర్తిరాజు స్మారకభవనం నిర్మిస్తాం**
**క్షత్రియులతో ముఖాముఖిలో యువనేత లోకేష్**



భీమవరం: రాష్ట్రంలో ప్రభుత్వ అరాచక విధానాలపై యువత మాట్లాడాలి, భయపడొద్దు, జగన్, లోకేష్ శాశ్వతం కాదు, ఆంధ్రరాష్ట్రం శాశ్వతం, ఒక్కసారి వెనకబడితే మళ్లీ గాడిలో పెట్టడం కష్టం. ఇప్పుడున్న పరిస్థితుల్లో పెట్టుబడి తేవడం కష్టం. ఒకరిని తీసుకెళ్తే వందమంది వెళ్లాలి, వందమందిని తీసుకెళ్తే వెయ్యిమంది వెళ్లాలి. అప్పుడే ఈ ప్రభుత్వం వెనక్కి తగ్గుతుందని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఈ ముఖ్యమంత్రి వల్ల 30సంవత్సరాలు వెనక్కి వెళ్లాం. ఒకప్పుడు అన్ని పరిశ్రమలు మన రాష్ట్రానికి వచ్చేవి. ఇటీవల ఆక్వాలో వెయ్యికోట్ల పెట్టుబడి తెలంగాణాలో వచ్చింది. బాబుగారి ఉంటే పోరాడి తీసుకువచ్చేవారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఆంధ్రుడిగా బాధపడుతున్నా, తలదించుకుంటున్నా. పత్రికల్లో ఏపి ఎడిషన్స్ తీసుకుంటే దాడులు, కూల్చివేతలు కన్పిస్తున్నాయి. పక్క రాష్ట్రంలో మంత్రి విదేశాలకు వెళ్లి పారిశ్రామిక ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు, దీనివల్ల నష్టపోతున్నది మనబిడ్డలు. డిఫెన్స్ టెక్నాలజీ సంస్థను తెలంగాణాకు తరిమేశారు, వెయ్యికోట్ల పెట్టుబడి వెళ్లిపోయింది.

### ఏపిని సైకో జగన్ బీహార్ చేశారు!

ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు మరే రాష్ట్రంలో లేవు, ఎపిని సైకో జగన్ మరో బీహార్ గా మార్చేశాడు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై కేసులు పెట్టి, జైళ్లకు పంపుతున్నారు. 205రోజులుగా శాంతియుతంగా సాగుతున్న యువగళం పాదయాత్రపై రాళ్లదాడి చేయించింది సైకో ప్రభుత్వం. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై దాడులు చేయిస్తున్నారు, మా వాలంటీర్లను తెల్లవారుజామున దాడిచేసి తీసుకెళ్లారు. పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారు. సమస్యలపై గళమెత్తడానికి యువగళం ఒకవేదిక, అందరిలో చైతన్యం తీసుకురావాలి. సైకో జగన్ ను తాడేపల్లి కొంపలో పెట్టి తాళం వేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది.

### వారికి అవకాశమిస్తే బతికే పరిస్థితి ఉండదు!

విజనరీకి, ప్రిజనరీకి తేడా తెలుసుకోండి. విజనరీ పిల్లలు బాగు పడాలని ఆలోచిస్తాడు. ప్రిజనరీ ఫ్యాక్షనిజం మెంటాలిటీతో ఉంటాడు. చిత్తూరుజిల్లాను నెదగొట్టిన కుటుంబం పెద్దిరెడ్డి కుటుంబం, ఇప్పుడు మిధున్ రెడ్డి గోదావరి జిల్లాలకు వచ్చాడు. వారిని తిప్పికొట్టకపోతే పుంగనూరులో జరిగిన ఘటనలే అన్ని జిల్లాల్లో జరుగుతాయి. వారికి ఛాన్స్ ఇస్తే ఉభయగోదావరిలో బతికే పరిస్థితి ఉండదు. 8నెలల్లో జగనోరా వైరస్ కు మంచి వ్యాక్సిన్ వస్తుంది, ఉభయగోదావరి జిల్లాలకు గతవైభవం తెస్తాం. రౌడీలు, గంజాయి బ్యాచ్ లు, బ్లేడ్ బ్యాచ్ లకు గుణపాఠం చెప్పే బాధ్యత నాది.

### మావాళ్లను కొట్టి మాపైనే కేసులా?

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? నిన్న వైసిపి వాళ్ల రాళ్లదాడిలో ముగ్గురు కానిస్టేబుళ్లు, అరుగురు మా కార్యకర్తలు గాయపడితే నాకు నోటీసులు ఇస్తున్నారు. నేను ఏం పదాలు వాడానో నోటీసులు ఇవ్వమని అడిగాను. ఒక భవనంపై పథకం ప్రకారం సీసాలు కూడా పెట్టుకున్నారు. మహిళలపై కూడా రాళ్లు వేశారు, ఎమ్మెల్యేకి నోటీసు లేదు, వైసిపి నాయకులకు నోటీసులు లేవు. రక్షణ కోసం నిలబడిన వాలంటీర్లను పట్టుకెళ్లారు. నేను కేవలం నిలబడి ఉంటే నాకు నోటీసు ఇచ్చారు. కొందరి వల్ల మొత్తం డిపార్ట్ మెంట్ కే చెడ్డపేరు వస్తోంది. నా ప్రశ్నలకు సిఐ వద్ద సమాధానం లేదు.

### పేదరికానికి కులం, మతం లేవు!

పేదరికానికి కులం, మతం, ప్రాంతం ఉండదు, పేదరికంనుంచి బయటకు తేవడానికి ఉద్దేశించిన కార్పొరేషన్లను కేవలం జగన్ ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చింది, టిడిపి అధికారంలోకి వచ్చాక దామాషా పద్ధతిన క్షత్రియ కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. భీమవరం నియోజకవర్గం వెంప గ్రామంలో క్షత్రియ సామాజికవర్గీయులతో లోకేష్ ముఖాముఖి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబాలను ఆదుకునేవిధంగా నిధులు ఇస్తాం. పేదరికం లేని రాష్ట్రమే మా లక్ష్యం. టిడిపి సైకిల్ కు సంక్షేమం, అభివృద్ధి రెండు చక్రాలు, అది పూర్తిచేస్తాం. నాడు, నేడు ఎప్పుడూ క్షత్రియులకు అండగా నిలబడింది టిడిపి. అధికారంలోకి వచ్చాక మొదటి వందరోజుల్లో నిధులు కేటాయించి పేద క్షత్రియులకు చేయూతనందిస్తాం. భోగాపురం ఎయిర్ పోర్టుకు





అల్లూరి సీతారామరాజు పేరు పెడతాం. అమరావతిలో అల్లూరి మెమోరియల్ ఏర్పాటుచేస్తాం. పార్లమెంటులో కూడా అల్లూరి విగ్రహం ఏర్పాటుకు తెలుగుదేశం కృషిచేస్తుంది. మొగలి గ్రామంలో మూర్తిరాజు విగ్రహం, స్మారక భవనం ఏర్పాటుచేస్తాం.

### క్షత్రియులను అణగదొక్కే యత్నం

తక్కువ జనాభా ఉన్నా అన్నిరంగాల్లో క్షత్రియులు నెం.1గా ఉన్నారు, అన్నిరంగాలను శాసిస్తున్నారు. క్షత్రియులు రాజకీయాల్లో క్రమశిక్షణ, పద్ధతిగా







నిలబడుతున్నారు. మిమ్మలను అణగదొక్కేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఆక్వారంగంలో చాలా కీలకపాత్ర వహిస్తున్నారు, ఈ ప్రభుత్వం వైఖరి వల్ల క్షత్రియులు చాలా నష్టపోయారు. యువగళం పాదయాత్ర ద్వారా మహనీయుల గురించి నేరుగా తెలుసుకునే అవకాశం వచ్చింది. అధికారంలోకి వచ్చాక తగినవిధంగా గౌరవం ఇస్తాం. మూర్తిరాజు గారి గురించి గతంలో విన్నాను, టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే తగిన గౌరవం ఇచ్చే బాధ్యత నాది. మొగలి గ్రామంలో పది ఎకరాలు కేటాయించి దివంగత మూర్తిరాజుగారి విగ్రహం, స్మారక భవనం ఏర్పాటుచేస్తాం.

### అశోక్ గజపతినీ వేధించారు!

ఏనాడు అశోక్ గజపతిరాజు కమర్షియల్ గా ఆలోచించలేదు, నీతి,నిజాయితీగా వ్యవహరించారు. ఎన్నో కీలకమైన పదవులు చేశారు, ఒక్క ఆరోపణ కూడా లేని వ్యక్తిని పనిగట్టుకొని వేధించారు. పుంగనూరులో బాబుగారిపై ఎలా దాడిచేశారో చూశాం, ఏనాడు చట్టాన్ని ఉల్లంఘించని వ్యక్తిపై రాళ్లదాడి చేయించింది. రఘురామకృష్ణంరాజును ఏం చేశారో మీకు తెలుసు, పార్టీ చేసిన తప్పులను ఎండగడుతున్నారని టార్చర్ చేశారు. మొదటి ఆయనను కొట్టారంటే నేను కూడా నమ్మలేదు, హైదరాబాద్ కు సిఐడి వాళ్లను పంపించారు, ఈ ప్రభుత్వం ఎంత కక్షపూరితంగా వ్యవహరిస్తుందో అందరూ ఆలోచించాలి. గతంలో టిడిపిలో కూడా చాలామంది విభేదించారు, మేము ఎప్పుడూ ఎవరినీ కొట్టలేదు.

### మెరుగైన పాలసీలతో అభివృద్ధి చేస్తాం

సమర్థతకు మారుపేరైన చంద్రబాబు నేతృత్వంలో మెరుగైన పాలసీ తీసుకవచ్చి, చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తాం. కరెంటు ఛార్జీలను పద్ధతి ప్రకారం తగ్గిస్తాం, 24గంటలు కరెంటు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. గతంలో ఇప్పటి ప్రభుత్వంలో మాదిరిగా కుంటిసాకులతో కరెంటు సరఫరా నిలిపివేయలేదు. టిడిపి అధికారంలోకి వచ్చాక అభివృద్ధి చేసి చూపిస్తాం, ఎటువంటి డౌట్ అవసరం లేదు. అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం. పట్టణాలకు మించి పల్లెటూళ్లను అభివృద్ధి చేస్తాం.

### క్షత్రియ ప్రతినిధులు మాట్లాడుతూ...

క్షత్రియుల్లో కూడా వ్యవసాయంపై ఆధారపడి జీవించే వారు ఉన్నారు, మాలో కూడా పేదలు ఉన్నారు, కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి ఆదుకోవాలి. గతంలో క్షత్రియ సంక్షేమ నిధి ఏర్పాటుచేసి బడ్జెట్ లో రూ.50కోట్లు కేటాయించారు. ఈ ప్రభుత్వం వచ్చాక కార్పొరేషన ఏర్పాటుచేసి ఏ ఒక్క క్షత్రియుడికి సహాయం చేయలేదు. క్షత్రియులను సామాజికంగా, అర్థికంగా దెబ్బతీసేలా ప్రభుత్వ విధానాలు ఉన్నాయి. చింతలపాటి వరప్రసాద మూర్తిరాజు తన 1800 ఎకరాలను విద్యాసంస్థలకు దానంచేశారు, మరణానంతరం తగిన గౌరవం ప్రభుత్వాలనుంచి రాలేదు. టిడిపి వచ్చాక రాష్ట్రప్రభుత్వం తరపున స్మారక భవనం ఏర్పాటుచేయాలి. ఆక్వాకల్చర్ రాకముందుకు వెంపలో 5రైస్ మిల్లులు ఉన్నాయి, ఇప్పుడు అవన్నీ మూతపడ్డాయి. ఆక్వాకు సంబంధించిన స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ లేవు. ఇక్కడ యువత ఇతర ప్రాంతాలకు వలసవెళ్లి ఉద్యోగాలు చేసుకుంటున్నారు. చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేందుకు రాయితీలు ప్రోత్సాహం కల్పించండి.

# ఎస్సీ కార్పొరేషన్ నిధులు అందడం లేదు : లోకేష్‌ను కలిసిన నక్కావారిపాలెం దళితులు

నర్సాపురం నియోజకవర్గం నక్కావారిపాలెం దళితులు యువనేత లోకేష్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నక్కావారిపాలెం 10వవార్డులో సుమారు 100 దళిత కుటుంబాలు నివాసముంటు న్నాము. మా కాలనీలో డ్రైనేజి సదుపాయం లేదు. మా కాలనీలో ఇళ్ల మధ్యగుండా 11 కె.వి విద్యుత్ వైర్లు వెళ్లడంవల్ల తరచూ ప్రమాదాలు జరుగుతు న్నాయి. మొగల్తూరు నుంచి వెంప, భీమవరం వెళ్లే రహదారి భారీ గోతులతో చెరువును తలపిస్తోంది. ఈ రోడ్డునుండి శేరేపాలెం, నక్కావారిపాలెం, పడమటిపాలెం, గొల్లగూడెం, మొగల్తూరు వరకు సుమారు 500మంది స్కూలు పిల్లలు సైకిళ్లపై వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక గతంలో ఎస్సీలకు అమలుచేసిన అంబేద్కర్ విదేశీవిద్య, ఎస్సీ కార్పొరేషన్ నిధులు, చంద్రన్న బీమా, పెళ్లికానుక వంటి 27పథకాలను రద్దుచేశారు. మీరు అధికారంలోకి వచ్చాక మాకు న్యాయం చేయండి.

**వైసీపీ రద్దు చేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలు పునరుద్ధరిస్తాం : నారా లోకేష్**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎస్సీల సంక్షేమాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఎస్సీలకు మాత్రమే ఖర్చుచేయాల్సిన రూ.28,147 కోట్ల సబ్ ప్లాన్ నిధులను దారిమళ్లించిన దళితద్రోహి జగన్ రెడ్డి. ఎస్సీల సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలను వైసిపి ప్రభుత్వం రద్దుచేసింది. తమ హక్కులకోసం ప్రశ్నించిన డాక్టర్ సుధాకర్, అచ్చెన్న వంటివారిని నిర్దాక్షిణ్యంగా పొట్టనబెట్టుకున్నారు. తప్పుడు కేసులు బనాయించి దళితుల గొంతునొక్కాలని చూస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక దళితులపై పెట్టిన తప్పుడు కేసులన్నీ ఎత్తేస్తాం. వైసిపి ప్రభుత్వం రద్దుచేసిన 27 ఎస్సీ సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం. నక్కావారిపాలెం ఎస్సీ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి కుళాయిలు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. మొగల్తూరునుంచి వెంప, భీమవరం వెళ్లే రహదారిని పునర్నిర్మిస్తాం.





# యువనేత లోకేష్‌ను కలిసిన కాపు సామాజికవర్గీయులు

నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరు స్టార్ట్ పాయింట్ వద్ద కాపు సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కాపు కార్పొరేషన్ కు నిధులు కేటాయించి, ఔత్సాహికులైన కాపు యువతకు సబ్సిడీ రుణాలు అందించాలి. చదువు పూర్తిచేసిన కాపు యువకులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. కాపులకు 5శాతం రిజర్వేషన్ అమలయ్యేలా చర్యలు చేపట్టాలి. లేసు అల్లికలు, ఇతర వృత్తుల్లో ఉన్న కాపు మహిళలకు ఆర్థికసాయం అందించాలి. పనికి ఆహారపథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి. గ్రామంలోని వెలిదివారివీధి, ముక్కువారివీధి, వర్ధమానవారి వీధిలో డ్రైనేజి సమస్య అధికంగా ఉంది. వర్షం వచ్చినపుడు హైస్కూలు గ్రౌండ్ ముంపునకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు, మెరకవేసి విద్యార్థులకు సౌలభ్యంగా మార్చాలి. స్థానికంగా అధ్వాన్నంగా తయారైన రోడ్లకు మర్మతులు చేపట్టాలి. దర్భరేవు ఉప్పుటేరును పసలదీవి-మొగల్తూరు వరకు పూడితీయించి, వ్యవసాయానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాలి.

**కాపులపై జగన్ కక్ష గట్టారు...**

జగన్ అధికారంలోకి వచ్చాక కాపులపై కక్షగట్టినట్లు వ్యవహరిస్తున్నాడు. కాపు కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేసి, యువతకు తీరని ద్రోహం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కాపులకు అన్నివిధాలా సహాయ,సహకారాలు అందించాం. కాపు కార్పొరేషన్ ద్వారా టీడీపీ హయాంలో రూ.3,100 కోట్లు ఖర్చు చేశాం. టిడిపి అధికారంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్ ను బలోపేతం చేసి నిరుద్యోగ యువత, మహిళల స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు అందజేస్తాం. విదేశీ విద్య పథకాన్ని పునరుద్ధరించి కాపు విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి సహాయం అందిస్తాం. రిజర్వేషన్ల విషయంలో కాపుల సామాజికన్యాయానికి కట్టుబడి ఉన్నాం. మొగల్తూరులోని రోడ్లు, డ్రైనేజి, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. దర్భరేవు ఉప్పుటేరు డ్రెయిన్ పూడిక తీయించి వ్యవసాయానికి ఉపయోగపడేలా చేస్తాం. హైస్కూలు గ్రౌండ్ ను విద్యార్థులకు ప్రయోజనకరంగా తీర్చిదిద్దుతాం.



# నారా లోకేష్‌ను కలిసిన మొగల్తూరు వాసులు

నర్సాపురం నియోజకవర్గం మొగల్తూరు గాంధీవిగ్రహం వద్ద స్థానిక ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. కోనాయికోడు డ్రెయిన్ పూర్తిగా పూడిపోయింది, పూడిక తీయించి మరమ్మతులు చేయించాలి. కన్నాయిగూడెం, నత్రవపాలెం, ప్రాంతంలో లోకల్ డ్రెయిన్లు ఏర్పాటు చేయాలి. మొగల్తూరు, రామన్నపాలెంలో రోడ్లు దెబ్బతిన్నాయి. తీరప్రాంతాలైన ముత్యాలపల్లి, వారతిప్ప పంచాయతీల్లో మంచినీటి సౌకర్యం లేదు. రైతులకు వ్యవసాయానికి సాగునీటి ఎద్దడి ఎక్కువగా ఉంది. కొత్తకాలయతిప్ప గ్రామంలో ఉప్పుటేరుపై వంతెన నిర్మాణం చేపట్టాలి. మొగల్తూరు, మోరి, పేరుపాలెం వంతెన నిర్మించాలి. ఇల్లు లేని పేదలకు పేదలకు స్థలాలిచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. మా గ్రామంలో కరెంట్ సరిగా ఉండటం లేదు, బిల్లులు అధికంగా వస్తున్నాయి. మత్స్యకారులు, గీతకార్మికులు, నాయీ బ్రాహ్మణ, వడ్రంగి, కుమ్మరులకు వృత్తిపరమైన సహాయం చేయాలి. ఇసుక అందుబాటులో లేకపోవడంతో పనులు దొరక్క భవననిర్మాణ కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. ఇసుక విధానాన్ని సరళతరం చేయాలి. మొగల్తూరులో డంపింగ్ యార్డ్ లేక ఇబ్బంది పడుతున్నాం, 10 ఎకరాలస్థలం కేటాయించాలి. డీ - నమూనా కలిగిన భూముల రిజిస్ట్రేషన్ వ్యవస్థను కాలపరిమితి పరిధిని తగ్గించి, రిజిస్ట్రేషన్‌కు అనుమతించి పూర్తి హక్కులు కల్పించాలి. కాళీపట్నం జమిందారు భూములు 7,500 ఎకరాలకు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. గ్రామంలోని సుమారు 500 కుటుంబాలవారు భూములు రిజిస్ట్రేషన్లు లేక ఇబ్బంది పడుతున్నాం. మీ ప్రభుత్వం వచ్చాక రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించాలి.

**ముఖ్యమంత్రి జగన్ కు దోపిడీపై తప్ప ప్రజా సమస్యలపై శ్రద్ధ లేదు : నారా లోకేష్**

ముఖ్యమంత్రి జగన్, ఆయన సామంతరాజులకు దోపిడీపై తప్ప ప్రజాసమస్యలపై శ్రద్ధలేదు. గ్రామపంచాయితీలకు కేంద్రం విడుదల చేసిన 14,15 ఫైనాన్స్ కమిషన్ నిధులు రూ.9వేలకోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. జగన్మోహన్ రెడ్డి నిర్వాకం కారణంగా పంచాయితీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడానికి కూడా నిధుల్లేని దుస్థితి నెలకొంది. టిడిపి అధికారంలోకి వచ్చాక అవసరమైన చోట్ల డ్రైన్లు, రోడ్ల నిర్మాణాన్ని యుద్ధప్రాతిపదికన చేపడతాం. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి చేతివృత్తుల వారికి సహకారం అందిస్తాం. మొగల్తూరులో డంపింగ్ యార్డుకు స్థలం కేటాయించి చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతాం. డి-నమూనా పట్టాలు, జమీందారు భూముల విషయమై నిబంధనలను లోబడి స్థానిక ప్రజలకు అనుకూలమైన నిర్ణయం తీసుకుంటాం. ఇల్లులేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం. ఇసుక పాలసీని సరళతరంచేసి నిర్మాణరంగ కార్మికులకు పనులు కల్పిస్తాం. పల్లెలు, పట్టణాలు తేడా లేకుండా నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటాం.



**చంద్రయాన్ అనుభూతి కల్పించిన జలగన్నకు హేట్సాఫ్!!**

సడన్‌గా చూసి దీనిని చెరువు అనుకుంటున్నారు కదా... మీ మీద ఒట్టు ఇది నిజంగా రోడ్డే... ఒకవేళ మీరు నమ్మకపోతే తప్పులో కాలేసినట్లే... మొగల్తూరు సమీపంలోని పడమటివారిపాలెం వద్ద ప్రధాన రహదారి ఇది. రాష్ట్రంలో జలగన్న గుంతల పథకానికి ఇదో మచ్చుతునక మాత్రమే. 2800 కి.మీ.ల సుదీర్ఘ పాదయాత్రలో ఇంత దారుణమైన రోడ్లను నేను ఎక్కడా చూడలేదు. గోదావరి జిల్లాలంటే పచ్చటి ప్రకృతిసోయగాలు మాత్రమే తెలిసిన నాకు ఈరోజు చంద్రయాన్ - 3 విడుదల చేసిన చిత్రాలు గుర్తొచ్చాయి. రూపాయి ఖర్చులేకుండా చంద్రుడి మీదుకు వెళ్లిన అనుభూతి పొందాలంటే మీరు కూడా ఇక్కడకు రావొచ్చు. ఎవరేమనుకున్నా నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు అంటూ విదేశాల్లో విహార యాత్ర చేస్తున్న జలగన్నకు హేట్సాఫ్...!

# టింబర్ డిపోను సందర్శించిన యువనేత

యువగళం పాదయాత్ర సందర్భంగా మొగల్తూరు సెంటర్ లోని ఓ టింబర్ డిపోను యువనేత లోకేష్ సందర్శించారు. వ్యాపారం ఎలా ఉందంటూ టింబర్ డిపో యజమానిని ఆరాతీశారు. ఈ సందర్భంగా డిపో యజమాని రుషికృష్ణ మాట్లాడుతూ... ప్రస్తుతం నా వద్ద 10మంది కార్మికులు పనిచేస్తున్నారు. వర్కర్లకు నెలకు రూ.1.30లక్షల వరకు జీతాలుగా చెల్లించాల్సి వస్తోంది. గతంతో పోలిస్తే కరెంటు బిల్లు భారీగా పెరిగింది, ముడిసరుకు రేట్లు కూడా పెరగడంతో వ్యాపారం గిట్టుబాటు కావడం లేదు. సబ్సిడీపై యంత్రపరికరాల కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు అందించలేదు. ప్రస్తుతం కుటుంబ ఖర్చులకు సరిపడా కూడా ఆదాయం రావడం లేదు. విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గిస్తే వెసలుబాటుగా ఉంటుంది.

**రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేరు: నారా లోకేష్**

రాష్ట్రంలో 51నెలల సైకోపాలనలో ఏ ఒక్క వర్గం సంతోషంగా లేదు. నాలుగేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు పెరగడంతో అన్నిరంగాలు దెబ్బతిన్నాయి. విద్యుత్ రేట్లు భారీగా పెంచడంతోపాటు పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటిస్తున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చాక విద్యుత్ ఛార్జీలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటాం. కుటీర పరిశ్రమదారులకు ప్రోత్సాహకాలు అందజేసి ఆదుకుంటాం. నిత్యావసర వస్తువుల ధరలను కూడా అందుబాటులోకి తెచ్చి సామాన్యుడికి ఉపశమనం కలిగిస్తాం.

# పక్కా పథకం ప్రకారమే యువగళంపై దాడి: లోకేష్





(మొదటి పేజీ తరువాయి...)

లండన్‌కి స్పెషల్ ఫ్లైట్‌లో వెళ్లాడు. లక్ష రూపాయల చెప్పులు వేసుకుంటున్నాడు. వెయ్యి రూపాయలు విలువ చేసే వాటర్ బాటిల్‌ని తాగుతున్నాడు. పెత్తందారు ఎవరు? జగన్‌ను నేను ఏం కించపరిచానో అయనే చెప్పాలి. శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్న నాకు నోటీసులు ఎలా ఇస్తారు? వైసీపీ కార్యకర్తలను గొడవకు ప్రేరేపించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు నోటీసులివ్వండి. ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ భూక బ్జాలపై ఆధారాలతోనే వ్యాఖ్యలు చేశాం. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు కాల్చాలి, చెప్పుతో కొట్టాలి, బంగాళాఖాతంలో కలపాలని అని అన్నారు. కోడికత్తితో వాళ్లే పొడుచుకుని మేము పొడిపించామని చెప్పారు, కానీ కోడికత్తి అందించింది బొత్స సత్యనారాయణ బంధువే. వైసీపీ నాయకలు కల్పిత చిత్రాలతో పేదలకు, పెత్తందారులకు మధ్య యుద్ధమంటూ మా అధినేత ఫోటోలు ఫ్లెక్సీలు వేశారు, నేను హు కిల్డ్ బాబాయ్ ప్లకార్డు పట్టుకుంటే నేరమైందా అని లోకేష్ ప్రశ్నించారు.

## ముందే సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదు!

మేము లా అండ్ ఆర్డర్‌కు ఎక్కడా భంగం కలిగించలేదు. చిత్తూరు, అనంతపురం, కడప, నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, పల్నాడు ప్రాంతాల్లో పాదయాత్ర చేశాను. ఎక్కడా ఎటువంటి గొడవలు జరగలేదు. నిన్న భీమవరంలో జరిగింది. 4వ తేదీననే గొడవ జరగబోతోందని మీకు చెప్పాం. టీవీలో ట్రోలింగ్స్ కూడా వచ్చాయి. మా దగ్గర ఆధారాలు ఉన్నాయి. నేను శాంతియుతంగా నడుచుకుంటూ వస్తుంటే వారు కర్రలు తెచ్చి దాడులకు తెగబడ్డారు. ఫోటోలు కూడా ఉన్నాయి. వైసీపీ కార్యకర్తలు అలజడులు సృష్టిస్తుంటే పోలీసులు భద్రత కల్పిస్తున్నారు. అసాంఘిక శక్తులకు ఎందుకు భద్రత కల్పిస్తున్నారో డీజీపీ, సజ్జల విజ్ఞతకే వదిలేస్తున్నాను. వైసీపీవారు సోడా బాటిల్ విసిరినట్లుగా మా వద్ద రుజువులు ఉన్నాయి. మా జోలికొస్తే ఊరుకునేది లేదు. అర్ధరాత్రిళ్లు కూడా ప్రజలు సమస్యలు చెప్పుకోవడానికి రోడ్లపైకి వస్తున్నారు. వారిని కలవకుండా ఎలా వెళ్లమంటారు? 2019 వరకు నాపై ఒక్క కేసు కూడా లేదు. చట్టాన్ని ఉల్లంఘించాలనే ఆలోచన నాకు లేదు. వైసీపీ నాయకులు మా జోలికొస్తే మేం ఏం చేయాలో మీరే చెప్పండి. వైకాపా వారిని టీడీపీవారి జోలికి రావద్దని పోలీసులు చెప్పాలని లోకేష్ కోరారు.

## దాడులకు పాల్పడుతున్నది వైసీపీ వాళ్లే!

శాసనసభ సాక్షిగా నేను జగన్ తల్లిని ఎప్పుడూ అవమానించలేదు. ఏ జిల్లాలో జరగని గొడవలు ఈ జిల్లాలో ఎందుకు జరుగుతున్నాయో ప్రజలు కూడా ఆలోచించాల్సిన అవసరముంది. ఈ ప్రభుత్వం పోలీసులను బలిపశువులను చేస్తోంది. పోలీసులను అడ్డం పెట్టుకొని వైకాపా నాయకులతో మాపై దాడులు చేయిస్తోంది. ఇందులో పోలీసులకు కూడా గాయాలయ్యాయ. రాళ్లు వేసింది వైసీపీవారే. మాజీ ఎమ్మెల్యే రామరాజుకి పక్కటెముక విరిగింది. వాలంటీర్లకు ఎంతమందికి దెబ్బలు తగిలాయో మీరే చూడాలి. మా మీద మేమే రాళ్లు వేసుకుంటామా? మా చేతుల్లో ఒక్క రాయి లేదు. పోలీసులపై దాడి చేయాలంటే ఎక్కడో చేసి ఉండొచ్చు. ఈ జిల్లాలోనే దాడి ఎందుకు చేస్తాం? పోలీసులు ఆలోచించాల్సిన అవసరముందని లోకేష్ హితవు పలికారు.

## మిధున్ రెడ్డికి ఇక్కడ ఏం పని?

ముఖ్యమంత్రిని కించపర్చేలా నేను ఏం పదాలు వాడానో చెప్పండి. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డికి ఇక్కడ ఏం పని? పుంగనూరు పంచాయతీని ఇక్కడికి తీసుకొస్తున్నాడు. అతడ్ని కట్టడి చేయండి. పవన్ కల్యాణ్ వారాహిలో ఇక్కడికి వచ్చినప్పుడు కూడా ఆయనపై దాడి జరిగింది. ఇప్పుడు నేను వస్తే నాపైనా జరిగింది. మేం గొడవలు చేయడానికి రాలేదని డీఎస్పీకి చెప్పాను. వైసీపీ కార్యకర్త తన బైక్ తెచ్చి మా లైవ్ బైక్ ముందర పెట్టాడు. అలాంటప్పుడు మేం ఏం చేయాలి? మేం ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు. టీడీపీ వాలంటీర్లను అదుపులోకి తీసుకుని ఎక్కడెక్కడో తిప్పుతున్నారు. వారిని అరెస్టు చూపారో లేదో తెలియదు. వారిని వైకాపా వాళ్ల ఫ్యాక్టరీకి తరలిస్తున్నారు. మీరు రాజ్యాంగం తెలుసుకుని చట్టాన్ని ఇరు పార్టీలవారికి సమానంగా అమలు చేయండి. చట్టాలు ఒకరి చుట్టాలుగా మారొద్దు. కొందరు పోలీసులు చేస్తున్న పనుల వల్ల రాష్ట్రానికి, డిపార్టుమెంటుకు చెడ్డపేరు వస్తోంది. జగన్ 3,600 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఒక్క దాడి జరగలేదు, ఇలా కార్యకర్తలను మేం ఇబ్బంది పెట్టలేదు. చట్టాలను అందరికీ సమానంగా అమలు చేయాలని లోకేష్ కోరారు.

# యువగళం వాలంటీర్ల అరెస్ట్ అప్రజాస్వామికం: అచ్చెన్నాయుడు

**జగన్ రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైంది, లండన్ పర్యటనలో సైతం సీఎం కి యువగళమే గుర్తొస్తోందని చురకలు**



అమరావతి (చైతన్యరథం): యువగళం శిబిరంపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టి వాలంటీర్లను అరెస్ట్ చేయడం జగన్ రెడ్డి సైకోతత్వానికి అద్దం పడుతోందని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు విమర్శించారు. జగన్ తీరు అప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకమని బుధవారం ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు మండిపడ్డారు. జగన్‌రెడ్డికి కౌంట్‌డౌన్ మొదలైంది. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న విశేషమైన స్పందనను చూసి అక్రమ కేసులతో ఆటంకాలు సృష్టించడం వైసీపీ దిగజార్పుడు తనానికి నిదర్శనం. దమన కాండతో యువగళాన్ని అడ్డుకోలేరు. లండన్ పర్యటనలో ఉన్నప్పటికీ జగన్ రెడ్డికి యువగళమే గుర్తుస్తోంది. యువగళం పాదయాత్రపై దాడి చేసిన వైసీపీ శ్రేణులను వదిలి.. టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెట్టడం అప్రజాస్వామికం. వైసీపీ నేతలు నరరూప రాక్షసుల్లా వ్యవహరిస్తున్నారు. కొందరు పోలీసు అధికారులు వైసీపీ నేతలకు సహకరిస్తూ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చలా మారారు. రాజ్యాంగం కల్పించిన హక్కులకు విఘాతం కల్పిస్తున్న పోలీసులపై ప్రైవేట్ కేసులు వేస్తాం. రాజ్యహింసను ప్రేరేపిస్తూ అమాయకులపై అక్రమ కేసులు పెడుతూ ప్రజల కోసం పని చేసే టీడీపీ శ్రేణులపై జగన్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు స్వస్తి పలికే రోజు త్వరలోనే ఉందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

# అయ్యన్నకు హైకోర్టులో ఊరట

**అర్నేష్ కుమార్ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని పోలీసులను న్యాయస్థానం ఆదేశం**

అమరావతి (చైతన్యరథం): టీడీపీ నేత, మాజీమంత్రి అయ్యన్నపాత్రుడికి హైకోర్టులో ఊరట లభించింది. అత్కూరు పీఎస్ లో నమోదైన కేసులో.. అర్నేష్ కుమార్ మార్గదర్గర్శకాలను తప్పకుండా పాటించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. గన్నవరం నియోజకవర్గంలో ఆత్కూర్ పోలీస్ స్టేషన్లో ఆయనపై నమోదైన కేసును కొట్టివేయాలని.. అయ్యన్నపాత్రుడు గతంలో హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సీఎం జగన్ తో పాటు ఇతర నేతలపై.. అయ్యన్న అనుచిత వ్యాఖ్యలు చేశారని.. వైసీపీ ఎమ్మెల్యే పేర్ని నాని అత్కూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అయ్యన్నపాత్రుడు వేసిన పిటీషన్ పై హైకోర్టు విచారణ చేపట్టింది. అయ్యన్న తరఫున న్యాయవాది వీవీ సతీష్ వాదనలను వినిపించారు. పోలీసులు నమోదు చేసిన పలు సెక్షన్లు పిటిషనర్ కు వర్తించవని కోర్టుకు వివరించారు. రాజకీయ కక్షతోనే కేసు పెట్టారని న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. ఉన్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై అలాంటి పదప్రయోగం చేయవచ్చా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. అర్నేష్ కుమార్ కేసులో సుప్రీంకోర్టు మార్గదర్శక సూత్రాలను పాటించాలని ఆదేశించింది.

# యువగళం ప్రజాగళంగా మారడంతో ఓర్వలేక దాడులు

**- ప్రశాంత పశ్చిమగోదావరిలో వైసీపీ సైకోలు పులివెందుల ఫ్యాక్షనిజాన్ని సృష్టిస్తున్నారు**

**- జగన్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ టీడీపీ నేతలు**



భీమవరం (చైతన్యరథం): యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ప్రజాగళంగా మారడాన్ని జగన్మోహన్ రెడ్డి, వైసీపీ సైకోలు ఓర్చుకోలేక దాడులు చేస్తున్నారని టీడీపీ నేతలు విమర్శించారు. యువగళం పాదయాత్రపై భీమవరంలో మంగళవారం రాత్రి వైసీపీ మూకలు రాళ్ల దాడి చేసి బీభత్సం సృష్టించిన నేపధ్యంలో బుధవారం ఉదయం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా, బేతపూడి గ్రామం యువగళం క్యాంపుసైటు వద్ద గోదావరిజిల్లాల టీడీపీ నేతలు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి, మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు, విలేకరులతో మాట్లాడారు.

## ఇది గోదావరి జిల్లాల ప్రశాంతతపై జరిగిన దాడి: నిమ్మల

ప్రశాంతమైన పశ్చిమగోదావరి జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా పులివెందుల ఫ్యాక్షనిజాన్ని వైసీపీ సైకోలు సృష్టిస్తున్నారు. భీమవరంలో పాదయాత్రపై జరిగిన దాడి గోదావరి జిల్లాల ప్రశాంతతపై చేసిన దాడి. లోకేష్ కు పోలీసులు ఇచ్చిన మార్గంలోనే పాదయాత్ర చేస్తుంటే అక్కడని వైసీపీ సైకోలను పోలీసులు ఎందుకు అనుమతించారు? సీఎం సభలు, సమావేశాలకు టీడీపీ జెండాలతో మేం వెళితే పోలీసులు ఊరుకుంటారా? పాదయాత్ర మధ్యలోకి వైసీపీ జెండాలతో వచ్చి లోకేష్ కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుంటే పోలీసులు ఎందుకు అనుమతించారు? లోకేష్ పై వైసీపీ కార్యకర్తలు రాడ్లు, సీసాలు, కర్రలతో దాడికి దిగితే పోలీసులు ఎందుకు నిరోధించలేదు? ముఖ్యమంత్రి సభలు, పర్యటనలు ఉంటే టీడీపీ వాళ్లను హౌస్ అరెస్టులు, 30యాక్టు అంటూ నిర్బంధించే పోలీసులు నిన్న జరిగిన ఘటనకు ఏం సమాధానం చెబుతారు? వైసీపీ అరాచకవాదులు అలజడి సృష్టించబోతున్నారని ఎస్పీ, డీఎస్పీలకు మేం సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదు. స్థానిక దళితులు ఇద్దరు, ముగ్గుర్ని అడ్డుపెట్టుకుని భీమవరానికి చెందిన బ్లేడ్ బ్యాచ్ లోకేష్ పై దాడికి యత్నించారు. భవనాల మీద నుండి సీసాలు, డ్రింక్ సీసాలను ముందుగా పెట్టుకుని మారణహోమం సృష్టించేందుకు యత్నించారు. పోలీసుల కనుసన్నల్లోనే ముందస్తు ప్రణాళికతోనే పాదయాత్రపై దాడికి వైసీపీ గూండాలు రెచ్చిపోయారు. జగన్ పాదయాత్ర చేసిన సమయంలో మేం ఇలాగే చేసి ఉంటే ముఖ్యమంత్రి అయ్యేవాడా? ఆత్మపరిశీలన చేసుకోవాలి. లోకేష్ పై దాడికి యత్నించిన వారిని ప్రతిఘటించిన వలంటీర్లను అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టు చేసిన వారిని ప్రైవేటు స్థలాలకు తీసుకెళ్లడం దుర్మార్గం. అనేక కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటాయో రాష్ట్రంలో శాంతిభద్రతలు అలాగే ఉన్నాయి. సర్వే సంస్థలు వైసీపీ ఓటమి తప్పదని ఇచ్చిన రిపోర్టులపై ఆందోళనతోనే జగన్ ఇలాంటి దాడులు చేపిస్తున్నారని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.

## పోలీసుల నిర్లక్ష్యం వల్లే దాడి: తోట సీతారామలక్ష్మి

గొడవలు జరిగే అవకాశం ఉందని పోలీసు ఉన్నతాధికారులకు ముందస్తుగా చెప్పినా పట్టించుకోలేదు. పోలీసుల నిర్లక్ష్యం, ఏకపక్ష వైఖరితోనే పాదయాత్రపై వైసీపీ మూకల దాడి చేశారు. వైసీపీ మూకల దాడిలో గాయపడిన వారు ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉండగా ఈ ప్రాంతంలో పాదయాత్ర చేస్తే మేం సహకరించి ముందుకు పంపాం. జగన్మోహన్ రెడ్డి ఆలోచించినట్లు మేం ఆలోచిస్తే ఒక్క అడుగు కూడా వేసేవాడు కాదు. పాదయాత్రపై దాడి, వలంటీర్ల అక్రమ అరెస్టును మేం తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ ఎంపీ, భీమవరం టీడీపీ ఇన్‌చార్జి తోట సీతారామలక్ష్మి అన్నారు.

## వైసీపీ గూండాలను సీఐ శ్రీను దగ్గరుండి ప్రోత్సహించారు: జవహర్

పోలీసుల అత్యుత్సాహం వల్ల యువగళం పాదయాత్రపై దాడి జరిగింది. శ్రీను అనే సీఐ వైసీపీ గూండాలను దగ్గరుండి ప్రోత్సహించారు. నిన్న జరిగిన దాడిలో దళితులు ఎవరూ లేరు. ఒకరిద్దరు దళితులను అడ్డుపెట్టి, దళితవాడ వద్ద వైసీపీ గూండాలు దాడి చేశారు. దళితులు ఎవరూ టీడీపీకి వ్యతిరేకంగా లేరు. వైసీపీ నాయకులు మమ్మల్ని అడ్డుకోలేక ఇలా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందిపెడుతున్నారని మాజీ మంత్రి కొత్తపల్లి శామ్యూల్ జవహర్ విమర్శించారు.

## బాధితులపైనే కేసులా: మంతెన రామరాజు

భీమవరం ప్రాంతంలో పాదయాత్రలో వైసీపీ వాళ్లు అల్లర్లు సృష్టించబోతున్నారని పోలీసులకు 24గంటల ముందే సమాచారం ఇచ్చాం. వైసీపీ సైకోల దాడిలో శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులకు గాయాలయ్యాయి. దాడికి యత్నించిన వారిని వదిలేసి, బాధితులను, ప్రతిఘటించిన వారిని అర్ధరాత్రి అరెస్టు చేసి రోడ్లపై తిప్పుతున్నారు. అరెస్టు చేసిన వారిని ప్రైవేటు స్థలాలకు తీసుకెళ్లి దాచి ఏం చేస్తున్నారో పోలీసులు సమాధానం చెప్పాలి. వాలంటీర్లు ఫోన్లు చేసి పోలీసులు కొడుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాదయాత్రలో పాల్గొన్న నాయకులపై కేసులు పెట్టడం అప్రజాస్వామికం. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలి, లేకుంటే పోలీస్ స్టేషన్లను ముట్టడిస్తామని మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు హెచ్చరించారు.

చైతన్యరథం

# యువగళం పాదయాత్ర చూసి ప్రభుత్వంలో ఈర్ష్య

- ప్రజా స్పందన చూసి వైసీపీ తట్టుకోలేకపోతోంది
- కాబట్టే ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతోంది
- భయపడి పాదయాత్ర ఆపేది లేదు... పోలీసులు రక్షణ కల్పించాల్సిందే
- డీజీపీకి ఫిర్యాదు చేసిన టీడీపీ నేతలు



డీజీపీ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నేతలు వర్ల రామయ్య, బొండా ఉమామహేశ్వరరావు, నక్కా ఆనంద్ బాబు, పంచుమర్తి అనురాధ, కోవెలమూడి రవీంద్ర

అమరావతి (చైతన్యరథం): యువగళం పాదయాత్ర చూసి ప్రభుత్వంలో ఈర్ష్య పుట్టిందని, భయంతో కుట్రలకు పాల్పడుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. భీమవరం యువగళం పాదయాత్రలో వైసీపీ మూకల దాడిని ఖండిచిన పార్టీ ముఖ్యనేతలు బుధవారం రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర పోలీస్ వ్యవస్థ రోజురోజుకీ నవ్వులపాలు అవుతోందని, ఎందుకిలా అవుతోందని డీజీపీ ఏమైనా ఆలోచిస్తున్నారా? ఫిర్యాదుదారులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే భయపడుతున్నారని తమకు న్యాయం జరుగుతుందా.. లేక పోలీసులు అధికారపార్టీ వారితో కుమ్మక్కై తమపైనే కేసులు పెడతారా అన్న భయంతో ఉన్నారని అన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగిన యువగళం పాదయాత్ర లో భీమవరంలోనే సమస్యలు ఎందుకు వచ్చాయో పోలీసులే చెప్పాలన్నారు. లోకేశ్‌ను చూడాలని, అతనికి మద్దతు తెలపాలని పాదయాత్రకు జనం తండోపతండాలుగా వస్తున్నారని, దాంతో ఈ ప్రభుత్వానికి కన్నుకుట్టిందన్నారు.

### పాదయాత్ర అడ్డుకోవాలనుకుంటున్న ప్రభుత్వ కుట్రలు సాగవు: వర్ల రామయ్య

"ఈ ప్రభుత్వం పాదయాత్రపై ఈర్ష్యపడింది..భయప డింది. యువగళం పాదయాత్రలో కట్టిన వైసీపీ ఫ్లెక్సీలు తొలగించండన్న టీడీపీ కార్యకర్తలు, వాలంటీర్లపై హత్యాయత్నం కేసులు పెడతారా? యువగళం పాదయాత్రకు సంబంధించి పోలీసులు అనుమతించిన రూట్ లో వైసీపీ వారు ఫ్లెక్సీలు ఎలా కడతారు? వైసీపీ ఫ్లెక్సీలను పోలీసులు ఎలా అనుమ తిస్తారు? అక్కడ కట్టే ఫ్లెక్సీలు తీసేయాలని మావాళ్లు అంటే, వాళ్లపై రాళ్లేశారు. టీడీపీ వాళ్లకు, యువగళం వాలంటీర్లకు రాళ్లు తగిలి గాయాలైతే తిరిగి వారిపైనే సెక్షన్ 307 కింద కేసులు పెడతారా? తెల్లవారుజామున దాడిచేసి 50 మంది వాలంటీర్లను బలవంతంగా తీసుకెళతారా? ఏం కేసని అలా తీసుకెళ్లారు? టెర్రరిస్ట్ కేసా.. మర్డర్ కేసా? ఫ్లెక్సీల వద్ద ఘర్షణ జరిగి రెండు రాళ్లేస్తే, దానికే హత్యాయ త్నం కేసులు పెడతారా? భీమవరంలో జరిగిన ఘటను తెలుగుదేశం పార్టీ తీవ్రం గా ఖండిస్తోంది. " అని వర్ల రామయ్య మండిపడ్డారు.

### వినతిపత్రంలో మేం పేర్కొన్న విషయాలు...

1. పాదయాత్ర సజావుగా జరిగేలా చూడాలి.
2. తప్పుడు కేసులు పెట్టకుండా చూడాలి.
3. అధికారపార్టీ రెచ్చగొట్టేలా ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలు పెట్టకుండా చూడాలి.
4. పాదయాత్రలో ఎలాంటి విద్రోహశక్తులు ప్రవేశించకుండా కట్టడిచేయాలి.
5. అధికారపార్టీ వారు బయటకు వస్తే వారిని ముందుగానే హౌస్ అరెస్టులు చేయాలి.
6. యువగళం పాదయాత్ర ప్రారంభం నుంచి లేని ఇబ్బందులు, సమస్యలు పశ్చిమ గోదావరి జిల్లాలోనే ఎందుకొస్తున్నాయో అలోచించి తగిన చర్యలు తీసుకోవాలి.
7. మా వాళ్లపై రాళ్లదాడిచేసిన వారిని వదిలేసి, మా వాళ్లపై తప్పుడు కేసులు పెట్టి, యువగళం వాలంటీర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులపై చర్య లు తీసుకోవాలి. " అని డీజీపీని కోరినట్టు రామయ్య తెలిపారు.

### లోకేశ్ వేస్తున్న ప్రతి అడుగు ప్రభుత్వాన్ని అథ: పాతాళానికి తొక్కేస్తుంది : అశోక్ బాబు

"లోకేశ్ వేస్తున్న ప్రతి అడుగు ఈ ప్రభుత్వాన్ని అథ:పాతాళానికి తొక్కేస్తుంది. పాదయాత్ర సాగకుండా చేయాలన్న ప్రభుత్వకుట్రలు సాగవు. యువగళం పాదయాత్రలో జరిగిన..జరుగుతున్న పరిణామాలను గమనించి తగిన చర్యలు తీసుకోవాలని డీజీపీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని భావించి మేం మెయిల్ పెట్టాం. టీడీపీ మెయిల్ పై డీజీపీ కార్యాలయం స్పందించలేదు. మేం ఈరోజు డీజీ కార్యాలయానికి వెళ్లాలనుకుంటే ముట్టడించడానికి వస్తున్నామని పోలీసులు వారికి వారే అనుకొని టీడీపీనేతల్ని గృహనిర్బంధంలో ఉంచారు. వందలాది పోలీ సుల్ని కాపలా పెట్టి ప్రజలకు ఇబ్బంది కలగించారు. నేడు మేం ఇచ్చిన వినతి పత్రం డీజీపీ కార్యాలయంలో ఎవరూ తీసుకోలేదు. మంగళగిరి డీఎస్పీ తీసుకు న్నారు. ఓడిపోతున్నామని, ప్రజలు ఛీ కొడుతున్నారని తెలిసే ఈ ప్రభుత్వం ఇలా చేస్తోంది. అరాచకపాలనకు స్వస్తి పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. టీడీపీ కార్యకర్తలు, వాలంటీర్ల తరుపున కోర్టులో వాదించడానికి న్యాయవాదుల్ని నియమించాం. అడ్డగోలుగా వ్యవహరిస్తున్న పోలీసులపై భవిష్యత్‌లో కచ్చితంగా చట్టపరమైన చర్యలు ఉంటాయి." అని హెచ్చరించారు.

### యువగళం పాదయాత్రపై రాయి పడితే... తాడేపల్లి ప్యాలెస్‌పై రాళ్లు పడతాయి : బొండా ఉమామహేశ్వరరావు (టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు)

"యువగళం పాదయాత్రతో భవిష్యత్‌లో తమ అడ్రస్ గల్లంతు అవుతుందని జగన్‌రెడ్డి, వైసీపీ భయపడుతున్నాయి. 200 రోజుల నుంచి ఎలాంటి అవాంతరం లేకుండా సాగుతున్న పాదయాత్ర పశ్చిమగోదావరి జిల్లాలో ప్రవేశించాకే ఎందుకు అలజడులు, దాడులకు కేంద్రంగా మారింది. ఉంగుటూరుతో గంజాయి బ్యాచ్‌తో పాదయాత్రను అడ్డుకున్నారు. పక్కటూళ్ల నుంచి కిరాయి రౌడీలను దిం పి, టీడీపీ కార్యకర్తలు, నేతలపై దాడికి యత్నించారు. భీమవరంలో జరిగిన ఘట నలు సహా, పాదయాత్రలో ఎదురవుతున్న అడ్డంకులను డీజీపీ దృష్టికి తీసుకెళ్లి, తగిన రక్షణ కల్పించాలని కోరడానికి మా పార్టీ అనేకసార్లు ప్రయత్నించింది. కానీ డీజీపీ కార్యాలయం నుంచి స్పందనలేదు. లండన్ వెళ్లినా జగన్ యువగళం పాదయాత్ర మానిటరింగ్ చేస్తూ, అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాడు. వినతిపత్రం ఇవ్వడానికి మేం అరుగురు నాయకులం వెళితే, మమ్మల్ని అడ్డుకోవ డానికి వందలాది పోలీసుల్ని వర్షంలో నిలబెట్టారు. పోలీసుల వైఖరి ఎంత మాత్రం సరైంది కాదు. రాబోయే రోజుల్లో యువగళం పాదయాత్ర అడ్డుకోవడానికి ప్రయ త్నిస్తే, చాలా తీవ్రమైన ప్రతి చర్య ఉంటుంది. యువగళంపై రాయి పడితే తాడేపల్లి ప్యాలెస్‌పై రాళ్లు పడతాయి. లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించాలని పోలీసుల్ని కోరుతున్నాం. అదికూడా చేయలేకపోతే అంతకంటే అసమర్థత ఉండదు. ముందు చెప్పినట్టుగానే లోకేశ్ పాదయాత్ర 4వేల కిలోమీటర్లు జరిగి తీరుతుంది. యువగళం పాదయాత్రలో ఏంజరిగినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. పాదయాత్రను సజావుగా జరిపించకపోతే భవిష్యత్‌లో డీజీపీ న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోక తప్పదు. నియంత పాలనకు సహకరిస్తున్న పోలీసుల్ని వదిలిపెట్టేది లేదు. మా సహనాన్ని అసమర్థతగా భావిస్తే చర్యకు ప్రతిచర్య ఉంటుంది." అని బొండా ఉమా హెచ్చరించారు.

### 500 మందిని తీసుకెళితే, 5 వేలమంది వస్తారు : నక్కా ఆనంద్ బాబు (టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి)

"లోకేశ్ పాదయాత్రను అడ్డుకోవడానికి జగన్ రెడ్డి ఏంచేసినా మా నాయకుడు భరించాడు. సాగనిస్తే పాదయాత్ర చేస్తా..లేకుంటే దండయాత్ర చేస్తానన్నాడు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఒకవైపు పోలీసుల్ని, మరోవైపు పనికిమాలిన వాళ్లను పెట్టి గొడవలు సృష్టించడం మగతనం కాదు. వైసీపీకార్యకర్తలు, కిరాయి వ్యక్తులు పాదయాత్రలో అలజడి సృష్టించేందుకు సిద్ధంగా ఉన్నారని, మా పార్టీ నేతలు నాలుగు గంటలముందే పోలీసులకు చెప్పారు. పోలీసులు స్పందించలేదు . దాంతో వైసీపీవాళ్లు చేయాల్సిందంతా చేశారు. వైసీపీవాళ్లు పార్టీ జెండాలతో యువగళం యాత్రలోకి వచ్చింది అన్ని వార్తా ఛానళ్లలో స్పష్టంగా కనపడింది. లోకేశ్‌ను అడ్డుకోవడం కుదరడంలేదని తెలిసి, యువగళం పాదయాత్రకు రక్షణ గా నిలుస్తున్న వాలంటీర్లపై కన్నువేశారు. అర్థరాత్రి భయానక వాతావరణం సృష్టించి, 50 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఎంతమందిని కోర్టు లో ప్రవేశపెడతారో తెలియదు. ముందు గొడవ సృష్టించి, కర్రలు రాళ్లతో దాడి చేసి న వారిపై సెక్షన్ 324 కింద కేసులు పెట్టి, దెబ్బలుతిన్న మా కార్యకర్తలపై 307 కేసులు పెడతారా? పోలీసులకు సిగ్గుందా? పుంగనూరు మాదిరే గోదావరి జిల్లా ల్లో యువగళం యాత్రను అడ్డుకోవాలని కుట్రలు పన్నుతున్నారు. పాదయాత్ర వాలంటీర్లను నిర్బంధిస్తే, పాదయాత్ర ఆగిపోతుంది అనుకుంటున్నారేమో. అది జరగదు. మీరు 500మందిని అరెస్ట్ చేస్తే, రేపు 5 వేల మంది వస్తారు. వైసీపీకి కిరాయికి మనుషులు వస్తే, మాకు స్వచ్ఛందంగా వస్తారు. టీడీపీ కార్యకర్తలు ఏ త్యాగానికైనా సిద్ధంగా ఉంటారు. జగన్ పని అయిపోయింది. అందుకే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతున్నాడు. కొందరు పోలీసులు అత్యుత్సాహంతో అధికార పార్టీకి పనిచేస్తున్నందుకు ఇంతకు ఇంత అనుభవిస్తారు." అని నక్కా ఆనందబాబు తెలిపారు.

### నాడు జగన్ పాదయాత్రకు చంద్రబాబు ప్రభుత్వం భద్రత కల్పించింది: పంచుమర్తి అనురాధ (టీడీపీ ఎమ్మెల్సీ)

"జగన్ రెడ్డి ఆనాడు తనపై ఉన్న క్రిమినల్ కేసుల్ని తప్పించుకోవడానికి, కోర్టుకు వెళ్లకుండా ఉండేందుకు పాదయాత్ర చేశాడు. ప్రజాస్వామ్యాన్ని నమ్మని వ్యక్తి ఆనాడు తనస్వార్థంకోసం పాదయాత్ర చేస్తే, నేడు లోకేశ్ బడుగుబలహీన వర్గాలు, రాష్ట్రంకోసం, దగాపడిన ప్రజలకోసం పాదయాత్ర చేస్తున్నారు. ఈ విషయం ప్రపంచం మొత్తం తెలుసు. జగన్ రెడ్డిపై లెక్కకుమిక్కిలి ఐపీసీ సెక్షన్లపై కేసులు నమోదైతే, ఆనాడు చంద్రబాబు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించి జగన్ పాద యాత్రకు తగిన భద్రత కల్పించారు. ప్రతిపక్షనేతగా ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చారు. ఈవిషయాలు పోలీసులకు గుర్తులేవా? పోలీస్ శాఖ ఫ్లెక్సీలకు కాపలా కాస్తోంది గానీ, యువగళం పాదయాత్ర రక్షణకోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదు? అని పంచుమర్తి అనురాధ ప్రశ్నించారు.

### పాదయాత్ర ఆగదు : కోవెలమూడి రవీంద్ర

యువగళం వాలంటీర్లలో పోలియో సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వారు ఉన్నారు. వారిలో 90 శాతం మంది బడుగు, బలహీన వర్గాల వారే. జగన్ రెడ్డిలాగా వారికి మేం జీతాలు ఇవ్వడంలేదు. స్వచ్ఛందంగా రాష్ట్రంకోసం వారు పనిచేస్తున్నారు. అలాంటి వారిని భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం తప్పుదు నిర్దయమని పోలీసులు తెలుసుకుంటే మంచిది. ఏది ఏమైనా పాదయాత్ర ఆగదు. పోలీసులు వారి గౌరవం కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తే మంచిది. ' అని హితవు పలికారు.

## దండా నాగేంద్ర కుమార్‌కు బెయిల్

- ఆదేశాలు జారీ చేసిన సత్తెనపల్లి కోర్టు

సత్తెనపల్లి (చైతన్యరథం): ఇటీవల పోలీసులు అరెస్టు చేసిన దండా నాగేంద్ర కుమార్‌కు సత్తెనపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలపై ఎన్జీటీలో ఫిర్యాదు చేసిన నాగేంద్రకుమార్‌పై అమరావతి పోలీసులు తెలంగాణ నుంచి అక్రమంగా మద్యం తెచ్చి విక్రయిస్తు న్నారని కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అయితే, నాగేంద్రను ఆదివారం అర్ధరాత్రి తర్వాత రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి ఎదుట పోలీసులు హాజరుపర్చగా, రిమాండ్ రిపోర్టు సరిగా లేదని జడ్జి తిరస్కరించారు. దీంతో అతన్ని అచ్చంపేట పోలీసు స్టేషన్ కు తరలించి మరోసారి రిమాండ్ రిపోర్టు తయారు చేసి సోమవారం ఉదయం జడ్జి ఎదుట హాజరు పర్చారు. రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఇన్‌ఛార్జ్ న్యాయమూర్తి ఎ.తౌషిద్ హుస్సేన్ కేసు వివరాలు, రిమాండ్ రిపోర్టును పరిశీలించి నాగేంద్రకుమారు 12 రోజుల రిమాండ్ విధించా రు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నాగేంద్రకుమార్ ఎన్జీటీలో ఫిర్యాదు చేశారని కక్షసాధింపు చర్యలకు దిగారని ఆయన తరపు న్యాయవాదులు పూజల వెంకటకోటయ్య, కొల్లా వెంకటేశ్వర రావులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. నాగేంద్ర తరపు న్యాయవాది దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై విచారణ జరిపిన సత్తెనపల్లి కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.

## టీటీడీ ట్రస్ట్ బోర్డు సభ్యుల నియామకంపై హైకోర్టులో విచారణ



అమరావతి (చైతన్యరథం): నేర చరిత్ర ఉన్న వ్యక్తులను తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్లుగా నియమించటంపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఎండోమెంట్ చట్టాలను వ్యతిరేకంగా నేరచరిత్ర ఉన్న వ్యక్తులు శరత్ చంద్రారెడ్డి, డాక్టర్ కేతన్ దేశాయ్, సామినేని ఉదయభాను నియామకం చెల్లదంటూ విజయవాడకు చెందిన మాజీ రైల్వే ఉద్యోగి చింతా వెంకటేశ్వర్లు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న శరత్ చంద్రారెడ్డి, ఎమ్మెల్యే ఉదయభాను, డాక్టర్ కేతన్‌పై తీవ్రమైన నేరారూపణలు ఉన్నాయని తెలిపారు. పరమ పవిత్ర తిరుపతి దేవస్థానంలో ఇలాంటి నేరచరిత్ర ఉన్నవారు ఉండటం భక్తుల మనోభావాలకు తీవ్ర విఘాతం కలిగించే విధంగా ఉన్నాయంటూ పిటిషనర్ పేర్కొన్నారు. తాత్కాలిక బెయిల్‌పై కొనసాగుతున్న నిందితుడిని తిరుమల తిరుపతి దేవస్థానంలో రాజకీయ ప్రయోజనాలతో ఎన్నిక చేయటం చట్ట విరుద్ధమని పిటిషన్లో తెలిపారు. ఈ ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని జస్టిస్ ఆకుల శేష సాయి, జస్టిస్ రఘునందన్ రావు ధర్మాసనం విచారించింది. పిటిషనర్ తరుపున ప్రముఖ న్యాయవాది జడ శ్రవణ్ కుమార్ వాదనలు వినిపించారు. ప్రతివాదులుగా ఉన్న దేవాదయ శాఖ కమిషనర్, తిరుపతి తిరుమల తిరుపతి దేవస్థానం ఎగ్జిక్యూటివ్ అఫీసర్‌ను ధర్మాసనం వివరణ కోరింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను హైకోర్టు ఈ నెల 13కి వాయిదా వేసింది.

# ఫాసిస్టు పడగ నీడలో యువగళం పాదయాత్ర?

ప్రశాంతంగా జరుగుతున్నతెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్రలో వైసీపీ కార్యకర్తలు [illegible]

[illegible]

# జగన్ రెడ్డి వెన్నులో యువగళం వణుకు

- యువగళం వాలంటీర్ల అక్రమ అరెస్టు దుర్మార్గం
- రాళ్లు, రాడ్లతో వైసీపీ మూక పన్నుంటే పోలీసులేం చేస్తున్నారు
- యువగళం వాలంటీర్ల అరెస్టులపై టీడీ సెల్ ఆగ్రహం

విజయవాడ (చైతన్యరథం) : యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూడలేక జగన్ రెడ్డి దాడులకు పురమాయిస్తున్నారు. [illegible]



# రాజన్నదొర అవినీతిని నిరూపించడానికి మేం సిద్ధం : ధారు నాయక్

- ఉపముఖ్యమంత్రి [illegible] గిరిజన [illegible] ఎందుకు నిర్వహించలేదు?
- గిరిజన గురుకులాల సమస్యలపై దృష్టి పెట్టలేని ఉపముఖ్యమంత్రి ఉంటే ఎంత... ఊడితే ఎంత?



అమరావతి (చైతన్యరథం) : ఉపముఖ్యమంత్రి రాజన్నదొర మంత్రి పదవి చేపట్టి [illegible]

[illegible]

చైతన్యరథం

# ఆ ఐటీ నోటీసులకు ఎలాంటి విలువా లేదు: బొండా ఉమ

- జగన్ రెడ్డి ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి తప్పుడు నోటీసులిప్పించినంత మాత్రాన చంద్రబాబు తప్పుచేసినట్లు కాదు
- అవినీతి సామ్రాట్ జగన్ రెడ్డి చరిత్ర దేశమంతా తెలుసు
- సాక్షి మీడియా విషప్రచారం, వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తే చంద్రబాబు అవినీతిపరులైపోరు
- 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఏ మచ్చా, ఎలాంటి అవినీతి మరక లేని ఏకైక నాయకుడు దేశంలో చంద్రబాబు ఒక్కరే

అమరావతి (చైతన్యరథం): అవినీతి పునాదులపై ఆవిర్భవించిన వైసీపీ, జగన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు.. వారికి అంటిన అవినీతి మకిలిని ఎదుటివారికి అంటించేందుకు తాపత్రయపడుతున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు విమర్శించారు. చంద్రబాబుకి వచ్చిన ఐటీ నోటీసులకు ఎలాంటి విలువా లేదన్నారు. 2019 ఎన్నికలకు ముందు ప్రజల్ని మాయమాటలు, అబద్ధాలతో వంచించి అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి అండ్ కో, అదే పద్ధతిని మరలా అమలుచేస్తూ, లేనివి ఉన్నట్టు సృష్టిస్తూ, అవినీతి మీడియా సాయంతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సాక్షి పత్రిక.. ఛానెల్లో టీడీపీ, చంద్రబాబుపై విషప్రచారం చేయిస్తూ, జగన్ రెడ్డి, ఆయన పార్టీవారు శునకానందం పొందుతున్నారన్నారు. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎలాంటి అవినీతి మచ్చ, మరక లేని ఏకైక నాయకుడు భారతదేశంలో చంద్రబాబు నాయుడు ఒక్కడే. సీబీఐ, ఈడీ, ఐటీ వంటి ఏ విభాగం కేసులు అయినా ఆయనపై ఉన్నాయా అని పనికి మాలిన సాక్షి మీడియాను, జగన్ రెడ్డిని అడుగుతున్నామన్నారు.

### అవినీతి సామ్రాట్ జగన్ రెడ్డి చరిత్ర దేశమంతా తెలుసు

జగన్ రెడ్డి, ఆయన ప్రభుత్వ అవినీతిని, దోపిడీని ప్రశ్నిస్తున్నారన్న అక్కసుతోనే పద్మ విభూషణ్ వంటి పురస్కారాలు పొందిన గౌరవనీయులపై కూడా దుష్ప్రచారం చేస్తున్నారు. అవినీతి కేసుల్లో జైలుకెళ్లి, రూ.43వేల కోట్ల ఆస్తులు ఈడీ జప్తులో ఉన్న జగన్ రెడ్డి చరిత్ర ప్రజలు ఇంకా మర్చిపోలేదు. అవినీతి సామ్రాట్ పేరుతో బీబీసీ మీడియా ప్రసారం చేసిన జగన్ రెడ్డి చరిత్ర, అవినీతి లీలలు దేశమంతా తెలుసు. తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని వేలకోట్ల ప్రజల సొమ్ము కొట్టేసిన జగన్ రెడ్డి ఘనతలు, కుంభకోణాలు దేశం ఎప్పటికీ మర్చిపోదు. వాన్ పిక్, లేపాక్షి భూముల కుంభకోణంలో ఎంతమంది ఐ.ఏ.ఎస్ అధికారుల్ని జగన్ జైళ్లపాలు చేశారో అందరికీ తెలుసు. ఈ నాటికీ తనపై ఉన్న అవినీతి కేసుల నుంచి రక్షించాలని జగన్ రెడ్డి కేంద్ర పెద్దల కాళ్లపై పడి బతిమాలుకుంటున్నది నిజం కాదా? ఇవేవీ అవినీతి నుంచి పుట్టిన సాక్షి మీడియాకు .. ప్రజల సొమ్ము దోచేస్తున్న వైసీపీ నేతలకు కనిపించవా అని బొండా ఉమ ప్రశ్నించారు.

### తప్పుడు నోటీసులిప్పించినంత మాత్రాన చంద్రబాబు తప్పుచేసినట్టు కాదు

చంద్రబాబుకి ఐటీ విభాగం ఇచ్చిన నోటీసుల్లో ఏముందని విషప్రచారం చేస్తున్నారో జగన్ రెడ్డి, ఆయన అవినీతి మీడియా సమాధానం



చెప్పాలి. ఏమీలేని దానిపై ఏదో నోటీసు ఇస్తే, దానిపై జగన్ రెడ్డి, ఆయన నీలిమీడియా పనిగట్టుకొని విషప్రచారం చేయడం ఏమిటి? అక్రమాలు జరిగాయని నిర్ధారించనప్పుడు కావాలనే దుష్ప్రచారం చేయడం ఏమిటి? జగన్ రెడ్డి లాబీయింగ్ చేసి ఐటీ నోటీసులిప్పించినంత మాత్రానో, అవినీతి మీడియాలో విషప్రచారం చేసినంత మాత్రానో చంద్రబాబు తప్పు చేసినట్టు కాదు. ఐటీ విభాగం ఇచ్చిన నోటీసులపై చంద్రబాబు ఇప్పటికే జవాబు ఇచ్చారు. వ్యవహారం మొత్తం సమసిపోయినా జగన్ రెడ్డి మనసు మాత్రం కుదుట పడటంలేదు.. సాక్షి మీడియా విషప్రచారం ఆగడంలేదు. గతంలో ఇలా దుష్ప్రచారం చేసే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. చంద్రబాబు 6లక్షల కోట్లు కొట్టేశాడని, తప్పుడు రాతలతో పుస్తకాలు ముద్రించిన జగన్, అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి అవినీతి కూడా నిరూపించలేక చతికిలపడ్డారు. నాలుగున్నరేళ్లుగా అధికారంలో ఉన్న జగన్ రెడ్డి, ఆయన ప్రభుత్వం టీడీపీ హయాంలో రూపాయి అవినీతి జరిగిందని నిరూపించగలిగాయా? పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని దుష్ప్రచారం చేసిన సన్నాసులు, వారికి వంతపాడిన దోపిడీదారులు నాలుగేళ్లుగా ఏం పీకారు? అమరావతిని నాశనం చేయడానికి ఇన్ సైడర్ ట్రేడింగ్ పేరుతో దుష్ప్రచారం చేస్తే న్యాయస్థానాలు చెప్పుతో కొట్టినట్టు జగన్ రెడ్డి, ఆయన పార్టీ వారికి సమాధానం చెప్పాయి. అయినా కుక్కతోక వంకర అన్నట్టు వీళ్ల బుద్ధులు మారలేదు. జగన్ రెడ్డిని ప్రసన్నం చేసుకోవడానికే చంద్రబాబుకి వచ్చిన ఐటీ నోటీసులపై వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు పనిగట్టుకొని మరీ దుష్ప్రచారం చేస్తున్నారని బొండా ఉమ మండిపడ్డారు.

### ఎక్కడా ఎలాంటి తప్పు జరగలేదని ఐటీ అధికారులు చెప్పారు

స్కిల్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్‌లో ఎక్కడా మచ్చుకైనా లేని అవినీతిని పట్టుకొని ఉన్నదని నమ్మించే ప్రయత్నాలు చేస్తున్న జగన్ రెడ్డి, ఆయన నీలిమీడియాను ఇదివరకే టీడీపీ నిలదీసింది. ఆధారాలతో సహా ప్రజలముందు జగన్ నాయన విషమీడియా దుష్ప్రచారాన్ని ఎండగడితే అప్పుడు తోకముడిచారు. చంద్రబాబు వద్ద పీఎస్ గా పని చేసిన శ్రీనివాస్ ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు జరిపితే, దానికి సంబంధించిన అపెన్‌మెంట్ ఆర్డర్ ను కూడా అప్పుడే బయటపెట్టడంతో, ఎక్కడా ఎలాంటి తప్పు జరగలేదని ఐటీ అధికారులే చెప్పారు. ముగిసిపోయిన కథను పట్టుకొని జగన్ రెడ్డి ముక్కిమూలుగుతూ ఏదో ఉందని నమ్మించే ప్రయత్నాలు మాత్రం ఆపడంలేదని బొండా ఉమ విమర్శించారు.

చంద్రబాబు అవినీతి చేశాడని జగన్ లాంటి అవినీతిపరులు, దోపిడీదారులు చెప్పడం చూసి ప్రజలు నవ్వుతున్నారు. జగన్ రెడ్డి లాంటి అవినీతిపరుల ఆటకట్టించాలనే చంద్రబాబు పెద్దనోట్లు రద్దుచేయాలని కేంద్రానికి ఎన్నోసార్లు సిఫార్సు చేశారు. జగన్ రెడ్డిలాగా చంద్రబాబు ఏనాడూ తప్పుడు పనులు చేయడమో... ప్రజల సొమ్ము కొట్టేసి జైలుకెళ్లడమో చేయలేదు. తనపై వస్తున్న ఆరోపణలు, ప్రజల్లో నానాటికీ తనపై కలుగుతున్న వ్యతిరేకత, ద్వేషాల నుంచి వారి దృష్టి మళ్లించి, తన పబ్బం గడుపుకోవడానికే జగన్ రెడ్డి సొంత అవినీతి మీడియాలో చంద్రబాబుకి ఐటీ నోటీసులంటూ విషప్రచారం చేయిస్తున్నారు. కావాలనే ఢిల్లీ స్థాయిలో లాబీయింగ్ చేసి జగన్ రెడ్డే, టీడీపీ అధినేతకు తప్పుడు నోటీసులు ఇప్పించారని బొండా ఆరోపించారు.

### తప్పుడు ఆరోపణలు చేయడం..
### ఆధారాలు చూపమంటే తోక ముడవడం జగన్ కు అలవాటే

చంద్రబాబుపై తప్పుడు ఆరోపణలు చేయడం... ఆధారాలు చూపమంటే తోక ముడవడం జగన్ రెడ్డి కుటుంబానికి అలవాటే. గతంలో రాజశేఖర్ రెడ్డి కూడా ఇలానే తప్పుడు ఆరోపణలు చేసి, హౌస్ కమిటీలు వేశారు. చివరకు చంద్రబాబు అవినీతికి పాల్పడినట్టు అవగింజంత కూడా తేల్చలేకపోయారు. జగన్ తల్లి విజయమ్మ కూడా చంద్రబాబు అవినీతి చేశాడని కోర్టులో వేసిన పిటిషన్లు వెనక్కు తీసుకుంది. అదీ చంద్రబాబు నాయుడి వ్యక్తిత్వం. నిప్పులాంటి చంద్రబాబు తప్పుచేశారని చెప్పడం... విషప్రచారం చేయడం తప్ప.. ఆధారాలతో నిరూపించడం జగన్ రెడ్డి కాదు కదా... ఎవరి వల్లా కాదు. అవినీతి సొమ్ముతో మీడియాసంస్థలు స్థాపించి, అదే సొమ్ముతో వైసీపీ పెట్టి, చంద్రబాబుపై విషప్రచారం చేయడం తప్ప జగన్ రెడ్డి సాధించిందేమీ లేదని బొండా ఉమ అన్నారు.

### చంద్రబాబు, టీడీపీపై దుష్ప్రచారం తప్ప సాక్షి మీడియాకు మరోపనిలేదు

అవినీతి మీడియా సాక్షికి జగన్ రెడ్డి అవినీతి, దోపిడీ, ఆయనపై ఉన్న కేసులు, వాటినుంచి బయటపడటానికి ఢిల్లీ పెద్దలతో చేస్తున్న లాబీయింగ్‌లు కనిపించవు.. వాటిపై ప్రజలకు వాస్తవాలు చెప్పే దమ్ము, ధైర్యం కూడా అవినీతి మీడియాకు లేదు. 24 గంటలూ చంద్రబాబుపై, టీడీపీపై దుష్ప్రచారం చేయడం తప్ప సాక్షి మీడియాకు, జగన్ రెడ్డికి, అతని పార్టీకి మరో పని లేకుండా పోయింది. అధికారమిచ్చిన ప్రజల కష్టాలు.. వారి సమస్యలపై స్పందించే ధైర్యం సాక్షి మీడియాకు లేదు. సాక్షికి వత్తాసుగా, జగన్ రెడ్డికి వంతపాడుతూ నీలి మీడియా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మరు. మచ్చలేని నాయకుడైన చంద్ర బాబుపై, ఆయన వ్యక్తిత్వంపై బురద జల్లాలనుకోవడం ఆకాశంపై ఉమ్మేయడమే అవుతుందనే వాస్తవాన్ని వైసీపీ నేతలు, సాక్షి మీడియా తెలుసుకుంటే మంచిది. నిజం నిలకడ మీద తెలుస్తుంది అనే సత్యం చంద్రబాబు విషయంలో ఎప్పటికీ రుజువు అవుతూనే ఉంటుందని బొండా ఉమా స్పష్టంచేశారు.

---

# గురువులను పూచికపుల్లలతో సమానంగా తీసి పడేస్తారా?

- గూగుల్‌కు కంటెంట్ ను అందించేది కూడా ఒక గురువే
- మంత్రి ఆదిమూలపు సురేష్ వ్యాఖ్యలపై మండిపడ్డ గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం (చైతన్యరథం): గురువుల కన్నా గూగుల్ మిన్న అంటూ మంత్రి ఆదిమూలపు సురేష్ చేసిన వ్యాఖ్యలపై టీడీపీ మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. "గూగుల్ మిన్న... గురువులు సున్నా... ఇదేమి సన్మానం మంత్రి గారు. గురుపూజోత్సవం రోజున గురువును పూచికపుల్లతో సమానంగా తీసి పడేశారు. ఈ ప్రపంచంలో ఉపాధ్యాయునికి ఏది ప్రత్యామ్నాయం కాదన్న సంగతి తెలుసుకోండి.. గూగుల్‌కు కంటెంట్‌ను అందించేది కూడా ఒక గురువు అనే సంగతి గమనించండి మంత్రి గారు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందిన ప్రపంచ దేశాల్లో ఎక్కడ కూడా గూగుల్ చదువులు లేవు... గురువులే చదువులు చెబుతున్నారనే సంగతి గుర్తించండి.

గూగుల్ కంటెంట్ మాత్రమే ఇస్తుంది. విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించి వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్ది ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో గురువుల



పాత్ర ఎంతో విలువైందని గమనించండి. గూగుల్ సీఈఓ "సుందర్ పిచై" కూడా తన గురువుల నుండి జ్ఞానాన్ని సంపాదించినవాడే. గురువు అంటే సమసమాజ స్థాపనలో ప్రధాన పాత్ర పోషించాల్సిన వారు. రేపటి సమాజం ఎలా ఉంటుందో నేడు గురువులను బట్టే ఉంటుంది.

నేటి సమాజం సహజంగా నిన్నటి గురువుల సృష్టే. అలాంటి గురువును మీరు గురుపూజోత్సవం సభలో అగౌరవ పరుస్తూ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ గంటా శ్రీనివాసరావు ట్వీట్ చేశారు.

---

# పోలీసుల నిర్లక్ష్యంతోనే యువగళంపై దాడి

- పాదయాత్ర దారిలో రెండు గంటల ముందే వైసీపీ కార్యకర్తలు హల్‌చల్ చేస్తుంటే చోద్యం చూశారు
- జగన్ అభిమానిని అని సీఐ శ్రీను చెప్పుకోవటం సిగ్గు చేటు
- టికెట్ రాదన్న భయంతో గ్రంధి శ్రీనివాస్.. గూండా శ్రీనివాస్‌గా మారాడు
- టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ళ నరేంద్ర విమర్శ



అమరావతి (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో లోకేష్ యువగళం పాదయాత్రపై వైసీపీ కార్యకర్తల దాడికి పోలీసుల వైఫల్యమే కారణమని టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర ఏ మార్గం గుండా వస్తుందనే వివరాలు పోలీసులకు ముందే సమాచారం ఇస్తున్నాం.. భీమవరంలో పోలీసులు అనుమతి ఇచ్చిన మార్గంలోనే లోకేష్ పాదయాత్రగా వెళ్ళారు. గునుపూడిలో జరిగిన వైసీపీ కార్యకర్తల దాడి పోలీసుల నిర్లక్ష్యంతోనే జరిగింది. లోకేష్ వస్తున్నారన్న సమాచారంతో తాడేరు వద్ద వైసీపీ కార్యకర్తలు రెండు గంటల ముందు నుండే భయానక వాతావరణం సృష్టించారు. వైసీపీ మూకలను పోలీసులు ఎందుకు నిలువరించలేదు? సీఐ శ్రీను.. వైసీపీ కార్యకర్తలకు రక్షణగా ఉండటంతో పాటు.. ఏ విధంగా దాడికి రావాలో సలహాలు ఇచ్చారు. నేను జగన్ అభిమానిని అంటూ సీఐ సవాల్ చేయడం పోలీస్ వ్యవస్థకే సిగ్గుచేటు. ఘటన జరుగుతున్న ప్రదేశంలోనే ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఆయన అనుచరులు ఉండి విధ్వంసానికి ప్రోత్సహించారు.

వైసీపీ సైకోలు విసిరిన రాళ్ల నుండి లోకేష్ కు తృటిలో ప్రమాదం తప్పింది. మాజీ ఎమ్మెల్యే శివరామరాజుకు ఛాతీపై గాయమైంది. గతంలో అదే ప్రదేశంలో పవన్ కళ్యాణ్ ను కూడా అడ్డుకోవాలని చూసి.. గొడవ సృష్టించారు. ఎమ్మెల్యే టికెట్ రాదన్న భయంతో జగన్ దగ్గర మార్కులు కొట్టేయడానికి గ్రంధి శ్రీనివాస్.. గూండా శ్రీనివాస్ గా మారాడు. వాలంటీర్లకు దెబ్బలు తగిలాయి.. మీడియా మిత్రులకు గాయాలయ్యాయి.. అయినా వాలంటీర్లనే అరెస్ట్ చేశారు. అరెస్ట్ చేసిన వాలంటీర్లను రాత్రి నుండి స్టేషన్ కు తీసుకెళ్లకుండా రోడ్లపై తిప్పుతూ వైసీపీ నేతలకు చెందిన రహస్య ప్రాంతాలకు తరలించడం ఏంటి? వాలంటీర్లను తక్షణమే విడుదల చేయాలి. వైసీపీ తాటాకు చప్పుళ్లకు భయపడం.. ధీటుగా సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నాం. చౌకబారు పనులు ఇప్పటికైనా మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని బుధవారం ఒక ప్రకటనలో ధూళిపాళ్ల హెచ్చరించారు.

# అంధకారంలో ఆంధ్రప్రదేశ్


మన్నవ సుబ్బారావు

కరెంట్ ఛార్జీలు బాదుడే బాదుడు.. అన్నొస్తున్నాడని చెప్పండి.. గత ఎన్నికల సమయంలో జగన్ రెడ్డి పెట్టిన గావుకేకలు... ఇది విని ప్రజలు నిజమేనని నమ్మారు. ఇప్పుడు షాకులు మీద షాకులు ఇస్తుంటేగాని నిజస్వరూపం తెలిసింది. ప్రభుత్వంలో ముందస్తు ప్రణాళిక లేకపోవడం, ముఖ్యమంత్రి అవగాహనలేమి తోడవడంతో గత నాలుగేళ్ల నుంచి విద్యుత్ కష్టాలు ప్రారంభం అయ్యాయి. రాష్ట్రంలో అప్రకటిత విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం, చలికాలంలోనే పవర్ హాలిడేలు ప్రకటిస్తే.. వేసవిలో కరెంట్ కష్టాలు ఏవిధంగా ఉంటాయో ఊహించవచ్చు. ఒకవైపు కరోనా, మరోవైపు ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో పారిశ్రామికరంగం నష్టాల ఊబిలో కూరుకుపోయింది. దీనికితోడు ఎగుమతులు లేకపోవడంతో భారీ పరిశ్రమలు మరింత సంక్షోభంలో పడ్డాయి. ఇప్పుడు పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటిస్తున్నారు. తాత్కాలింగా పవర్ హాలిడేలపై వెనక్కి తగ్గినా ముందుంది ముసళ్ల పండగ. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పవర్ హాలిడేలు ప్రకటించడం ఆనవాయితీగా మారింది. గతేదాది కూడా పరిశ్రమలకు పవర్ హాలిడేలు ప్రకటించారు. దీనిప్రభావం ఉద్యోగ, ఉపాధి రంగాలపైనా పడింది. పవర్ హాలిడేలు, మౌలిక సదుపాయాల లేమితో కొత్త పరిశ్రమలు రాకపోగా.. ఉన్న పరిశ్రమలు కూడా తరలిపోతున్నాయి.

రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను నాశనం చేయడం వల్లే కరెంటు కష్టాలు ఎదురవుతున్నాయి. పక్క రాష్ట్రాలకు విద్యుత్ అమ్మే పరిస్థితి నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేసే స్థాయికి దిగజార్చారు. సింగరేణి నుంచి సకాలంలో బొగ్గు కొనుగోలు చేసి ఉంటే టన్ను రూ.6,500 దొరికేది. ముడుపుల కోసం ఆస్ట్రేలియా నుంచి అదాని దిగుమతి చేసుకున్న బొగ్గును రూ.19,500 పెట్టి కొనుగోలు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో 22.5 మిలియన్ యూనిట్ల లోటులో ఉన్న రాష్ట్రాన్ని 2018 నాటికి 19 వేల మెగా వాట్లకు పెంచి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చారు. ఇతర రాష్ట్రాలకు అమ్మే స్థాయికి చేరాం. విద్యుత్ వినియోగదారులపై ఎలాంటి ఛార్జీలు పెంచలేదు. సౌర, పవన విద్యుత్ రంగంలో రూ.36 వేల కోట్ల పెట్టుబడులు పెట్టి, 4 అల్ట్రా మెగా సోలార్ పార్కులు అనంతపురంలో 2, కడప, కర్నూలులో ఒక్కోటి చొప్పున ఏర్పాటు చేశారు. రాయలసీమలో 13 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. నాడు దేశంలోనే మొట్ట మొదటిసారిగా, ఆసియాలోనే అతిపెద్ద అల్ట్రా మెగా సోలార్ పవర్ ప్లాంట్ 1000 మెగావాట్లను కర్నూలులో స్థాపించారు.

నాలుగేళ్లలో వైసీపీ ప్రభుత్వం అదనంగా ఒక్క యూనిట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయలేదు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తిలో జగన్ రెడ్డి చేసింది శూన్యం. పైగా గత ప్రభుత్వం చేసుకున్న పీపీఏలను రద్దు చేశారు. సౌర, పవన విద్యుత్ కొనుగోళ్ల పీపీఏలను రద్దు చేయొద్దని అందరూ మొత్తుకున్నా వినలేదు. పీపీఏలలో అక్రమాలు జరిగినట్లు ఆధారాలు లేవని కేంద్రం స్పష్టం చేసినా పెడచెవిన పెట్టారు. అంతే కాదు.. విద్యుత్ కంపెనీలను సమీక్షలకు పిలిచి ధరలు తగ్గించాల్సిందేనని బెదిరించారు. పీపీఏల విషయంలో జగన్ రెడ్డి వైఖరిని ఒక్క విద్యుత్ రంగ నిపుణుడు కూడా సమర్థించని పరిస్థితి. అంతర్జాతీయ రేటింగ్ సంస్థలు కూడా ఈ చర్యలపై ఆందోళన వ్యక్తం చేశాయి. అయినా కానీ రాష్ట్ర ప్రభుత్వం మొండివైఖరి విడనాడలేదు. దేశంలో అందరికీ నిరంతర విద్యుత్తు అన్న కేంద్రం లక్ష్యానికి జగన్ ప్రభుత్వం తూట్లు పొడిచింది. పాత ఒప్పందాలను రద్దు విధానాలతో కొత్త పెట్టుబడులకు గండి కొట్టింది. విద్యుత్ రంగంలో పెట్టుబడులు పెంపుదల సానుకూల విధానాలకు గండికొట్టింది. సోలార్ పార్కులపై దాడులు చేయించారు. మొత్తానికి సోలార్, విండ్ పవర్‌లను పూర్తిగా నిర్వీర్యం చేశారు.

2019-22 మధ్య బహిరంగ మార్కెట్ లో రూ.12,200 కోట్లకు విద్యుత్ కొనుగోళ్లు చేశారు. థర్మల్ పవర్ స్టేషన్లలో సామర్థ్యానికి తగ్గట్టుగా విద్యుత్ ఉత్పత్తి చేయడం లేదు. ఇటీవల ఎన్టీపీఎస్‌లో 6 యూనిట్లలో ప్రొడక్షన్ బ్రేక్ డౌన్ అయ్యింది. బినామీ కంపెనీల నుంచి నాసిరకం విద్యుత్ పరికరాలు కొనుగోలు చేయడమే బ్రేక్ డౌన్ కు ప్రధాన కారణం. గృహ, వాణిజ్య, పారిశ్రామిక విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్ల పేరుతో జగన్ రెడ్డి మరో రూ.30 వేల కోట్లు భారాలు వేయడానికి రంగం సిద్ధం చేశారు. కమీషన్ల కోసం జగన్ రెడ్డి తన బినామీ కంపెనీలైన షిరిడీసాయి, హిందూజాలకు దోచిపెడుతూ విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారు. ఇలాంటి అనాలోచిత నిర్ణయాల వల్ల భవిష్యత్ లో క్రాప్ హాలిడేలు ప్రకటించే రోజు వస్తుంది. రూ.61 వేలు విలువ చేసే ట్రాన్స్ ఫార్మర్ ను రూ.1.30 లక్షలకు పెంచి కొన్నారు. విద్యుత్ ప్లాంట్లను సక్రమంగా వినియోగించుకుని ఉంటే ఈ పరిస్థితి తలెత్తేది కాదు. గత ప్రభుత్వ పాలనలో 36 లక్షల గృహ విద్యుత్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి నాలుగేళ్లలో కేవలం 8 లక్షలు మాత్రమే ఇచ్చారు. గత ప్రభుత్వంలో 3.26 లక్షల మోటార్ కనెక్షన్లు ఇస్తే జగన్ రెడ్డి కేవలం లక్షా 17 వేలు మాత్రమే ఇచ్చారు.

వేళాపాళలేని విద్యుత్ కోతలతో వృద్ధులు, పసిపిల్లలు నానా ఇబ్బందులు పడుతున్నారు. దీంతో సబ్ స్టేషన్ల ముందు పార్టీలకతీతంగా పెద్దఎత్తున వచ్చి ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రుల్లో రోగులకు కూడా కరెంట్ కష్టాలు తప్పడం లేదు. పలుచోట్ల 15 గం.ల నుంచి 18 గంటల వరకు కరెంటు కోతలు విధిస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. త్రాగునీటికి సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాష్ట్రంలో అనేక చోట్ల లో-ఓల్టేజ్ సమస్య కూడా తీవ్రంగా ఉంది. అనధికారికంగా ప్రతిరోజూ పరిశ్రమలకు, వ్యవసాయానికి, అక్వా పరిశ్రమకు, గృహావసరాలకు విద్యుత్ కోతలు గంటలకొద్దీ విధిస్తున్నారు. ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో రైతులకు ఎడాపెడా కోతలు పెడుతున్నారు. దీంతో కళ్లముందే పచ్చని పైర్లు ఎండిపోతున్నాయి. మరోవైపు గృహ వినియోగదారులకు కరెంట్ బిల్లు ముట్టుకుంటేనే షాక్ తగిలేలా ఉంది. ఎడాపెడా అప్పులు తెచ్చి విద్యుత్ వినియోగదారులపై ముఖ్యమంత్రి జగన్ రెడ్డి నాలుగేళ్లలో రూ.57 వేల కోట్ల భారాలు మోపారు. 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడం ద్వారానే ప్రజలపై రూ.18వేల కోట్ల భారం పడింది. ట్రూఅప్ ఛార్జీల పేరుతో వినియోగదారులపై రూ.3,082 కోట్లు వసూలు చేస్తున్నారు.

హిందుజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ నుంచి విద్యుత్ కొనుగోలు చేయకుండానే స్థిర ఛార్జీల పేరుతో ఆ కంపెనీకి రూ.2,834 కోట్లు చెల్లించాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించడం అవినీతికి తార్కాణం. ఈ అప్పు చెల్లించడానికి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ లిమిటెడ్ నుంచి 9.5 శాతం వడ్డీతో అప్పు తీసుకోవాలని డిస్కంలను ప్రభుత్వం ఆదేశించడం దుర్మార్గం కాదా? రూ.2,834 కోట్లు చెల్లించాల్సిన అవసరం లేదని జ్యుడీషియల్ ప్రివ్యూలో న్యాయనిపుణులు చెప్పినప్పటికీ ముందుకే వెళ్తున్నారు. దీనికి ప్రధానకారణం హిందుజాతో క్విడ్ ప్రోకోకు పాల్పడమే. ఈ విధంగా జగన్ రెడ్డి అసమర్థ విధానాలతో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు. ఇప్పటికైనా ఈ కారుచీకట్లను తొలగించేందుకు సరైన నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రం చౌకగా ఇచ్చే విద్యుత్ కొనుగోలు చేయాలి. బహిరంగ మార్కెట్ లో అధిక ధరలు పెట్టి కొనుగోలు చేయడం నిలిపివేయాలి. అదనపు విద్యుత్ ఉత్పాదనకు తగు చర్యలు తీసుకోవాలి. కేంద్రం నుంచి గ్యాస్ స్టేషన్స్ రాబట్టాలి. విద్యుత్ సంక్షోభం ఇలానే కొనసాగితే పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు కుదేలైపోతాయి. ప్రభుత్వం విద్యుత్ రంగ నిపుణులు, మేధావుల సూచనలు పాటించి అవినీతిరహితంగా వ్యవహరిస్తే బాగుంటుంది. బొగ్గు నిల్వలు పెంచుకుని డిమాండ్‌కు సరిపడా విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలి. వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారాన్ని మోపడం ఆపాలి.

## చంద్రబాబును అరెస్టు చేస్తే తిరుగుబాటు తప్పదు!

### - టీడీపీ నేత సుధాకర్ రెడ్డి హెచ్చరిక



తిరుపతి (చైతన్యరథం): టీడీపీ అధినేత చంద్ర బాబును అక్రమంగా అరెస్టు చేస్తే ప్రజల్లో తిరుగు బాటు తప్పదని అపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.బి సుధాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చ రించారు. నిప్పులా బతికిన చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేయాలని చూస్తున్నారని చెప్పారు. అలాగే ఆయనపై దాడులు చేయాలని వైసీపీ నేతలు కుట్ర పన్ను తున్నారని ఆరోపించారు. గత నెల నాలుగవ తేదీ అన్నమయ్య జిల్లా అంగల్లు, చిత్తూరు జిల్లా పుంగ నూరులో ఆయనపై దాడులు చేయించి 500 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టారని చెప్పారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో విధ్వంసకర పాలన సాగిస్తోందని మండిపడ్డారు. వైసిపీ ఎన్ని కుట్రలు పన్నినా, ఎలాంటి దాడులకు పాల్పడినా టిడిపి కార్యకర్తలు భయపడరని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించి చంద్రబాబు ముఖ్య మంత్రి అవుతారని జోస్యం చెప్పారు. కాగా పాదయాత్రలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారంటూ లోకేష్‌కు పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని తప్పు పట్టారు. పశ్చిమగోదావరి జిల్లా, బేతపూడిలో సాగుతున్న యువగళం పాదయాత్రలో వైసిపి కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారని తెలిపారు. లోకేష్ ఎక్కడా శాంతిభద్రతలకు విఘాతం కలిగించ లేదని చెప్పారు. వైసీపీ దాడులపై ముందే సమాచారం ఇచ్చినా పోలీసులు పట్టించుకోవట్లేదని, అన్నారు. అయితే లోకేష్ పాదయాత్రకు ఆటంకాలు కల్పించాలన్న దురుద్దేశ్యంతో పోలీసులు నోటీసులు ఇచ్చా రని ఆరోపించారు. ఎన్ని అవరోధాలు కల్పించినా లోకేష్ పాదయాత్ర ఆగదని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో ప్రభుత్వ ప్రేరేపిత టెర్రరిజం

- చంద్రబాబునాయుడు, లోకేష్ బాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకపోతున్న జగన్ రెడ్డి
- వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): రాష్ట్రంలో ప్రభుత్వ ప్రేరేపిత టెర్రరిజం నడుస్తోందని, టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, లోకేష్ లకు వస్తున్న ప్రజాధరణ చూసి జగన్ రెడ్డి అండ్ కో ఓర్వలేకపోతున్నారని కాబట్టే నిత్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల సాయంతో ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలపై దాడులు జరుపుతూ తిరిగి వారిపైనే అక్రమ కేసులు కక్షసాధింపులు చర్యలకు పాల్పడటం దుర్మార్గమన్నారు. బేతంపూడిలో యువగళం క్యాంప్ సైట్ పై పోలీసుల దాడి హేయమని, అధికార పార్టీకి అంటకాగుతున్న పోలీసు అధికారులకు భంగపాటు తప్పదన్నారు. "లోకేష్‌కు రక్షణగా ఉన్న వలంటీర్లు, కార్యకర్తలు మరొకరి జోలికి పోయే ప్రసక్తే లేదు. వైసీపీ వాళ్లే మా కార్యక్రమాల దగ్గరకు వచ్చి అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు..దాడులు జరుపుతున్నారు. పాదయాత్రకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు తిరిగి మావాళ్ల పైనే కేసులు పెడుతున్నారు. పుంగనూరు, తంబళ్లపల్లి నియోజకవర్గాల్లో చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన తమ్ముడు అధ్వర్యంలో దాడి జరిగింది. టీడీపీ కార్యకర్తలపై దాడి చేసి తిరిగి మావాళ్లలోనే 400 మందికి పైగా అక్రమ కేసులు బనాయించారు. వైసీపీ కార్యకర్తల్లో ఒక్కరిపై కూడా కేసు లేదు. ఇప్పటికి 160 మందిని నాన్ బెయిలబుల్ సెక్షన్లతో అరెస్టు చేశారు...ఎఫ్ఐఆర్ లో ఇతరులు అని పేర్కొని ఏ రోజుకి ఆ రోజు కొత్త పేర్లు యాడ్ చేసుకుంటూ పోతున్నారు. ప్రతి గ్రామంలో టీడీపీ ముఖ్య నాయకులను నిందితులుగా ఎఫ్ఐఆర్ లో చేర్చుతున్నారు. పోలీసులు, వైసీపీ నేతల తీరుతో వెయ్యి మందికి పైగా ఊళ్లు వదిలిపెట్టిపోయే పరిస్థితి నెలకొంది. ఇప్పుడు బేతంపూడిలో యువగళం పాదయాత్ర సారథి లోకేష్ బాబుకు రక్షణగా వలంటీర్లపై కక్షకట్టారు. మా వలంటీర్ల వద్ద కర్రలు లేవు, కత్తులు లేవు, రాడ్లు లేవు, చివరకు పేనా కత్తులు(కోడికత్తి) లేవు. అయినా యువగళం క్యాంప్ పై అర్థరాత్రి పోలీసులు దాడి చేసి వలంటీర్లను దౌర్జన్యంగా లాక్కెళ్లారు. యువగళం పాదయాత్రపై రాళ్లు విసిరిన వైసీపీ కార్యకర్తలను మాత్రం పట్టించుకోరు. వారిపై ఎలాంటి చర్యలుండవు. నేను ఉన్నాను - నేను విన్నాను అనే మాయమాటలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డికి ప్రజల సమస్యలు పట్టవు. సీఎం జగన్ రెడ్డి లండన్ లో ఉన్నా...తాడేపల్లిలో ఉన్నా తేడా లేదు..ఎక్కడ ఉన్నా ఒకటే . తాడేపల్లిలో ఉన్నా జనం మధ్యలోకి రారు...జనం కష్టాలు చూడరు..జనం బాధలు వినరు. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి క్షేమసమాచారాలు తెలుసుకుంటున్న చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుపై జగన్ రెడ్డి కక్షకట్టారు. చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుకు ప్రజలు బ్రహ్మరథం పడుతుండటం చూసి ఓర్వలేక పోలీసుల సాయంతో స్టేట్ టెర్రరిజానికి దిగారు." అని సోమిరెడ్డి మండిపడ్డారు.

# యువగళం శిబిరంపై అర్ధరాత్రి విరుచుకుపడ్డ పోలీసులు

## 50 మంది వాలంటీర్ల అరెస్ట్ - వివిధ స్టేషన్లకు తిప్పుతూ వేధింపులు



యువగళం వాలంటీర్ల అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ కృష్ణా జిల్లా తెలుగుయువత ఆధ్వర్యంలో మచిలీపట్నం బస్ స్టాండ్ వద్ద సీఎం దిష్టి బొమ్మను దహనం చేస్తున్న దృశ్యం





భీమవరం: పశ్చిమగోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గం బేతపూడి వద్ద తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ 'యువగళం' పాదయాత్ర క్యాంప్ సైట్‌పై పోలీసులు మంగళవారం అర్ధరాత్రి దాడి చేశారు. 8 వాహనాల్లో వచ్చిన పోలీసులు... యువగళం వాలంటీర్లు, కిచెన్ సిబ్బంది సహా సుమారు 50 మందిని అదుపులోకి తీసుకున్నారు. ఈక్రమంలో పోలీసులు తమపై విచక్షణారహితంగా దాడి చేశారని వాలంటీర్లు ఆరోపిస్తున్నారు. మంగళవారం రాత్రి వైకాపా నేతలు, కార్యకర్తలు పక్కాగా కాపుకాచి లోకేశ్ పాదయాత్రపై రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పలువురు తెదేపా నేతలు, కార్యకర్తలతో పాటు పోలీసులలకు గాయాలయ్యాయి. ఈ ఘటన నేపథ్యంలోనే యువగళం వాలంటీర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. అదుపులోకి తీసుకున్నవారిని రాత్రి నుంచి పోలీసులు వివిధ ప్రాంతాల్లో తిప్పుతున్నారు. భీమవరం, నర్సాపురం, వీరవాసరం కాళ్ల పోలీస్‌స్టేషన్లు తిప్పారు. ప్రస్తుతం వారిని పిసిలిలోని రాజ్యలక్ష్మి మెరైన్ ఎక్స్‌పోర్ట్స్ ఫ్యాక్టరీలో ఉంచారు.

అదుపులోకి తీసుకున్న వాలంటీర్లపై సెక్షన్ 307 కింద హత్యాయత్నం కేసు నమోదు చేసేందుకు పోలీసులు యత్నిస్తున్నారని తెదేపా నేతలు ఆరోపిస్తున్నారు. యువగళం పాదయాత్రకి అనుమతి ఇచ్చి అదే రూట్‌లో వైకాపా కార్యకర్తలు కవ్వింపు చర్యలకు పాల్పడి రాళ్ల దాడి చేస్తే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాళ్ల దాడి చేసిన వైసీపీ కార్యకర్తలను, కవ్వింపు చర్యలకు స్కెచ్ వేసిన రౌడీ షీటర్ ఎన్ సుధని అరెస్ట్ చెయ్యకుండా యువగళం వాలంటీర్ల ను అరెస్ట్ చెయ్యడం దారుణం అంటూ ఖండించిన టీడీపీ నేతలు. సోడాలు, రాళ్ల తో దాడి చేసిన వారిని వదిలి యువగళం పై పోలీసులు జులుం ప్రదర్శించడం పై అగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ దగ్గర ఉండి యువగళం పాదయాత్ర పై దాడి చేయించారని మండిపడ్డారు.

పోలీసులు అరెస్టు చేసిన యువగళం వాలంటీర్లను పోలీసులు భీమవరం కోర్టులో ప్రవేశపెట్టారు. వైద్య పరీక్షల కోసం యువగళం వాలంటీర్లను భీమవరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మొత్తం 38 మంది వాలంటీర్లను కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. వాలంటీర్లపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టినట్టు సమాచారం. మరో ఐదుగురు వాలంటీర్ల ఆచూకీ ఇంకా తెలియాల్సి ఉంది.

బేతపూడి ఘటనకు సంబంధించి పోలీసులు 3 ఎఫ్ఎస్ఐఆర్లు నమోదు చేశారు. 38 మంది యువగళం వాలంటీర్లు, 14 మంది నాయకులు సహా 52 మందిపై కేసులు నమోదు చేశారు. చింతమనేని ప్రభాకర్, తోట సీతారామలక్ష్మి సహా 14 మంది నాయకులపైనా హత్యాయత్నం కేసులు నమోదయ్యాయి. అదుపులోకి తీసుకున్న వారిని పోలీసులు వివిధ కోర్టుల్లో హాజరు పరుస్తున్నారు. భీమవరం కోర్టులో హాజరుపరిచి మళ్లీ స్టేషన్‌కు తీసుకొచ్చిన పలువురు యువగళం వాలంటీర్ల చేత బలవంతంగా సంతకాలు సేకరించారు. మాజీ మంత్రులు దేవినేని ఉమా, కొల్లు రవీంద్ర భీమవరం పీఎస్‌కి చేరుకుని బలవంతపు సంతకాల సేకరణను అడ్డుకున్నారు. ఈక్రమంలో పోలీసులు, నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది.



కల్యాణదుర్గం మండలం ఒంటిమిద్దె వద్ద బీటీ ప్రాజెక్టుకు నీరు తెచ్చే ఎత్తిపోతల పంపులను టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పరిశీలించారు. పనులు నిలిచిపోవడంతో తుప్పు పట్టిపోతున్న పంపులను చూపిస్తూ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు.

# కోడికత్తి కేసులో కర్త, కర్మ, క్రియ అన్నీ మజ్జి శ్రీనే!

-కోడికత్తితో పొడిచినట్లు చూసిన సాక్షులెవరూ లేరు
-నిందితుడు జనపల్లి శ్రీనివాస్ న్యాయవాది సంచలన వ్యాఖ్యలు
-విశాఖ ఎన్ఐఏ కోర్టులో తదుపరి విచారణ ఈ నెల 20వ తేదీకి వాయిదా



విశాఖపట్నం: విశాఖపట్నం ఎన్ఐఏ కోర్టులో బుధవారం కోడి కత్తి కేసు విచారణ జరిగింది. విచారణలో భాగంగా న్యాయవాదుల వాదోపవాదాలను పరిగణలోకి తీసుకున్న న్యాయస్థానం.. తదుపరి విచారణను ఈ నెల 20వ తేదీకి వాయిదా వేసింది. అలాగే, నిందితుడు శ్రీనివాసరావును విశాఖ సెంట్రల్ జైలుకు తరలించాలన్న ఎన్ఐఏ అభ్యర్థనను కోర్టు అంగీకరించింది. విచారణ అనంతరం నిందితుడు శ్రీనివాసరావు తరపు న్యాయవాది అబ్దుల్ సలీం మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్.. కోడి కత్తి కేసు విచారణకు హాజరుకాకుండా విదేశీ పర్యటనలు చేస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్ల నుంచి సీఎం జగన్.. శ్రీనివాసరావుని తన తల్లికి దూరం చేశారన్నారు. సీఎం జగన్ కోర్టుకు వచ్చి విచారణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఎన్వోసీ అయినా ఇవ్వాలని న్యాయవాది కోరారు. జగన్‌పై కోడి కత్తితో చేసినట్లు ఏ సాక్షీ చెప్పలేదు. సాక్షులుగా ఉన్నవాళ్లు కూడా కత్తితో దాడిచేసినట్లు చూడలేదన్నారు. ఈ కేసులో మజ్జి శ్రీను అనే వైసీపీ నాయకుడే అన్నీ తానే అయి ఉన్నాడు. మజ్జి శ్రీను తన ఫోన్ విచారణ అధికారులకు ఎందుకు డిపాజిట్ చేయలేదు. హరీశ్‌సాల్వే పెళ్లికి జగన్ లండన్ వెళ్లారు. కుమార్తెపై ప్రేమతో సీఎం జగన్ వేల కిలోమీటర్లు వెళ్లారు. కానీ, రాష్ట్రంలో ఉన్న విశాఖకు రాలేరా? ఒక ఎస్సీ యువకుడిని నాలుగున్నరేళ్లుగా జైల్లో మగ్గిపోయేలా చేస్తున్నారు. ఈ సంఘటన జరిగినప్పుడు నిందితుడు జనుపల్లి శ్రీనివాస్ విశాఖ విమానాశ్రయంలోని ఫుడ్ కోర్టులో అనుమతితోనే పనిచేస్తున్నారు. ఐదుగురు వైసీపీ నేతలు పాస్ లేకుండానే ప్రవేశించిన విషయం కోర్టు ముందుంచుతున్నాము. ఆరోజు పోలీస్ స్ట్రైకింగ్ ఫోర్స్ జీపుపై వైసీపీ నేతలు దాడి చేశారు. దాడి చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని సలీం ప్రశ్నించారు. ఈ కేసులో కర్త.. క్రియ.. కర్మ అన్ని మజ్జి శ్రీనివాసేనని అన్నారు. ఆ సమయంలో లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ఉద్దేశపూర్వకంగానే జనపల్లి శ్రీనివాస్‌పై కేసు పెట్టారన్నారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు బయట పెడతానని అబ్దుల్ సలీమ్ స్పష్టం చేశారు.

### ఎస్సీ సంఘాల ఆగ్రహం

కోడి కత్తి కేసు ఘటనపై ఎస్సీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఇన్నేళ్ల నుంచి శ్రీనివాసరావుకు బెయిల్ లేకుండా వేధిస్తున్నారని ఆరోపించాయి. ఎస్సీ సంఘాల నాయకుడు బూసి వెంకట్రావు మాట్లాడుతూ.. విశాఖ ఎయిర్ పోర్టులో జగన్‌ను శ్రీనివాసరావు పొడిచినట్లు ఎవరూ చూడలేదంటున్నారని వెల్లడించారు. కత్తి ఉంటే జగన్ భుజంపై ఉండాలి.. లేదా శ్రీనివాస్ వద్ద ఉండాలి..కానీ, మజ్జి శ్రీను వద్ద ఎందుకు ఉందని ఆయన ప్రశ్నించారు. వాయిదాలు వేసి కేసును ఇన్నాళ్లు లాక్కొచ్చారన్న బూసి వెంకట్రావు.. ఈ కేసులో జనుపల్లి శ్రీనివాస్‌కు బెయిల్ ఇవ్వాలని ఎస్సీ సంఘాల తరపున డిమాండ్ చేశారు.

జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తితో జరిగిన ఘటనపై నమోదైన కేసు విచారణ.. గత నెల వరకు విజయవాడలోని ఎన్ఐఏ కోర్టులో విచారణ సాగింది. అక్కడి నుంచి తాజాగా విశాఖకు బదిలీ చేశారు. ఈ క్రమంలో కోడికత్తి కేసు నిందితుడు జనపల్లి శ్రీనివాసరావు ఇన్నాళ్లూ రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. ఆయనను ప్రతీ వాయిదాకు రాజమండ్రి నుంచి విశాఖకు తీసుకు రావాల్సి వస్తుండడంతో.. ఇటీవలే నిందితుడు శ్రీనివాసరావును విశాఖ సెంట్రల్ జైలుకు తరలించాలని ఎన్ఐఏ అభ్యర్థించింది. ఆ అభ్యర్థనను నేడు కోర్టు అంగీకరించడంతో కోడి కత్తి కేసు నిందితుడిని విశాఖ సెంట్రల్ జైలుకు అధికారులు తరలించారు.

# యువనేత లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్

అభివృద్ధి చేయడం కూల్చివేసేంత ఈజీ కాదు జగన్ రెడ్డీ!



ఇది భీమవరం నియోజకవర్గం వెంప గ్రామంలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యన మా ప్రభుత్వంలో రూ.9 కోట్లతో నిర్మించిన రహదార్ల తాలూకు శిలాఫలకం. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి 51నెలలు పూర్తయింది. రాష్ట్రంలో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి, ఎక్కడా తట్టమట్టిపోసిన పాపాన పోలేదు. రోడ్లు వేయడానికి టెండర్లు పిలిస్తే దివాలాకోరు ముఖ్యమంత్రి మొఖం చూసి కాంట్రాక్టర్లు పరారవుతున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జగన్, ఆయన సామంత రాజులకు అడ్డగోలు దోపిడీపై తప్ప అభివృద్ధిపై దృష్టిసారించే తీరికలేదు. అభివృద్ధి చేయడమంటే పేదోళ్ల ఇళ్లను పొక్లయినర్లు తెచ్చి కూల్చివేసినంత ఈజీ కాదు జగన్ రెడ్డీ?!

చైతన్యరథం

## యువగళం పాదయాత్రలో రాళ్ళ దాడి హేయమైన చర్య : మాజీ మంత్రి కోండ్రు



రాజాం (చైతన్యరథం): లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ పత్రికా ప్రకటన విడుదల చేశారు.పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజక వర్గంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర లో వైసీపీ రాళ్ల దాడి హేయమైన చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. రాళ్ళ దాడి చేసిన వైసీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చెయ్య కుండా, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు పోలీసులు నోటీసులు ఇవ్వడం అశ్చర్యానికి గురిచేస్తుందన్నారు.

తెలుగుదేశం పార్టీ నాయకులు తెదేపా వాలంటీర్స్ పై అక్రమ కేసులా అని సీఎం జగన్ మోహన్ రెడ్డిపై మండిపడ్డారు, ప్రజలు ప్రతీ విషయం గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాటం చేపుతారన్నారు. యువగళంతో చేపట్టిన లోకేష్ పాద యాత్రతో వైసీపీలో కలవరం మొదలైందన్నారు,ప్రశాంతంగా ఉండే జిల్లాలో భయంకర మైన వాతావరణానికి వైసీపీ మూకదాడికి వైసీపి నాయకులు ప్రేరేపించడం నిరంకుశత్వ వైఖరికి నిదర్శనం అన్నారు. భారత రాజ్యాంగం దేశ పౌరులందరికీ భావప్రకటన స్వేచ్ఛ వంటి హక్కుల్ని సమానంగా కల్పిస్తే ఏపీ పోలీసులు మాత్రం అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో భావప్రకటన స్వేచ్ఛ శాంతియుతంగా సమావేశాలు.సభలు ప్రదర్శనలు నిర్వహిం చుకునే హక్కు వంటివి కేవలం అధికార వైసీపీ పార్టీకే వర్తిస్తాయన్న ట్లుగా వ్యవహరిస్తున్నారు.అధికార పార్టీకి వత్తాసు పలుకుతూ ప్రతిపక్షాల్ని ప్రజాసంఘాల్ని సమస్యలపై గళమెత్తిన వర్గాల్ని అణచి వేయడమే లక్ష్యంగా శాంతియుతంగా చేస్తున్న పాదయాత్రపై విషం చిమ్మే వైసీపీ నేతలకు సిగ్గుందా అని ప్రశ్నించారు.

ప్రతిపక్షాలకు చెందినవారు ఏ స్థాయి నాయకులైన వారిపై అమానుషంగా, అవమానకరంగా ప్రవర్తిస్తున్న తీరు వైసీపీ నియంతృత్వ పోకడకు నిదర్శనమన్నారు, యువగళం పాదయాత్రకు రాజకీయ అవరోదాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. వైకాపా అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుండి అసలు ఈ రాష్ట్రంలో చట్టబద్ధ పాలన ఉందా లేదా అనే అనుమానం కలిగేలా పోలీసులు వ్యవహార శైలి ఉందని విమర్శించారు.యువగళానికి ఉన్న ప్రజాదరణ తట్టుకోలేక వైసీపీ ప్రభుత్వం లోకేష్ పాదయాత్రను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుందని,

రాష్ట్రంలో అత్యాచారాలు అఘాయిత్యాలు పెచ్చుమీరి పోతున్నాయని,వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటివరకూ ఉద్యోగ సమస్యలను పరిష్కరించలేకపోయారని కోండ్రు మండిపడ్డారు,ప్రతీ సంవత్సరం జాబ్ క్యాలెండర్ జనవరిలో విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి ఎక్కడ? జనవరి వెళ్ళిపోయిందని మాజీ మంత్రి కోండ్రు సీఎం జగన్ మోహన్ రెడ్డి ని ప్రశ్నించారు, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తో రాజకీయ చరిత్ర మారబోతుందని,ఈ పాదయాత్ర తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి నాందిపలుకుతుందని కోండ్రు అశాభావం వ్యక్తం చేశారు, అధికార అకాంక్షతో జగన్ మోహన్ రెడ్డి ఒక్క అవకాశం అడిగి ప్రజలను నట్టేట ముంచారన్నారు, కోటిన్నర మంది నిరుద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నారని ఏడాదికోసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న ముఖ్యమంత్రి మాటేమయ్యిందన్నారు, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు దాడులు చేస్తూ రాజారెడ్డి రాజ్యాంగాన్ని తీసుకొచ్చారని, మహిళలను అణగారిన వర్గాలను మైనార్టీలను నట్టేట ముంచి రాక్షస పాలనను సీఎం జగన్ చేస్తున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు, రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని గద్దెదింపే సమయం ఆసన్నమైందని మళ్ళీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కోసం మళ్లీ చంద్రబాబు నాయుడు సీఎం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని కోండ్రు అన్నారు.


## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040


## వైసీపీ నాయకుల అరాచకాలు శృతి మించుతున్నాయి

**- మండిపడ్డ టీడీపీ మాజీ మంత్రి కొల్లు రవీంద్ర**

మచిలీపట్నం (చైతన్యరథం): వైసీపీ నాయకుల అరాచకాలు శృతి మించుతున్నాయని టీడీపీ నేత కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. యువగళం పాదయాత్రకు అటంకం కలిగించేలా రెచ్చగొట్టారన్నారు. కర్రలు, రాళ్ళు, సీసాలతో దాడులకు తెగ బడ్డారన్నారు. యువగళం వలంటీర్లు వారిని అడ్డుకున్నారని.. లేకుంటే మా వాళ్ల ప్రాణాలు పోయేవని కొల్లు రవీంద్ర తెలిపారు. గన్నవరంలో కూడా ఇదే విధంగా దాడి చేశారన్నారు. దాడులు చేసిన వైసీపీ వాళ్లను పోలీసులు వదిలేశారన్నారు.



అర్ధరాత్రి యువగళం వలంటీర్లను అరెస్టు చేయడం దుర్మార్గం కాదా? అని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. వాళ్లను స్టేషన్‌లో ఉంచకుండా ప్రైవేటు గోడౌన్ లో ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. వైసీపీ వాళ్ల పై కేసులు... అరెస్టులు ఉండవన్నారు. రాష్ట్రం లో పోలీసు వ్యవస్థ ఉందా? అని కొల్లు రవీంద్ర ప్రశ్నించారు. డీజీపీ, జిల్లా ఎస్పీలు వాళ్ల ఆగడాలను అరి కట్టలేక పోతున్నారన్నారు. కొంతమంది పోలీసు అధికారులు పాలకుల చెప్పు చేతల్లో పని చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న దారుణాలు, వైసీపీ రౌడీయిజాన్ని ప్రజల్లోకి తీసుకెళతామని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

**నెల్లూరులో మాజీ మంత్రి పి.నారాయణ పర్యటన**

నెల్లూరు (చైతన్యరథం): వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో సమస్యలు పెరిగిపోయాయని, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టకపోగా... టీడీపీ నేతలపై దాడులకు పాల్పడుతూ... రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారని మాజీ మంత్రి పి.నారాయణ మండిపడ్డారు. బుధవారం నెల్లూరు నగరంలోని 47,49,50 డివిజన్లలో టీడీపీ శ్రేణులు చేపట్టిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్న ఆయన వచ్చే ఎన్నికల్లో పార్టీని గెలిపించాలని కోరారు. భవిష్యత్తుకు గ్యారంటీ ప్రోగ్రాంపై సర్వే నిర్వహించి అగ్రస్థానంలో ఉన్న 47వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుబ్బారావు, డివిజన్ ఇంచార్జ్ గణేష్ ను నారాయణ ప్రత్యేకంగా అభినందించారు. నగరంలోని డివిజన్ల ఇంచార్జ్‌లు, కార్యకర్తలు సుబ్బారావుని అదర్శంగా తీసుకోవాలని నారాయణ



కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో గిరిజనులను నట్టేట ముంచారు

**- టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ**

గుంటూరు (చైతన్యరథం): వైసీపీ పాలనలో గిరిజన ప్రజా ప్రతినిధులకు పదవులు అశ చూపించి గిరిజనులను నట్టేట ముంచారని టిడిపి గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ నాలుగేళ్ల పాలనలో గతంలో ఉన్నటువంటి రాజ్యాంగ బద్ధమైన సంక్షేమ పథకాలను రద్దు చేయడమే కాకుండా ఈ నాలుగేళ్లలో గిరిజనులకు ఒక్క సంక్షేమ పథకం కూడా గిరిజన బిడ్డలకు ఇవ్వలేదన్నారు. యస్టీ సబ్ ప్లాన్ నిధులను యస్టీ కార్పొరేషన్‌ని పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. పేరుకే గొప్పలు చెప్పుకోవడం కోసమే గిరిజనులకు పదవులు ఇచ్చి వారి గొంతును నొక్కారు. పదవులు



ఇచ్చారు గాని వారికి అధికారాలు ఇవ్వలేదు. గత నాలుగేళ్ళలో గిరిజనులపై దాడులు పెరిగిపోయాయి. దాడులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోగా బాధితులపైనే తప్పుడు కేసులు బనాయించటం సిగ్గుమాలిన చర్య. గిరిజనులకు జాబ్ క్యాలెండర్ లేదు.బ్యాక్ లాగ్ పోస్టులు లేవు.గిరిజన స్పెషల్ డియస్సి లేదు. బాగా చదువుకున్న గిరిజన విద్యార్థులకు సరైన ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో జగన్ విఫలమయ్యారు. రాష్ట్రములో ఉపాధిలేక గిరిజన యువత గంజాయికి బానిసలవుతున్నారు. ఈ వైసీపీ పాలనలో గిరిజనులకు కొత్త చట్టాలను రూపకల్పన చేయలేదన్నారు. రాష్ట్రంలో గిరిజనులకు ఇంత అన్యాయం జరుగుతుంటే ఖండించకుండా ఈ వైసీపీ గిరిజన ప్రజా ప్రతినిధులు ఏమీ చేస్తున్నారో ఎక్కడ దాక్కున్నారో నాకు అర్థం కావడంలేదన్నారు. 2024 ఎన్నికలలో గిరిజనులందరు ఏకమై ఈ వైసీపీ పాలనను గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని మేడా రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు

## యువగళం శిబిరంపై అర్ధరాత్రి పోలీసులదాడి!

**- 50మంది వాలంటీర్లను అరెస్టు చేసిన ఖాకీలు**

**- ఇప్పటికీ తెలియని పలువురు కార్యకర్తల ఆచూకీ**



భీమవరం: కోట్లాది ప్రజల ఆశీస్సులతో కొనసాగుతున్న యువగళాన్ని ఏవిధంగానైనా భగ్నం చేయాలన్న దుర్బుద్ధితో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కుట్రకు తెరలేపింది. ప్రశాంతంగా సాగుతున్న యువనేత లోకేష్ పాదయాత్రపై మంగళవారం రాత్రి వైసిపి కిరాయిమూకలు రాళ్లదాడికి దిగిన విషయం విదితమే. ఈ కేసుకు సంబంధించి దాడిచేసిన వైసిపి మూకలను వదిలేసిన పోలీసులు తెల్లవారుజామున 3.30గంటల ప్రాంతంలో బేతపూడిలోని యువగళం శిబిరంపై పదులసంఖ్యలో పోలీసులు దాడిచేసి, 50మంది వాలంటీర్లను అదుపులోకి తీసుకుని వాహనాల్లో తరలించారు. అర్ధరాత్రి మూడు వ్యానుల్లో యువగళం క్యాంప్ సైట్ కి చేరుకున్న పోలీసులు వీరంగం సృష్టించారు. వాలంటీర్లతోపాటు కిచెన్ సిబ్బంది, క్యాంప్ నిర్వహణ సిబ్బందిని కూడా అరెస్టు చేసి గుర్తుతెలియని ప్రాంతాలకు తిప్పుతూ టార్చర్ చేశారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న పోలీసులు అర్ధరాత్రి వేళ సిసిలిలో రాజ్యలక్ష్మి మెరైన్ ఎక్స్ పోర్ట్స్ అనే ఫ్యాక్టరీలోకి తీసుకెళ్లి దిగ్బంధించారు. తర్వాత విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు అక్కడకు వెళ్లడంతో వాహనాల్లో చుట్టుపక్కల పోలీస్ స్టేషన్లన్నీ తిప్పుతూ బుధవారం సాయంత్రానికి కొంతమందిని మాత్రమే భీమవరం కోర్టులో ప్రవేశపెట్టారు. ఇంకా చాలామందిని పోలీసులు ఏంచేశారన్న విషయమై సమాచారం లేదు. రాళ్ల దాడికి స్కెచ్ వేసిన రౌడీ షీటర్ ఎన్ సుధ ని అరెస్ట్ చేసిన పోలీసుల వైఖరిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించకుండా గూండాల మాదిరి అర్ధరాత్రి శిబిరంపై దాడిచేయడంపై టిడిపి నేతలు తీవ్ర అగ్రహం వ్యక్తంచేశారు. అదుపులోకి తీసుకున్న వాలంటీర్లను 24గంటల్లో కోర్టుముందు హాజరుపర్చకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# దాడి చేయడమే కాకుండా అడ్డగోలుగా కేసులు పెడతారా?

- యువగళం పాదయాత్రను అడ్డుకోవాలని చూస్తే ఊరుకునేది లేదు
- వాలంటీర్లపై సెక్షన్ 307 కింద హత్యాయత్నం కేసు నమోదు చేసేందుకు యత్నం
- భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు : నెట్టెం రఘురామ్




విజయవాడ (చైతన్యరథం) : వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాజ్యాంగ విలువలు పూర్తిగా తుంగలోతొక్కి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నా రని మాజీ మంత్రి నెట్టెం రఘురాం ఆగ్రహం వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్రను అడ్డుకోవ డమే లక్ష్యంగా వైసీపీ మూకలు దాడులకు పాల్పడితే అడ్డుకోవాల్సిన పోలీసులు తిరిగి టీడీపీ శ్రేణులు, యువగళం వాలంటీర్లపై కేసులు నమోదు చేయిదం దుర్మార్గమన్నారు. ఈ మేరకు విజయవాడలోని నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యువగళం పాదయాత్రపై భీమవరం నియోజకవర్గంలో దాడి జరిగిందని, సోడా బాటిళ్ల, రాళ్ల, కర్రలతో దాడులు చేశారని అన్నారు. ఈ దాడిలో ఐదుగురు కానిస్టేబుళ్లతోపాటు యువగళం వలంటీర్లు పలువురు టీడీపీ నేతలకు గాలయ్యాయి... తాడేరు రోడ్డులో లోకేష్ పాదయాత్ర వస్తున్న సమయం లో సుధ అనే రౌడీషీటర్ నేతృత్వంలో కొంతమంది గూమికూడి దాడులకు ప్రయత్నిస్తున్నారని వాలంటీర్లు పోలీసులకు సమాచారం ఇచ్చినా వారిని నియంత్రించ లేదని మండిపడ్డారు. ఉండి మాజీ ఎమ్మెల్యే శివరామ రాజు, భీమవరం టీడీపీ నేత పృథ్వి, పలువురు టీడీపీ కార్యకర్తలు గాయపడిన వారిలో ఉన్నారని అన్నారు. ఇటీవల అంగళ్లులో చంద్రబాబు కాన్వాయ్ పై దాడి చేసిన వైసీపీ మూకలు తిరిగి చంద్రబాబుపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్యమైన స్పందన చూసి వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, కాబట్టే నిత్యం కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. పాదయాత్రకు అడుగడుగునా అనేక అవరోధాలు కల్పించే ప్రయత్నం చేస్తున్నారని, యువగళం వాలంటీర్లు వారిని ఆత్మరక్షణకై ఎదుర్కోవటం జరిగిందన్నారు. వాలంటీర్ల తమను తాము రక్షించుకోవడం కోసమే ఎదురుదాడికి దిగారని, పాదయాత్ర సజావుగా జరగడానికి నియమించుకున్న వాలంటీర్లను రాత్రి అరెస్ట్ చేసి తీసుకెళ్లారంటే ఇంతకంటే దిగజారుడు తనం మరొకటి ఉంటుందా? అని అన్నారు.

అదుపులోకి తీసుకున్న వాలంటీర్లపై సెక్షన్ 307 కింద హత్యాయత్నం కేసు నమోదు చేసేందుకు పోలీసులు యత్నిస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రకి అనుమతి ఇచ్చి అదే రూట్‌లో వైసీపీ కార్యకర్తలు కవ్వింపు చర్యలు.. రాళ్ల దాడి చేస్తే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషించారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గోదావరి జిల్లాల్లో రాజకీయ గొడవలు పెద్దగా జరగవు. లోకేష్ పాదయాత్రపై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారని తిరగబడితే.. కేసులు పెట్టి లోకేష్ సిబ్బందిని అరెస్ట్ చేయాలన్న లక్ష్యంతోనే చేశారని ధ్వజ మెత్తారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసీపీని మట్టికరిపించే ందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. వైసీపీ దుర్మార్గాలను ఎదుర్కొని ముందుకు సాగుతున్న లోకేష్ పాదయాత్ర 4000 కీ.మీ పూర్తి చేసుకోవడం ఖాయమని, రాష్ట్రంలో ఉన్న ఐదున్నర కోట్ల ప్రజానీకం లోకేష్ వెంట నడవటం ఖాయమని నెట్టెం రఘురామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి తాళ్లూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రలో రాళ్లదాడిపై ఖండన

- పోలీసులను అడ్డుపెట్టుకొని యువగళంపై విషం చిమ్ముతున్న వైసీపీ గుండాలు
- తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శావల దేవదత్




తిరువూరు (చైతన్యరథం) : యువగళం పాదయాత్ర 204వ రోజు భీమవరం నియోజకవర్గంలో విజయవంతంగా సాగుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతున్న విధానాన్ని చూసి ఓర్వలేని వైసీపీ గుండాలు కొంతమంది పోలీసులను తొత్తుగా పెట్టుకొని యువగళం పాదయాత్ర పై విషం చిమ్ముతూ యువగళం వాలంటీర్లను, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై రాళ్ల దాడి చేసి గాయపరచడాన్ని, తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శావల దేవదత్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ ఒకవైపు నారా చంద్రబాబు నాయుడు, రాయలసీమలో పర్యటిస్తూ, వేలాదిమంది కార్యకర్తలతో సమావేశాలను, సభలను విజయవంతం చేస్తున్నారనీ, మరో పక్క యువ నాయకుడు నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్రలో ప్రతి ఒక్క సామాజిక వర్గం వారిని కలుస్తూ, ఇప్పుడున్న జగన్ సైకో రెడ్డి ప్రభుత్వం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుంటూ, వారికి హామీలు ఇస్తూ ముందుకు సాగుతున్నారని, పాదయాత్ర దిగ్విజయంగా నడు స్తున్నటు వంటి విధానాన్ని, మరోవైపు ఐదు కోట్ల ఆంధ్రులు అసమర్థ ప్రభుత్వం వలన ఎదుర్కొంటున్న సమస్యలకు, ఎన్నికలు ఎప్పుడు వస్తాయా, వారికి తగిన విధంగా బుద్ధి చెప్పి 2024లో నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసి, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఎదురుచూస్తూ, వైసీపీ నాయకులు గ్రామాల్లో కనిపిస్తే వారిపై అసహనాన్ని వ్యక్తం చేస్తూ ఉన్న పరిస్థితులను జీర్ణించుకోలేని పెద్ద సైకో ఆదేశాలతో చిన్న సైకోలు గా మారిన స్థానిక నాయకులు, గూండా, రౌడీలు లాగా ప్రవర్తించే వైసిపి కార్యకర్తలు యువ గళం వాలంటీర్లపై, కార్యకర్తలపై రాళ్లదాడి చేస్తున్నారని, వీటన్నిటికీ లోకేష్ బాబు ఎర్ర బుక్కులో ప్రతి ఒక్కరి జాతకాలను నమోదు చేస్తున్నారని, 2024లో నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చిన తర్వాత, ఎర్ర బుక్కు లో ఉన్న ప్రతి ఒక్కరిని న్యాయ పరిధిలోకి తీసుకువచ్చి వారిని ప్రజా కోర్టులో దోషులుగా నిలబెట్టి, అధికారులైతే సర్వీసు నుంచి డిస్మిస్ చేయించి, వైసీపీ నాయకులైతే వారికి చిప్పకూడదు తినిపిస్తానని, అది ఎన్నో రోజులు లేదని రోజులు లెక్క పెట్టుకోవాలని, అదేవిధంగా యువగళం కు అడ్డంకులు సృష్టిస్తే తొక్కుకుంటూ పోతారని ఎట్టి పరిస్థితిలో ఆగే ప్రసక్తి లేదని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్, తిరువూరు మండల ప్రధాన కార్యదర్శి మర్సకట్ల కుమార్, కొమ్మినేని రాజేష్ ఖన్నా, తెలుగు యువత కార్యదర్శి సుగ్గల శ్రీకాంత్, 20 వార్డు నాయకులు తోట వెంకటేశ్వరరావు, పాల్గొన్నారు.

## ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలి



- క్లస్టర్, బూత్ కమిటీ, యూనిట్ ఇన్చార్జిలకు గ్రామ టీడీపీ అధ్యక్షులకు అవగాహన సదస్సు
- రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట (చైతన్యరథం) : స్థానిక గోకవరం రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో రాబోయే ఎన్నికల్లో టీడీపీ అనుసరించవలసిన విధానాలపైన, నియోజవర్గంలో జరుగుతున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ పైన ఈ రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పైన తెలుగుదేశం పార్టీ క్లస్టర్, బూత్ కమిటీ ఇన్చార్జిలకు, గ్రామ టీడిపి అధ్యక్షులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పరిశీలకులుగా రాష్ట్ర టిడిపి కార్యాలయం నుండి ఎలక్షన్ మేనేజ్మెంట్ స్టేట్ కోఆర్డినేటర్ రాజశేఖర్ రాబిన్ శర్మ టీం జిల్లా కోఆర్డినేటర్ గోపి హాజరై ఎల్ఈడి స్క్రీన్ పై ప్రజెంటేషన్ ఇచ్చి తెలుగుదేశం పార్టీ శ్రేణులకు అవగాహన కల్పించారు. బూత్ కమిటీ ఇన్చార్జిలకు ఐడెంటి కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 45 రోజుల పాటు ప్రజల్లో తిరుగుతూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ విస్తృత ప్రచారం నిర్వహిం చాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో కూడా విజయదశమి నాటికి సంపూర్ణంగా ఇవ్వడానికి చంద్రబాబు కసరత్తు చేస్తున్నారని వైసిపి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కరెంటు చార్జీలపై బాదుడు, కరెంటు కోతలు, నిరుద్యోగులను ఏ విధంగా మోసం చేశాడని అంశాలను ప్రచారం చేసి రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యంగా బూత్ కమిటీలు యూనిట్ కమిటీలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని కూడా కుటుంబ సాధికారత సారదులుగా నియమితులైనటువంటి వారు కూడా వారి బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని సోషల్ మీడియా వేదికగా అందరూ మన టిడిపి యాప్ ఫేస్బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు కోర్పు లచ్చయ్య దొర,ఎస్వీఎస్ అప్పలరాజు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, క్లస్టర్ ఇన్చార్జులు కన్నబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు రేఖ బుల్లి రాజు, సలాపు నల మహారాజు, గో దే బాలగణేశ్వరరావు, దిడ్డి శ్రీను బూత్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ టిడిపి అధ్యక్షులు, మహిళా కమిటీ సభ్యులు, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ సహకారంతో మంగళగిరిలో..
## 8 మంది చిరు వ్యాపారులకు టిఫిన్ తోపుడు బండ్లు పంపిణీ



- ఇద్దరికి టిఫిన్ బండ్లు, ఆరుగురికి తోపుడు బండ్లు అందజేసిన స్థానిక నాయకులు

మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణంలోని 8 మంది చిరు వ్యాపారులకు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సహకారంతో టిఫిన్, తోపుడు బండ్లు పంపిణీ చేశారు. బుధవారం సాయంత్రం కుప్పురావు కాలనీ వద్ద స్థానిక నాయకులు బండ్లను లబ్ధిదారులకు అందజేశారు. బుడగా నాగశ్రీనుకుమారి, వెనిగళ్ళ ఆదిలక్ష్మిలకు టిఫిన్ బండ్లు అందించగా, పసుపులేటి సూర్యకాంతం, బుర్గాపు సంధ్య, షేక్ రబ్బాని, ఊట్ల కుమారస్వామి, దండిగిరి రమణయ్య, మల్లెల ఆదెమ్మలకు తోపుడు బండ్లు అందజేశారు. వీరంతా నారా లోకేష్‌కు అర్జీల రూపంలో తమకు బండ్లు అందించాలని విన్నవించుకోగా వెంటనే స్పందించిన ఆయన స్థానిక నాయకుల చేతులమీదుగా బండ్లు అందజేయించారు. బండ్లను ఉచితంగా అందజేయడం పట్ల నారా లోకేష్ లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ నియోజకవర్గంలో పేద, బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వివిధ సంక్షేమ కార్యక్రమాల ద్వారా సహాయ సహకారాలు చేస్తూ అండగా ఉంటారని, ఇప్పటికే ఎందరో చిరు, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు, ఇస్త్రీ, టిఫిన్ బండ్లు ఉచితంగా అందజేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని అన్నారు.

## ఓటమి భయంతోనే విద్రోహక చర్యలకు పాల్పడుతున్న వైసీపీ

- గన్నె ప్రసాద్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి



విజయవాడ (చైతన్యరథం) : నారా లోకేష్ యువగళం పాదయాత్ర భీమవరంలో పర్యటిస్తున్న నేపథ్యంలో పోలీసుల ఎదుటే వైసీపీ మూకలు రాళ్ళ, సీసాలు దాడిని చేస్తున్న నిలువరించే ప్రయత్నం చేయక పోవడం సిగ్గు చేటని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నె ప్రసాద్ దుయ్యబట్టారు. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ఆటవిక, అరాచక పాలనకు జగన్ మోహన్ రెడ్డి తెర తీశాడు. నారా లోకేష్ పాదయాత్రను ఎంత అణిచివేయాలని చూస్తే తెలుగుదేశం అంతే స్థాయిలో ప్రతిఘటిస్తుంది. దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరి పైనా, దాడికి కుట్ర పన్నిన వారి పైనా కేసులు నమోదు చేసి తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని గన్నె అన్నారు.

# యువగళం.. జగన్ పాలనకు మంగళం పాడే యాత్ర

- కుట్ర పన్ని దాడి చేసిందే కాకుండా ఎదురు కేసులా?
- వైసీపీ కార్యకర్తల్లా ప్రవరిస్తున్న పోలీస్ అధికారులు జాగ్రత్త: ప్రత్తిపాటి



**చిలకలూరిపేట (చైతన్యరథం) :** యువగళం.. జగన్ పాలనకు మంగళం పాడే యాత్ర అని.. అందుకే తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో యాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. జగన్ రాక్షస పాలనలో మరోసారి బాధితులే నిందితులు అయ్యారని.. కుట్ర పన్ని వైసీపీ అల్లరిమూకలు, గూండాలు దాడిచేస్తే యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. అర్ధరాత్రి క్యాంపుపై దాడి చేయడమే కాకుండా అరెస్టులేంటని.. రాళ్లదాడిలో గాయపడిన వాలంటీర్లకు వైద్యం చేయించాల్సింది పోయి పోలీస్ వాహనాల్లో తిప్పడమేంటని ప్రశ్నించారు.

దాడి జరిగినప్పుడేమో పోలీసులు అల్లరిమూకలకు అండగా నిలిచారని.. దాడి తర్వాత ప్రాణ రక్షణ కోసం ప్రయత్నించిన వారిపై కేసులు పెట్టారని.. ఇంతకంటే దారుణం, దుర్మార్గం ఇంకేమైనా ఉంటుందా? అని ప్రశ్నించారు. యువగళం కార్యకర్తలకు ఏమైనా జరిగితే వైకాపా ప్రభుత్వానిదే బాధ్యత అని హెచ్చరించారు. యువగళం కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రను భగ్నం చేసేందుకు మొదట్నుంచి సీఎం జగన్ కుట్ర పన్నుతున్నట్లు ఎన్నోసార్లు లేవనెత్తామని.. భీమవరంలో జరిగిన ఘటనతో మా ఆందోళనలు నిజమేనని తేలిందని అన్నారు. పాదయాత్ర జరిగిన 10 జిల్లాల్లో జరగని దమనకాండకు ప్రశాంతమైన గోదావరి జిల్లాల్లో పాల్పడటం హేయమని అభిప్రాయపడ్డారు. ఇదే విధంగా కుట్రలు చేసి గోదావరి జిల్లాల్లోనే అమరావతి మహా పాదయాత్రను అడ్డుకున్నారని.. యువగళం యాత్రను కూడా ఆపేందుకు రకరకాలుగా వైసీపీ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కవ్వింపు చర్యలకు పాల్పడిన వైసీపీ గూండాలను వదిలేసి యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం ఏకపక్ష పోలీసింగ్‌కు నిదర్శనమని... ఈ అరాచకాలు, అమానుషాలకు కాలంచెల్లే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. తెలుగుదేశం పాలనలో చంద్రబాబు కనుసైగ చేస్తే జగన్ పాదయాత్ర చేసేవారా? అని ప్రశ్నించారు. యువగళం పూర్తయితే వైసీపీ పాలన అంతం అవుతోందని సీఎం జగన్ సహా వైకాపా నేతలంతా భయపడుతున్నారని అభిప్రాయపడ్డారు. ఇకనుంచైనా పోలీసులు వైసీపీ కార్యకర్తల్లా కాకుండా చట్టబద్ధంగా ప్రజలకు రక్షణగా ఉండాలని.. వైసీపీ కార్యకర్తల్లా ప్రవరిస్తున్న పోలీస్ అధికారులు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఇంకొన్ని నెలల్లోనే వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ తథ్యమని స్పష్టం చేశారు.

# వైసీపీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు

- వాలంటీర్లను తక్షణమే విడుదల చేయాలి
- యార్లగడ్డ సుచిత్ర డిమాండ్



పెనమలూరు (చైతన్యరథం): యువగళం పాదయాత్రపై వైసీపీ గుండాల దాడిని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి యార్లగడ్డ సుచిత్ర ఖండించారు. రాష్ట్రంలో వైసీపీ నాయకుల రౌడీయిజం పరాకాష్టకు చేరిందని, లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. నాడు జగన్‌రెడ్డి పాదయాత్రకు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయిలో భద్రత కల్పించడం జరిగిందని, నాడు తాము కూడా ఇలా పదే పదే కవ్వింపు చర్యలకు పాల్పడితే జగన్ స్వేచ్ఛగా పాదయాత్ర చేసేవారా? అని ప్రశ్నించారు.

లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న ప్రజాధారణ చూడలేక దాడులకు పాల్పడటం దుర్మార్గమన్నారు. యువగళంపై వైసీపీ రౌడీల దాడి హేయమైన చర్య అన్నారు. బాధితులపైనే కేసులు పెట్టి అరెస్టు చేయడం పోలీస్ వ్యవస్థ సిగ్గు పడాలన్నారు.

వైసీపీ రాళ్ల దాడిలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించడం దుర్మార్గమని, రెచ్చగొట్టి, దాడి చేసిన వారిపై చర్యలు ఎందుకు తీసుకోలేదని నిలదీశారు. రాష్ట్రంలోని పోలీసులు వైసీపీ కార్యకర్తల్లాగా వ్యవహరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. అరెస్టు చేసిన యువగళం వాలంటీర్లను తక్షణమే విడుదల చేయాలని సుచిత్ర డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో జగన్ రెడ్డి, వైసీపీ గూండాలు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె హెచ్చరించారు.

# సాగనిస్తే పాదయాత్ర లేకపోతే దండయాత్రే

- రాళ్లదాడిని ఖండిస్తూ గుంటూరులో ఆందోళన వ్యక్తం చేసిన మొహమ్మద్ నసీర్



**గుంటూరు (చైతన్యరథం) :** ఉమ్మడి గోదావరి జిల్లా భీమవరంలో మొన్న రాత్రి యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌పై వైసీపీ ముకల రాళ్ల దాడిని, యువగళం వాలంటీర్ల అక్రమ అరెస్టును ఖండిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. టీడీపీ, కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో పలువురు మైనారిటీ నాయకులైన జమీర్, రెహ్మాన్, ఖాసీం వలి, వాటర్ ట్యాంక్ ఎక్కి తమన నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా మోహమ్మద్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ... లోకేష్‌పై వైసీపీ ముకలు దాడి చేస్తుంటే పోలీసు వ్యవస్థ ఏం చేస్తుందని ప్రశ్నించారు. లండన్‌లో ఉన్న జగన్‌రెడ్డి ఆదేశాలు మేరకే లోకేష్ యువగళంపై దాడి జరిగిందన్నారు. మీరు సాగనిస్తే పాదయాత్ర... లేకపోతే... దండయాత్రే అవుతుందన్నారు. టీడీపీ కార్యకర్తలు రాబోయే రోజుల్లో అక్రమ అరెస్టులకు భయపడబోరని, సైకోలు కవ్వింపు చర్యలకు పాల్పడితే దీటుగా సమాధానం చెబుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భారతి, కోసూరి సతీష్ , హఫీజ్,కొనకళ్ల సత్యం, ఖుద్దూస్, పోటీబండ్ల బలరాం, శ్రీను నాయక్, అఫ్రోజ్, నరేంద్ర, ఉస్మాన్, వజ్జా లక్ష్మి, ముప్పా శైలజ,మహంకాళి నరసింహారావు, గోళ్ళ ప్రభాకర్,మల్లింపూడి శ్రీను, ఆదామ్, గుడిపల్లి నవీన్, కరీముల్లా, రియాసత్, అదిల్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల నియోజకవర్గం వేంపల్లిలో వైసీపీకి ఝలక్

- టీడీపీలో చేరిన పలువురు వైసీపీ కార్యకర్తలు



**పులివెందుల (చైతన్యరథం):** పులివెందుల నియోజకవర్గంలో వైసీపీకి ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఝలక్ ఇచ్చారు. ఇప్పటికే పలువురు వైసీపీ కార్యకర్తలు ఆ పార్టీకి రాంరాం చెప్పి టీడీపీలో చేరగా... తాజాగా మరికొంత మంది బుధవారం బీ.టెక్ రవి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. నియోజకవర్గంలోని వేంపల్లి మండలంలోని అల్రెడ్డిపల్లి, తూపల్లి గ్రామంలోని దేశం గోపినాథ్‌రెడ్డితో పాటు 120మంది వరకు టీడీపీలో చేరారు. వారికి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బీటెక్ రవి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసీపీ పాలనపై ప్రజలకు నమ్మకంపోయిందని, రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నమ్మి పలువురు పార్టీలో చేరడం సంతోషించదగ్గ విషయమన్నారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడం ఖాయమని పులివెందులలో ఈసారి టీడీపీ జెండా ఎగురవేస్తామని బీటెక్ రవి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల మొహమ్మద్ దర్బార్, మండల కన్వీనర్ మునిరెడ్డి, ఎస్.ఎమ్.డీ షబ్బీర్, బాలసోమిరెడ్డి, జగన్నాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో బరితెగిస్తున్న వైసీపీ సైకోలు

## - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు పశ్చిమ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌ను తన సైకో మనస్తత్వంతో ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్న జగన్‌రెడ్డి విధానాలను, వైఫల్యాలను, దుర్మార్గాలను యువగళం పాదయాత్ర ద్వారా ఎండగడుతున్న నారా లోకేష్ పై వైసీపీ రౌడీ షీటర్ల ద్వారా దాడులు చేపిస్తున్న జగన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లాలో యువగళం పాదయాత్రలో ఉన్న లోకేష్‌పై వైసీపీ శ్రేణులు దాడి, యువగళం వాలంటీర్లను పోలీసులు అక్రమ అరెస్టులు చేయటాన్ని నిరసిస్తూ... నల్లచెరువు 3బొమ్మల సెంటర్లో కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలనీ నినాదాలు చేశారు.

ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ... యువగళం ప్రజాగళంగా మారడాన్ని జగన్మోహన్ రెడ్డి, వైసీపీ సైకోలు ఓర్చుకోలేక దాడులు చేస్తున్నారని అన్నారు. ప్రశాంతమైన పశ్చిమగోదావరి జిల్లాలో గతంలో ఎన్నడూ లేని విధంగా పులివెందుల ఫ్యాక్షనిజాన్ని వైసీపీ సైకోలు సృష్టిస్తున్నారని అన్నారు. లోకేష్ కు పోలీసులు ఇచ్చిన రూట్ లో పాదయాత్ర చేస్తే అక్కడ వైసీపీ సైకోలను పోలీసులు ఎందుకు అనుమతించారు? సీఎం సభలు, సమావేశాలకు టీడీపీ జెండాలతో మేం వెళితే పోలీసులు ఊరుకుంటారా?... పాదయాత్ర మధ్యలోకి వైసీపీ జెండాలతో వచ్చి లోకేష్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తుంటే పోలీసులు ఎందుకు అనుమతించారు? లోకేష్‌పై వైసీపీ కార్యకర్తలు రాడ్లు, సీసాలు, కర్రలతో దాడికి దిగితే పోలీసులు ఎందుకు నిరోధించలేదు? ముఖ్యమంత్రి సభలు, పర్యటనలు ఉంటే టీడీపీ వాళ్లను హౌస్ అరెస్టులు, 30యాక్టు అంటూ నిర్బంధించే పోలీసులు... భీమవరంలో జరిగిన ఘటనకు ఏం సమాధానం చెబుతారు? అని ప్రశ్నించారు. వైసీపీ అరాచకవాదులు అలజడి సృష్టించబోతున్నారని ఎస్పీ, డీఎస్పీలకు సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదు. భవనాల మీద నుండి సీసాలు, మద్యం సీసాలను ముందుగా పెట్టుకుని మారణహోమం సృష్టించేందుకు యత్నించారు. పోలీసుల కనుసన్నల్లోనే ముందస్తు ప్రణాళికతోనే పాదయాత్రపై దాడికి వైసీపీ గూండాలు రెచ్చిపోయారు. జగన్ పాదయాత్ర చేసిన సమయంలో మేం ఇలాగే చేసి ఉంటే ముఖ్యమంత్రి అయ్యేవాడా? ఆత్మపరిశీలన చేసుకోవాలి.

లోకేష్ పై దాడికి యత్నించిన వారిని ప్రతిఘటించిన వలంటీర్లను అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టు చేసిన వారిని ప్రైవేటు స్థలాలకు తీసుకెళ్లడం దుర్మార్గం. 16కేసుల్లో ముద్దాయిగా ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉండాలో రాష్ట్రంలో శాంతిభద్రతలు అలాగే ఉన్నాయి. సర్వే సంస్థలు వైసీపీ ఓటమి తప్పదని ఇచ్చిన రిపోర్టులపై జగన్ ఆందోళనతోనే ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తినేని రాజేష్, మానం శ్రీనివాస్, ఈరెంటి వరప్రసాద్, డాక్టర్ కల్పన, మొహమ్మద్ రఫీ, తన్నీరు కృష్ణ, జాఫర్, రబ్బానీ, విజయలక్ష్మి, కసుకుర్తి హనుమంతరావు, అప్పారావు, లాల్ వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సాగిస్తున్న దమనకాండకు స్వస్తిపలికే రోజు దగ్గరలోనే ఉంది

- యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం దుర్మార్గం
- టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్



**గుంటూరు (చైతన్యరథం):** టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రతో వైసీపీ వెన్నులో వణుకుపుడుతోందని, అందుకే దాడులకు పాల్పడుతూ కవ్వింపు చర్యలకు దిగుతున్నారని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో వైసీపీ నాయకుల అరాచకాలు శృతి మించిపోతున్నాయని, యువగళం పాదయాత్రకు ఆటంకం కలిగించేలా వైసీపీ రౌడీ మూకలు రెచ్చగొడుతున్నారని అన్నారు. వైసీపీ కవ్వింపు చర్యలను పోలీసులు ఖండించకపోగా ప్రేక్షకపాత్ర వహించడం బాధాకరమన్నారు. అర్ధరాత్రి సమయంలో యువగళం వాలంటీర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని, వైసీపీ వాళ్లపై కేసులు అరెస్టులు ఉండవా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఉందా? అని ప్రశ్నించారు. యువగళం శ్రేణులపై దాడి చేసి అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడం జగన్ రెడ్డి సైకో తనానికి అద్దం పడుతోందన్నారు. టీడీపీ శ్రేణులపై జగన్ ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు స్వస్తి పలికే రోజు త్వరలోనే ఉన్నాయన్నారు.

# కొత్త పార్లమెంట్ భవనంలో ప్రత్యేక సమావేశాలు

## మోడీ సర్కార్ సంచలన నిర్ణయం..

ఢిల్లీ : వన్ నేషన్.. వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికలు) బిల్లు, కామన్ సివిల్ కోడ్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు ఇలా అనేక కీలక అంశాలపై చర్చించేందుకే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించబోతోందని ప్రచారం జరిగింది. అంతేకాదు ఈ ప్రత్యేక సమావేశాల్లోనే కేంద్ర ప్రభుత్వం దేశం పేరును ఇండియా స్థానంలో భారత్‌గా మారుస్తూ తీర్మానం చేయబోతోందని కూడా కథనాలు వెలువడుతున్నాయి. అంతేకాకుండా, అనేక రాజ్యాంగ సవరణలు కూడా చేపడతారని, ఇంకా ఎన్నో సంచలనాలు జరగబోతున్నాయని ప్రచారం జరుగుతున్న తరుణంలో ఆసక్తికర అప్‌డేట్స్ వెలుగులోకి వచ్చాయి. అయితే, పార్లమెంటు సమావేశాలకు సంబంధించిన తేదీలను కూడా కేంద్ర వెల్లడించింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఈనెల 18 నుంచి 22 వరకు జరుగుతాయని పేర్కొంది.

ఈ నెల 18 నుంచి 22 వరకు.. ఐదు రోజుల పాటు జరగబోయే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో తాజాగా వచ్చిన ఆసక్తికర సమాచారం ఏంటంటే.. అమృత కాలంలో కొత్త పార్లమెంట్ భవనంలో సమావేశాలు ప్రారంభించుకోవడమే మోదీ ఒన్ అండ్ ఓన్లీ అజెండా అని పేర్కొంటున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 18న పార్లమెంట్ పాత భవనంలో ఈ ప్రత్యేక సమావేశాలు ప్రారంభం కానున్నాయి. యి. వినాయక చవితిని పురస్కరించుకొని సెప్టెంబర్ 19 నుంచి ఈ సమావేశాలను కొత్త భవనంలోకి మారుస్తారు. అయితే, కొత్త పార్లమెంట్ భవనంలో వినాయక చవితి సందర్భంగా 18న ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతాయి.



ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలపై ప్రధాని మోదీకి సోనియా గాంధీ లేఖ

సెప్టెంబర్ 18 నుంచి 22 వరకూ నిర్వహించే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండా వివరాలను కోరుతూ ప్రధాని నరేంద్ర మోదీకి కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ బుధవారం లేఖ రాశారు. 9 కీలక అంశాలపై చర్చకు సమయం కేటాయించాలని కూడా ఆమె ప్రధానిని కోరారు. ఇతర రాజకీయ పార్టీలను సంప్రదించకుండానే సెప్టెంబర్ 18 నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఈ లేఖలో సోనియా గాంధీ ప్రస్తావించారు. అసలు ఈ సమావేశాల అజెండా ఏంటో తమకెవరికీ తెలియదని ఆమె పేర్కొన్నారు.



పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండాను ప్రభుత్వం వెల్లడించాలని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని విపక్ష ఇండియా కూటమి కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. మహిళా రిజర్వేషన్ల బిల్లును సత్వరమే ఆమోదించాలని కూడా విపక్షాలు పట్టుబట్టాయి.

పార్లమెంట్ సమావేశాల్లో అదానీ అంశాన్ని కూడా ప్రస్తావించాలని విపక్ష పార్టీలు నిర్ణయించాయి. భోపాల్‌లో తదుపరి భేటీ సందర్భంగా మధ్యప్రదేశ్‌లో ఇండియా కూటమి పార్టీల తొలి ర్యాలీని నిర్వహించాలని కూడా నిర్ణయం తీసుకున్నాయి. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే నివాసంలో జరిగిన డిన్నర్ భేటీలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై విపక్ష పార్టీలు చర్చించాయి. అజెండా వెల్లడించకుండా మోదీ సర్కార్ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించడం సరైంది కాదని భేటీ అనంతరం ఖర్గే పేర్కొన్నారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, మణిపూర్, చైనా దురాక్రమణ, కాగ్ నివేదికలు, స్కామ్‌లు, వ్యవస్థల నిర్వీర్యం వంటి కీలక అంశాలపై చర్చను పక్కదారి పట్టించేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

## యూపీలో ఉదయనిధి స్టాలిన్, ప్రియాంక్ ఖర్గేలపై కేసు నమోదు

లక్నో (ఉత్తర ప్రదేశ్) : మతపరమైన మనోభావాలను గాయపరచారనే ఆరోపణలపై డీఎంకే నేత, తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్, కాంగ్రెస్ నేత, కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గేలపై ఉత్తర ప్రదేశ్ పోలీసులు కేసు నమోదు చేశారు. వీరిద్దరూ తమ మనోభావాలను దెబ్బతీశారని న్యాయవాదులు హర్ష్ గుప్తా, రామ్ సింగ్ లోధీ చేసిన ఫిర్యాదులపై ఈ చర్య తీసుకున్నారు.
'సనాతన ధర్మ నిర్మూలన' పేరుతో తమిళనాడు అభ్యుదయ రచయితలు, కళాకారుల సంఘం చెన్నైలో గత వారం ఓ సమావేశాన్ని నిర్వహించింది. ఉదయనిధి స్టాలిన్ ఈ సమావేశంలో మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియా, కరోనా వంటి రోగాలతో పోల్చారు. వీటిని కేవలం వ్యతిరేకించలేమని, అంతం చేయాలని, నిర్మూలించాలని, అదే విధంగా సనాతన ధర్మాన్ని కూడా నిర్మూలించాలని అన్నారు. దీనిపై వివాదం రేగిన తర్వాత కూడా ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవడానికి నిరాకరించారు. మరోవైపు కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే (కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కుమారుడు) మాట్లాడుతూ, ఉదయనిధి స్టాలిన్‌కు మద్దతిచ్చారు. సమానత్వాన్ని ప్రోత్సహించని ఏ మతమైనా, మానవుడిగా హుందాగా జీవించేందుకు భరోసానివ్వని ఏ మతమైనా, తన దృష్టిలో మతం కాదని చెప్పారు. ఉదయనిధి, ప్రియాంక్ వ్యాఖ్యల కారణంగా తమ మనోభావాలు దెబ్బతిన్నాయని ఆరోపిస్తూ హర్ష్ గుప్తా, రామ్ సింగ్ లోధీ ఉత్తర



ప్రదేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి వ్యాఖ్యలతో కూడిన మీడియా కథనాలను ఫిర్యాదులకు జత చేశారు. ఉత్తర ప్రదేశ్‌లోని రామ్‌పూర్ పోలీసులు ఈ ఫిర్యాదులను స్వీకరించి, ఉదయనిధి, ప్రియాంక్‌లపై బుధవారం కేసు నమోదు చేశారు. ఐపీసీ సెక్షన్ 153ఏ (వేర్వేరు మత సముదాయాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడం), ఐపీసీ సెక్షన్ 295ఏ (మతపరమైన మనోభావాలను భంగపరచేందుకు ఉద్దేశపూర్వకంగా, దుశ్చర్యలకు పాల్పడటం) ప్రకారం ఆరోపణలను నమోదు చేశారు.
ఇదిలావుండగా, ఉదయనిధి స్టాలిన్‌పై చర్య తీసుకోవాలని కోరుతూ దాదాపు 260 మంది ప్రముఖులు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు లేఖ రాశారు. ఈ లేఖపై సంతకాలు చేసినవారిలో విశ్రాంత న్యాయమూర్తులు, పదవీ విరమణ పొందిన ఉన్నతాధికారులు కూడా ఉన్నారు.

## చంద్రునిపై చంద్రయాన్-3 ల్యాండర్‌ను గుర్తించిన నాసా ఉపగ్రహం..

న్యూఢిల్లీ: ఇస్రో చంద్రయాన్-3లో చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్‌గా ల్యాండయిన ల్యాండర్ విక్రమ్, దాదాపు 14 రోజులపాటు పరిశోధనలు చేపట్టిన ప్రజ్ఞాన్ రోవర్ ప్రస్తుతం చంద్రుడిపై చీకటి కావడంతో స్లీప్ మోడ్‌లో ఉన్నాయి. మళ్లీ సూర్యోదయం అయితేగానీ ఆ రెండూ యాక్టివ్ అవుతాయో లేదో క్లారిటీ వస్తుంది. ఈ నేపథ్యంలో అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ నాసా ఆసక్తికరమైన ఫొటో తీసింది. నాసాకు చెందిన స్పేస్‌క్రాఫ్ట్ 'ది లూనార్ రికన్నైసెన్స్ ఆర్బిటర్' చంద్రుడి దక్షిణధ్రువంపై ఉన్న ల్యాండర్ విక్రమ్‌ను గుర్తించి ఫొటో తీసింది. ఇటీవలే తీసిన ఈ ఫొటోని ఎక్స్ (ట్విటర్) వేదికగా నాసా షేర్ చేసింది. " ఇస్రో చంద్రయాన్-3 23 ఆగస్టు 2023న చంద్రుడి దక్షిణ ధ్రువానికి 600 కిలోమీటర్ల దూరంలో దిగింది" అని ట్వీట్ ద్వారా పేర్కొంది. నాసా ఎల్‌ఆర్‌ఓ కెమెరా వాలు వీక్షణలో (42 డిగ్రీల స్లీవ్ యాంగిల్) ఈ ఫొటో తీసింది. ల్యాండర్ విక్రమ్ చుట్టూ ప్రకాశవంతంగా కనిపిస్తోందని పేర్కొంది. కాగా మేరీల్యాండ్‌లోని గ్రీన్‌ల్యాండ్ నుంచి ఎల్‌ఆర్‌వోను నాసాకు చెందిన గొడ్డార్డ్ స్పేస్ ఫ్లైట్ సెంటర్ నిర్వహిస్తుంటుంది.




## ఒక్క బిస్కెట్ తక్కువ ఉందని.. రూ.లక్ష జరిమానా వేసిన కోర్టు

సాధారణంగా సన్‌ఫీస్ట్ బిస్కెట్ ప్యాకెట్‌లో ఎన్ని బిస్కెట్లు ఉంటాయో మీకు తెలుసా.. ఎప్పుడైనా బిస్కెట్ ప్యాకెట్ కొని వాటిలో ఎన్ని ఉంటాయో లెక్కపెట్టారా.. కనీసం ప్యాకెట్‌పై బిస్కెట్ల సంఖ్య, తయారుచేసిన డేట్ గమనించారా.. అంటే చాలామంది లేదు అనే సమాధానం మాత్రమే ఇస్తారు. కానీ ఓ వినియోగదారుడు తాను కొనుగోలు చేసిన ఓ బిస్కెట్ ప్యాకెట్‌ను మొత్తం గమనించాడు. దీంతో రేపర్‌పై రాసిన బిస్కెట్ల సంఖ్య ప్రకారం ప్యాకెట్‌లో ఉన్న బిస్కెట్లలో ఒకటి తక్కువగా ఉందని ఏకంగా ఆ బిస్కెట్ ప్యాకెట్ తయారుచేసిన కంపెనీపై ఎఫ్‌ఎంసీజీ కోర్టులో కేసు పెట్టాడు. దీంతో ఈ కేసును విచారించిన వినియోగదారుల ఫోరం కోర్టు కంపెనీకి రూ.లక్ష జరిమానా విధించింది.



చెన్నైలోని ఎంఎండీఏ మాథుర్ ప్రాంతానికి చెందిన పి.ఢిల్లీబాబు అనే వ్యక్తి 2021, డిసెంబర్ నెలలో స్థానికంగా ఉండే ఓ రిటైల్ షాప్ నుంచి రెండు ప్యాకెట్ల సన్‌ఫీస్ట్ మేరీ లైట్ బిస్కెట్లను కొనుగోలు చేశాడు. అయితే ఒక ప్యాకెట్‌లో 16 బిస్కెట్లకు బదులు 15 బిస్కెట్లు మాత్రమే కనిపించాయి. తనను ఎందుకు మోసం చేశారంటూ షాపు యజమానిని ప్రశ్నించాడు. అతడి నుంచి సరైన స్పందన రాకపోవడంతో ఐటీసీ లిమిటెడ్‌ను మెయిల్ ద్వారా సంప్రదించాడు. అక్కడి నుంచి కూడా వినియోగదారుడికి సరైన సమాధానం రాలేదు. దీంతో ఏకంగా వినియోగదారుల ఫోరం కోర్టులో ఫిర్యాదు చేశాడు. 76 గ్రాములు ఉండాల్సిన ప్యాకెట్ 74 గ్రాములు మాత్రమే ఉందని తెలిపాడు. అటు ఐటీసీ రోజుకు సుమారు 50 లక్షల బిస్కెట్ ప్యాకెట్లను తయారుచేస్తోందని.. ఒక ప్యాకెట్‌లో ఒక బిస్కెట్ తక్కువ పెట్టడం ద్వారా ఐటీసీ వినియోగదారులను మోసం చేస్తోందని ఢిల్లీబాబు ఆరోపించాడు. ఒక్కో బిస్కెట్ 75 పైసలు ఉంటుందని.. ఈ లెక్కన రోజుకు రూ.29 లక్షల మోసం జరుగుతోందని అతడు కోర్టుకు వివరించాడు. అయితే ఈ వాదనను ఐటీసీ ఖండించింది. బరువు ఆధారంగానే తాము బిస్కెట్ ప్యాకెట్లను తయారుచేస్తామని.. కావాలని జరిగిన తప్పు కాదని ఐటీసీ వివరణ ఇచ్చింది. కానీ వినియోగదారుడి ఆరోపణతో సంతృప్తి చెందిన కోర్టు చివరకు ఐటీసీ కంపెనీకి రూ.లక్ష జరిమానా విధించింది. నిర్దిష్ట బ్యాచ్‌లో తక్కువ బిస్కెట్లు ఉన్న ప్యాకెట్ల విక్రయాలను వెంటనే నిలిపివేయాలని ఆదేశించింది.

## మళ్లీ ఊపందుకున్న మరాఠా రిజర్వేషన్ల ఉద్యమం..

- పోలీసుల లాఠీచార్జిపై ప్రభుత్వం తరఫున ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ క్షమాపణ

మహారాష్ట్ర : రిజర్వేషన్ల కోసం మహారాష్ట్రలో మరాఠాలు చేస్తున్న ఆందోళన రోజు రోజుకూ తీవ్రమవుతోంది. మూడు రోజుల క్రితం జాల్నా జిల్లాలో పోలీసుల లాఠీచార్జిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరిగాయి. పుణె జిల్లాలోని బారామతి పట్టణంలో వివిధ మరాఠా సంఘాలు పెద్దయెత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహించాయి. ఇప్పటివరకు 20కిపైగా బస్సులను ఆందోళనకారులు దగ్ధం చేశారు. ఆందోళనకు దిగిన నిరసనకారులపై పోలీసులు లాఠీచార్జి జరపడంపై ప్రభుత్వం తరఫున ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ నాడు క్షమాపణ చెప్పారు. మహారాష్ట్రలో మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆందోళనలు తీవ్రమవుతున్నాయి. అహ్మద్‌నగర్, ఔరంగాబాద్, పర్భని, హింగోలి, జల్నా, నాందేడ్, ధారాశివ్ జిల్లాల్లో పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నాయి. బహిరంగ సభలు, ర్యాలీలు, బంద్‌లతో ఆయా జిల్లాలు అట్టుడుకుతున్నాయి.



## పుతిన్, కిమ్ జోంగ్ ఉన్ భేటీ వార్తలపై

# అమెరికా, దక్షిణ కొరియాల్లో ఆందోళన

వాషింగ్టన్: ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సమావేశమయ్యేందుకు ఈ నెలలో మాస్కో వెళ్తున్నట్లు అమెరికా అధికార వర్గాలు తెలిపాయి. యుక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యాకు కావాల్సిన అయుధాలను ఉత్తర కొరియా సరఫరా చేసే అవకాశాలపై ఈ ఇరువురు నేతలు చర్చించనున్నారని అధికారులు తెలిపారు. కానీ, చర్చలు ఎక్కడ జరగబోతున్నాయన్న దానిపై స్పష్టత లేదు. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు భారీ భద్రత ఉండే రైలులో కిమ్ రష్యాకు వెళ్లనున్నారని తెలిసింది. ఇరు దేశాల మధ్య అయుధాల చర్చలు చురుకుగా ముందుకు సాగుతున్నాయని తమకు సమాచారం అందినట్లు అమెరికా అధ్యక్ష భవనం చెప్పిన వెంటనే ఈ సమావేశం వార్త వెలుగులోకి వచ్చింది. ఈ వార్తలపై ఇటు అమెరికాలో, అటు దక్షిణ కొరియాలో ఆందోళన వ్యక్తమవుతోంది.

రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ఇటీవల ఉత్తర కొరియా వెళ్లినప్పుడు ఫిరంగి మందుగుండు సామాగ్రిని తమకు అమ్మేలా ఉత్తర కొరియాను ఒప్పించేందుకు ప్రయత్నం చేశారని అమెరికా జాతీయ భద్రతా మండలి అధికార ప్రతినిధి జాన్ కిర్బీ చెప్పారు. రష్యాకు ప్రస్తుతం 122 ఎంఎం, 152 ఎంఎం షెల్స్ కావాల్సి ఉంది. ఎందుకంటే, వీటి నిల్వలు ఆ దేశంలో అడుగంటిపోయాయి. ఉత్తర కొరియా వద్ద మందుగుండు సామాగ్రి నిల్వలు ఏ మేర ఉన్నాయో గుర్తించడం అంత తేలికైన విషయం కాదు. ఎందుకంటే, ఉత్తర కొరియా తన అయుధాలు, మందుగుండు సామాగ్రి నిల్వల విషయంలో చాలా రహస్యంగా వ్యవహరిస్తోంది. కిమ్, షోయిగు మధ్య జూలైలో జరిగిన సమావేశంలో ఆయుధాలను ప్రదర్శించారు. దీనిలో హ్వాసాంగ్ ఖండాతర బాలిస్టిక్ క్షిపణులు కూడా ఉన్నాయి. కరోనా మహమ్మారి తర్వాత విదేశీ అతిథులను కిమ్ తమ దేశంలోకి అహ్వానించడం ఇదే తొలిసారి.

కిమ్, పుతిన్‌లు తమ దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంచుకుంటామని వాగ్దానం చేసుకుంటూ ఒప్పందాలు కుదుర్చుకున్నారని



కిర్బీ చెప్పారు. "రష్యాతో ఆయుధ చర్చలు జరపడం ఆపేయాలని డెమొక్రాటిక్ పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా(డీపీఆర్‌కే)ను మేం కోరుతున్నాం. ప్రజాప్రయోజనాలకు కట్టుబడి ఉండాలని, రష్యాకు ఎలాంటి అయుధాలను అందించడం కానీ, అమ్మడం కానీ చేయొద్దని అభ్యర్థిస్తున్నాం" అని ఆయన తెలిపారు. రష్యాకు ఉత్తరకొరియా ఆయుధాలను సరఫరా చేస్తే ఆంక్షలు విధించడంతో పాటు అమెరికా చర్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందని కిర్బీ హెచ్చరించారు.

పుతిన్, కిమ్‌లు ఇద్దరూ చివరిసారి 2019లో కలిశారు. ఆ సమయంలో కిమ్ రష్యాలోని వ్లాదివొస్టోక్ నగరానికి రైలులో వచ్చారు. ఆయనకు అధికారులు రొట్టె, ఉప్పుతో సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. ఇదే చివరిసారి కిమ్ విదేశాలకు ప్రయాణించడం. ఆయుధాల డీల్ విషయంలో ఉత్తర కొరియా ప్రతిఫలంగా ఏం ఆశించనుందనే విషయంపై అటు అమెరికా, ఇటు దక్షిణ కొరియా రెండూ తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నాయి. అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ నిర్వహించిన మాదిరి.. రష్యా, చైనా, ఉత్తర కొరియాలు సంయుక్తంగా నౌకాదళ విన్యాసాలు చేపట్టాలని రష్యా రక్షణ మంత్రి సెర్గీ షోయిగు ప్రతిపాదించారని దక్షిణ కొరియా ఇంటెలిజెన్స్ సర్వీసు చెప్పింది. భవిష్యత్‌లో ఉత్తర కొరియాకు రష్యా అయుధాలను సరఫరా చేస్తే ఎలా అనే భయాందోళనలు దక్షిణ కొరియాలో నెలకొన్నాయి.

తమ అణు ఆయుధాల కార్యక్రమంలో పురోగతి సాధించడం కోసం అధునాతన ఆయుధాల సాంకేతికతను లేదా పరిజ్ఞానాన్ని అందించాలని రష్యా అధ్యక్షుడిని కిమ్ జోంగ్ ఉన్ కోరవచ్చనే ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి.

ఉత్తర కొరియా ఇప్పటికే హైపర్‌సోనిక్ క్షిపణులను పరీక్షించింది. ధ్వని కంటే అనేక రెట్ల వేగంతో, రాడార్ గుర్తింపు తప్పించుకుంటూ తక్కువ ఎత్తులో ఇవి ఎగురుతాయి. అలాగే, ఇతర సబ్‌మెరైన్ల నుంచి వీటిని ప్రయోగించవచ్చు. అది వ్యూహాత్మక ఒప్పందం కాకపోయినప్పటికీ ఒక లావాదేవీ తరహాలో అది పూర్తవుతుందని భావిస్తున్నారు. ఇప్పుడు రష్యాకు ఆయుధాలు అవసరం. అలాగే, ఆకలి బాధలతో అల్లాడుతున్న ఉత్తర కొరియాకు నిధులు, ఆహారం అవసరం. రష్యా తూర్పు తీరప్రాంతంలోని ఓడరేవు నగరం వ్లాదివొస్టోక్‌లో పుతిన్ - కిమ్ భేటీ జరిగే అవకాశం ఉందని ది న్యూయార్క్ టైమ్స్ తెలిపింది. గత నెల చివర్లోనే ఉత్తర కొరియా అధికారులు మాస్కోతో పాటు వ్లాదివొస్టోక్ నగరంలో పర్యటించారని ఆ పత్రిక డిప్లొమాటిక్ కరస్పాండెంట్ ఎడ్వర్డ్ వాంగ్ చెప్పారు. "వారిలో అధినేతల ప్రోటోకాల్ బాధ్యతలు చూసే అధికారులు కూడా ఉన్నారు. కాబట్టి అధికారులకు స్పష్టంగా సంకేతాలు ఉన్నాయి" అని వాంగ్ అన్నారు.

"కిమ్ తన భద్రత విషయంలో ఎప్పుడు ఎలా ఆలోచిస్తాడో అతనికే తెలియదు. కాబట్టి ఈ పర్యటన జరుగుతుందని కచ్చితంగా చెప్పలేం" అని 2006 నుంచి 2008 వరకు నార్త్ కొరియాకి బ్రిటన్ అంబాసిడర్‌గా పనిచేసిన జాన్ ఎవెరార్డ్ అభిప్రాయపడ్డారు.

## ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన టెలిస్కోప్ చైనాలో..

**- ఉత్తరార్ధ గోళంలోనే పెద్దదైన అత్యంత శక్తిమంతమైన టెలిస్కోప్**

చైనా : ఖగోళ సంకేతాలను గుర్తించే అవకాశం... అగ్రరాజ్యంగా అవతరించాలని తహతహలాడుతున్న చైనా అన్ని రంగాల్లో బలమైన ముద్ర వేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తోంది. కరోనా వల్ల ఆర్థిక రంగం పురోగతి మందగించినా మిగిలిన రంగాల్లో సత్తా చాటి ప్రపంచానికి తమ శక్తి ఏంటో చెప్పాలని భావిస్తోంది. అందుకే అంతరిక్ష రంగంలో డ్రాగన్ తన పరిశోధనలను మరింత విస్తృతం చేస్తోంది. ఇప్పటికే అంతరిక్ష రంగంలో తనదైన ముద్ర వేసుకున్న చైనా ఖగోళాన్ని మరింత శోధించేందుకు సిద్ధమైంది. ఖగోళాన్ని సర్వే చేసేందుకు ఉత్తరార్ధ గోళంలోనే అత్యంత శక్తిమంతమైన టెలిస్కోప్‌ను శరవేగంగా అభివృద్ధి చేసింది. దీని ద్వారా ఖగోళంలో అప్పటికప్పుడు జరుగుతున్న ఘటనలను పరిశీలించి పరిశోధనలు చేసేందుకు సాధ్యపడుతుందని చైనా వెల్లడించింది. అంతరిక్షం, ఖగోళాన్ని శోధించడంలో ప్రపంచంతో పోటీ పడుతున్న చైనా.. మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే సుదూర అంతరిక్షం నుంచి రేడియో సిగ్నల్స్‌ను స్వీకరించగల ప్రపంచంలో అతిపెద్ద రేడియో టెలిస్కోప్‌ను గుయిజౌ ప్రావిన్సులో డ్రాగన్ నిర్మించింది. ఇప్పుడు ఉత్తరార్ధ గోళంలోనే పెద్దదైన అత్యంత శక్తిమంతమైన టెలిస్కోప్‌ను అభివృద్ధి చేస్తోంది. అన్నీ సజావుగా సాగితే ఈ నెల మధ్యనాటికే ఇది అందుబాటులోకి వస్తుందని చైనా వెల్లడించింది. దీని ద్వారా ఖగోళంలో అప్పటికప్పుడు జరుగుతున్న ఘటనలను పరిశీలించి, పరిశోధనలు చేయడం సాధ్యపడుతుంది. దాదాపు 2.5 మీటర్ల వ్యాసంతో ఈ వైడ్ ఫీల్డ్ సర్వే టెలిస్కోప్ డబ్ల్యూఎఫ్ఎస్‌టీని రూపొందించింది. చైనా శాస్త్రసాంకేతిక విశ్వవిద్యాలయంతో పాటు చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అధీనంలోని పర్పుల్ మౌంటైన్ అబ్జర్వేటరీ ఈ భారీ టెలిస్కోప్‌ను రూపొందించాయి. డబ్ల్యూఎఫ్ఎస్‌టీ అందుబాటులోకి వస్తే పాలపుంత వెలుపల ఉన్న



సుదూర నక్షత్ర వీధులతోపాటు వివిధ గెలాక్సీ సమూహాలపై పరిశోధనలు సాగించేందుకు వీలుపడుతుంది. అంతేకాకుండా ఖగోళ సంకేతాలను గుర్తించేందుకు ఈ టెలిస్కోప్‌ని ఉపయోగించుకోవచ్చు. భూ ఉత్తరార్ధ గోళంలోనే ఇది ఒక శక్తిమంతమైన టెలిస్కోప్‌గా అవతరిస్తుందని ప్రాజెక్టు చీఫ్ డిజైనర్ కాంగ్ జు తెలిపారు. ఈ టెలిస్కోప్ అందుబాటులోకి వస్తే చైనా భూభాగానికి సమీపంలో ఉన్న ఖగోళ వస్తువులు, సిగ్నల్స్‌పై పూర్తి స్థాయిలో దృష్టిసారించేందుకు అవకాశం ఉంటుంది. జులై 2019లోనే లెంఘు పట్టణంలో ఈ డబ్ల్యూఎఫ్ఎస్‌టీ టెలిస్కోప్ నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ పట్టణం 4000 మీటర్ల విస్తీర్ణంలో ఉంటుంది. అంతేకాకుండా ఈ పట్టణం అరుణ గ్రహం ఉపరితలాన్ని పోలి ఉండటంతో దీనిని చైనా మార్స్ క్యాంప్ అని పిలుస్తారు. లెంఘు పట్టణం పీఠభూమి ప్రాంతంలో ఉండటం వల్ల స్థిరమైన వాతావరణ పరిస్థితులు ఉంటాయి. రాత్రి పూట ఆకాశం నిర్మలంగా ఉండి పరిశోధనలకు వీలుగా ఉంటుంది. అందుకే టెలిస్కోప్‌ను అక్కడ చైనీయులు నిర్మించారు.

## బ్రిటన్‌కు మేలు జరిగితేనే భారత్‌తో వాణిజ్య ఒప్పందం : రిషి సునక్



బ్రిటన్ : బ్రిటన్‌కు ప్రయోజనం చేకూర్చినప్పుడే భారత్‌తో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటానని ప్రధాని రిషి సునక్ తన మంత్రులతో చెప్పారు. ప్రధాన మంత్రి రిషి సునక్ మంగళవారం తన మంత్రులతో మాట్లాడుతూ, బ్రిటన్ మొత్తానికి ప్రయోజనం చేకూర్చినప్పుడు మాత్రమే తాను భారతదేశంతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటానని, ఈ వారం చివరిలో భారతదేశంలో జరిగే జీ-20 శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే ముందు తన అగ్రశ్రేణి బృందాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. "స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం గురించి చర్చలు పురోగమిస్తున్నాయని, యూకే కోసం పని చేసే విధానాన్ని మాత్రమే తాను అంగీకరిస్తానని" అన్నారు. భారతదేశం ఒక పెద్ద ఎగుమతిదారుగా మారడం లక్ష్యంగా బ్రిటీష్ వాణిజ్య ఒప్పందాన్ని కీలకమైనదిగా చూస్తుంది.

అయితే యురోపియన్ యూనియన్‌ను విడిచిపెట్టిన తర్వాత వాణిజ్య అవకాశాలను విస్తరించడానికి ఆసక్తిగా ఉన్న యూకే, దాని విస్కీ, ప్రీమియం కార్లు మరియు న్యాయ సేవలకు విస్తృత ప్రాధాన్యతను సంతరించుకుంది. మేధో సంపత్తి హక్కులు, పెట్టుబడి ఒప్పందం వంటి అంశాలు ఇంకా అంగీకరించాలి. భారతదేశ జెనరిక్ ఔషధాల పరిశ్రమను బలహీనపరిచి దాని ఉత్పత్తులను మరింత ఖరీదైనదిగా చేసే ఎలాంటి నిబంధనలను డిమాండ్ చేయవద్దని ప్రచారకులు బ్రిటన్‌ను కోరారు. గత నెల, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ ఏడాది చివరి నాటికి బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముగించాలని భారతదేశం భావిస్తోంది అని అన్నారు.

## కాలిఫోర్నియా హైవేకి భారత అధికారి పేరు




వాషింగ్టన్: భారత సంతతి పోలీస్ అధికారి రోనిల్ సింగ్ జ్ఞాపకార్థం కాలిఫోర్నియా ప్రభుత్వం న్యూమాన్‌లోని హైవే-33కు ఆయన పేరు పెట్టింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్టేట్ సెనెటర్, కౌంటీ సూపర్‌వైజర్, సహచర ఉద్యోగులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని రోనిల్ సింగ్‌కు ఘన నివాళి అర్పించారు.

2018లో అక్రమ వలసదారుడు జరిపిన తుపాకీ కాల్పుల్లో రోనిల్ సింగ్ ప్రాణాలు కోల్పోయారు. అయనకు భార్య అనామిక, కుమారుడు అర్నవ్ ఉన్నారు. న్యూమాన్ పోలీస్ విభాగంలో విధులు నిర్వర్తించిన రోనిల్ సింగ్‌కు స్థానికంగా మంచి పేరుంది.

## జీ20 సమ్మిట్‌లో పాల్గొననున్న అధ్యక్షుడు జో బైడెన్

- వైట్ హౌస్ ప్రకటన
- కొవిడ్ టెస్ట్ నిర్వహించగా..

రెండు సార్లూ నెగటివ్ వచ్చినట్లు వెల్లడి



వాషింగ్టన్: జీ20 సమ్మిట్ కు ముందు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భార్య జిల్ బైడెన్ కు కరోనా వైరస్ పాజిటివ్ తేలిన విషయం తెలిసిందే. అయితే, జో బైడెన్ కి మాత్రం నెగటివ్ వచ్చింది. భార్యకు పాజిటివ్ రావడంతో అధ్యక్షుడు ఈనెల 9-10 తేదీల్లో ఢిల్లీలో జరగబోయే జీ20 దేశాధినేతల శిఖరాగ్ర సమావేశాలకు హాజరవుతారో లేదో అన్న అనుమానాలు వ్యక్తం అయ్యాయి. దీనిపై తాజాగా వైట్ హౌస్ స్పష్టత నిచ్చింది. జిల్ బైడెన్‌కు పాజిటివ్ తేలడంతో అధ్యక్షుడికి సోమవారం, మంగళవారం వరుసగా కొవిడ్ టెస్ట్ నిర్వహించగా.. రెండు సార్లూ నెగటివ్ వచ్చినట్లు వెల్లడించింది. దీంతో బైడెన్ గురువారం ఢిల్లీ బయలుదేరనున్నట్లు తెలిపింది. 'జీ20 సమ్మిట్‌లో పాల్గొనేందుకు అధ్యక్షుడు బైడెన్ గురువారం ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. శుక్రవారం ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. ఆ తర్వాత శని, ఆదివారాల్లో జీ20 అధికారిక సమావేశాల్లో పాల్గొంటారు' అని యూఎస్ జాతీయ భద్రతా సలహాదారు తెలిపారు.